https://prajapratibha.com
RNI : APTEL 2013/54721

# ప్రజా ప్రతిభ

ప్రతి అక్షరం ప్రజా పక్షం
తెలుగు దినపత్రిక

సంపుటి 13 | సంచిక 204 | prajapratibha.2013@gmail.com | ఎడిటర్ : దానూరి శ్రీనివాస్ | 9441500341 | వెల రూ. 5.00 | పేజీలు 22

తెలంగాణ | Published from Telangana & Andhra Pradesh | బుధవారం, ఏప్రిల్ 01, 2026

## కాంగ్రెస్ నేతలు రాజకీయ రాబందుల్లా తయారయ్యారు

**ప్రధాని మోదీ ఫైర్**



**గుజరాత్, మార్చి31 (ప్రజా ప్రతిభ):** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కాంగ్రెస్ పార్టీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రపంచవ్యాప్తంగా ఇంధన, భౌగోళిక రాజకీయ సవాళ్లు నెలకొన్నప్పటికీ, భారతదేశం స్థిరంగా ఉందని స్పష్టం చేశారు. మంగళ వారం మిగతా 2లో..

## బెంగాలీలను బీజేపీ అవమానం చేస్తోంది

**నా ముఖం చూసి మాత్రమే ఓటేయండి**

**సెంటిమెంట్ మాటలతో మమత ప్రచారం**



**కోల్‌కతా, మార్చి31 (ప్రజా ప్రతిభ):** భారతీయ జనతా పార్టీ పై పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి, టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ నిప్పులు చెరిగారు. బీజేపీని 'అనాగరిక' పార్టీగా అభివర్ణించారు. దేశంలోని బెంగాలీ మాట్లాడే వలస కార్మికులను టార్గెట్ చేస్తున్నారని, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో వారిని వేధింపులు, అవమానాలకు గురిచేస్తున్నారని ఆరోపించారు. బాంకురాలో మిగతా 2లో..

## కేరళలో రాహుల్ ఉధృత ప్రచారం

**ఎల్‌డీఎఫ్‌తో బీజేపీ కుమ్మక్కు**

**అందుకే శబరిమల ఘటనపై మాట్లాడడం లేదు**

**మరోమారు విమర్శలు గుప్పించిన కాంగ్రెస్ నేత**



**తిరువనంతపురం, మార్చి31 (ప్రజా ప్రతిభ):** కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో రాహుల్ ప్రచారం ఉధృతం చేశారు. వరుసగా రెండో రోజు ఆయన వివిధ ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. అయితే అధికార అధికార లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్, బీజేపీపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శలు గుప్పించారు. సిద్ధాంతాలకు వ్యతిరేకంగా బీజేపీతో ఎల్డీఎఫ జత కట్టిందని ఆరోపించారు. అందువల్లే ఈ ఎన్నికల్లో ఎల్డీఎఫ్ గెలవాలని మోదీ కోరుకుంటున్నారని మిగతా 2లో..

## నలంద ఆలయం వద్ద తొక్కిసలాట

**8మంది మహిళా భక్తులు మృత్యువాత**

**పాట్నా, మార్చి31 (ప్రజా ప్రతిభ):** బీహార్‌లోని నలందలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. నలందలో ఒక ఆలయం వద్ద తొక్కిసలాట జరిగింది. నలంద జిల్లాలోని శీతలా మాత ఆలయంలో ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో ఎనిమిది మంది మృతి చెందారు. అందరూ మహిళలే కావడం గమనార్హం. ఈ ఘటనలో మరో 12 మందికి పైగా గాయపడ్డారు. అధిక సంఖ్యలో భక్తులు తరలిరావడంతో ఈ తొక్కిసలాట చోటు చేసుకుంది. నలంద జిల్లాలోని బీహార్ షరీఫ్‌కు దాదాపు ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న మఘ్రా గ్రామంలోని మిగతా 2లో..





# మూసీపై ఆన్‌లైన్‌లో ప్రజాభిప్రాయ సేకరణ

**నిర్వాసితులు, డిఫెన్స్ భూములపై సంప్రదింపులు**

**విలువైన సూచనలు చేసిన వారితో సబ్ కమిటీ భేటీ**

**24 గంటలు అందుబాటులో కేబినేట్ సబ్ కమిటీ**

**డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడి**





**హైదరాబాద్, మార్చి31(ప్రజా ప్రతిభ):** మూసీ పునరుజ్జీవ పనులను ప్రజాస్వామ్యయుతంగా చేపడుతున్నామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. మూసీపై ఏర్పాటైన కేబినెట్ సబ్ కమిటీ సమావేశం సోమవారం సచివాలయంలో జరిగింది. మంత్రి పొన్నం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. మార్చి 31 నుంచి ఏప్రిల్ 15 వరకు ఆన్ లైన్ లో మెయిల్ ఐడీ ద్వారా మూసీ పునరుజ్జీవంపై ప్రజల అభిప్రాయాలు స్వీకరిస్తామని తెలిపారు. ఆన్ లైన్ లో వచ్చిన విలువైన సలహాలు మిగతా 2లో..

# ఆటో సర్వీసులకు గ్యాస్ కొరత

**తక్షణమే సమస్య పరిష్కరించండి**

**కేంద్రమంత్రి హరిదీప్ సింగ్ పూరికి ఉత్తమ్ లేఖ**




**హైదరాబాద్, మార్చి31(ప్రజా ప్రతిభ):** హైదరాబాద్‌లో ఎల్పీజీ ఆటోరిక్షాలు ఎదుర్కొం టున్న గ్యాస్ కొరతపై కేంద్ర మంత్రి హరిదీప్ సింగ్ పూరికి రాష్ట్ర మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి లేఖ రాశారు. ఆటో కార్మికుల సమస్యలను పరిష్కారం చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే అదనపు ఎల్పీజీ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. గృహ అవసరాల కోసం డొమెస్టిక్ ఎల్పీజీ సరఫరా 100 శాతం కొనసాగించాలని కోరారు. కమర్షియల్ ఎల్పీజీ పంపిణీపై కేంద్ర మార్గదర్శకాలు అమలు చేయాలన్నారు. రాష్ట్రంలో మిగతా 2లో..

## ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి సీఐడీ నోటీసులు

**4వ తేదీన విచారణకు హాజరు కావాలని ఆదేశాలు**

02





## మంచిరేవులలో నాగిరెడ్డి కుంట కబ్జా

**రంగంలోకి దిగి ఫెన్సింగ్ వేసిన హైడ్రా**

02

## పసుపు రైతులకు ప్రభుత్వం భరోసా

**తడిసిన పసుపు కొనుగోళ్లకు నిర్ణయం**

**మార్కెట్‌యార్డు అధికారులకు మంత్రి తుమ్మల ఆదేశం**



**హైదరాబాద్, మార్చి31(ప్రజా ప్రతిభ):** పసుపు రైతులకు ప్రభుత్వం పూర్తి అండగా ఉంటుందని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. తేమ కలిగిన పసుపును కోతలు లేకుండా కొనుగోలు చేస్తామన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తేమ శాతం పేరుతో రైతులను ఇబ్బందులకు గురి చేయొద్దన్నారు. రైతులను ఇబ్బంది పెడితే మార్కెట్ అధికారులపై కఠిన చర్యలు మిగతా 2లో..

## అసెంబ్లీలో సమస్యలు చర్చకు రాకుండా చేశారు

**కేరళ ప్రచారం కోసం 30ననే అసెంబ్లీ వాయిదా**

**కాళేశ్వరంపై కేంద్రమంత్రి వ్యాఖ్యలు సరికావు**

**మీడియా సమావేశంలో బీఆర్ఎస్ నేత హరీష్ రావు**

**హైదరాబాద్, మార్చి31(ప్రజా ప్రతిభ):** ప్రజా సమస్యలు చర్చకు రాకుండా వివిధ కారణాలతో అసెంబ్లీ సమయాన్ని వృధా చేశారని మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు అన్నారు. అసెంబ్లీని ఇష్టం వచ్చినట్లు నడిపారని.. అసెంబ్లీలో టీ బ్రేక్ అని చెప్పి, ముఖ్యమంత్రి ఢిల్లీ నుండి వస్తున్నాడని ఒకరోజు, కేరళ నుండి వస్తున్నాడని ఒకరోజు.. నాలుగు గంటలు వృథా చేశారన్నారని మిగతా 2లో..



## ఏప్రిల్ 2 నుంచి పెద్ద ఎత్తున గ్రామసభలు



**సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరణ**

**అభివృద్ధిపై ప్రజలకు అవగాహన**

**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**

**హైదరాబాద్, మార్చి31(ప్రజా ప్రతిభ):** ప్రజా పాలన -ప్రజా ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ప్రజా పాలన -ప్రజా ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 2 నుంచి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న గ్రామసభలను పెద్ద ఎత్తున నిర్వహించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం సాయంత్రం ఆయన ప్రజాభవన్ నుంచి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమావేశంలో మిగతా 2లో..

## శ్రీశైలంలో అక్రమంగా విద్యుత్ ఉత్పత్తి

**నిబంధనలు ఉల్లంఘిస్తున్న ఏపీ ప్రభుత్వం**

**మండిపడ్డ మంత్రి జూపల్లి కృష్ణారావు**



**హైదరాబాద్, మార్చి31(ప్రజా ప్రతిభ):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్రీశైలం నుంచి అక్రమంగా విద్యుత్ ఉత్పత్తి చేస్తోందంటూ మంత్రి జూపల్లి కృష్ణారావు సంచలన వ్యాఖ్యలు చేశారు. దీంతో వేసవి నీటికి కటకట ఏర్పడే ప్రమాదం ఉందన్నారు. శ్రీశైలం ప్రాజెక్టులో పవర్ జెనరేషన్ చేయొద్దని నిబంధన ఉందని.. మిగతా 2లో..

# ఏప్రిల్ 2 నుంచి పెద్ద ఎత్తున గ్రామసభలు

(మొదటిపేజీ తరువాయి)

చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా తదితరులు పాల్గొన్నారు. గ్రామ సభలు నిర్వహించే క్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా ఒకే తరహాలో నిర్వహించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్లను డిప్యూటీ సీఎం ఆదేశించారు. మొదట ముఖ్యమంత్రి సందేశం వినిపించి ఆ తర్వాత రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను పెద్ద ఎత్తున చదివి వినిపించాలని సూచించారు. రైతు భరోసా లబ్ధిదారుల పేర్లు, 200 యూనిట్ల విచిత విద్యుత్తు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల జాబితాను సాధ్యమైనంతవరకు గ్రామ సభలో చదివి వినిపించాలని





ఆదేశించారు. ఇప్పటివరకు ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు మరియు జూన్ 2 నుంచి అందరికీ జీవిత బీమా అమలు చేయబోతున్న విషయాన్ని వివరించాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉదయం పూట అల్పాహారం ఆ కార్యక్రమంలో భాగంగా మూడు రోజులపాటు గ్లాస్ పాలు, మూడు రోజులపాటు రాగి జావా అందిస్తున్న విషయాన్ని వివరించాలన్నారు. ఇంటర్ కళాశాలల విద్యార్థులకు కొత్తగా మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తున్న విషయం అందరికీ తెలిసేలా వివరించాలన్నారు. వీటిని వివరించే క్రమంలో సాంస్కృతిక శాఖ, పౌర సంబంధాల శాఖ సహాయ సహకారాలు తీసుకోవాలన్నారు. గ్రామపంచాయతీలకు పెద్ద ఎత్తున నిధులు విడుదల చేస్తున్నాం, గ్రామాల వారిగా విడుదలైన నిధుల వివరాలను అందుబాటులో పెట్టుకుని గ్రామసభ రోజు ఆ గ్రామానికి ఎంత చేరిందో ప్రకటించాలి అన్నారు. ÷-రజా పాలన కార్యక్రమాన్ని విజయవంతం అవుతున్న తీరును ఎప్పటికప్పుడు చీఫ్ సెక్రటరీ మరియు ప్రణాళికా శాఖ జిల్లా కలెక్టర్ ల నుంచి సమాచారం సేకరిస్తారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కేవలం సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకే పరిమితం కాదు మౌలిక సదుపాయాల అభివృద్ధి, సేవా రంగాన్ని అభివృద్ధి చేస్తూ ముందుకు పోతున్న విషయాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు.

## శ్రీశైలంలో అక్రమంగా విద్యుత్ ఉత్పత్తి

(మొదటిపేజీ తరువాయి)

ట్రయిల్స్ చేయొద్దని జీవో కూడా ఉందని అన్నారు. తాగునీటి కోసం మాత్రమే వినియోగించాలని సమైక్య రాష్ట్రంలో ఇచ్చిన జీవో స్పష్టంగా ఉందని మంత్రి జూపల్లి అన్నారు. తెలంగాణ హైకోర్టులో గతంలో పిల్ ఫైల్ కూడా చేశామని..జస్టిస్ పినాకి గోష్ ఇచ్చిన తీర్పు కూడా ఉందని అన్నారు. కరెంటు ఉత్పత్తి చెయ్యడానికి వీలు లేదని అన్నారు. దొంగతనంగా కరెంటు తీసుకోవాల్సిన ఖర్మ ఏపీకి ఎందుకని అన్నారు మంత్రి జూపల్లి. ధర్నా చేస్తామని చెప్పడంతో ఏపీ ప్రభుత్వం పంపింగ్ ఉపసంహరణ చేసుకుందని అన్నారు. పాలమూరు రైతాంగం, ప్రజలకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని స్పష్టం చేశారు. వాటర్ అలకేషన్ అంశం కోర్ట్ లో పెండింగ్ లో ఉందని... 69 శాతం తెలంగాణకు 31 శాతం ఆంధ్రకు వాటా రావాల్సి ఉందని అన్నారు. ప్రభుత్వం మన రాష్ట్ర హక్కును కాపాడుతుందని.. అక్రమంగా నీటిని తరలిస్తే ప్రజల పక్షాన కాంగ్రెస్ పోరాటం చేస్తోందని అన్నారు. మంత్రి జూపల్లి వ్యాఖ్యలతో ఏపీ తెలంగాణ మధ్య నీటి వివాదం మరోసారి తెరపైకి వచ్చింది.

## మంచిరేవులలో నాగిరెడ్డి కుంట కబ్జా

### రంగంలోకి దిగి ఫెన్సింగ్ వేసిన హైడ్రా

**హైదరాబాద్, మార్చి31(ప్రజా ప్రతిభ):** భాగ్యనగరంలో ప్రభుత్వ ఆస్తులను కబ్జా చేస్తున్న వారిపై హైడ్రా కొరడా ఝుళిపిస్తోంది. ప్రజల ఫిర్యాదుల మేరకు స్పందిస్తూ, రియల్ ఎస్టేట్ మాఫియా , అక్రమ కట్టడాల నుంచి కీలక ప్రాంతాలను స్వాధీనం చేసుకుంటోంది. రాజేంద్రనగర్ పరిధిలోని మంచిరేవుల నాగిరెడ్డి కుంట చెరువు వద్ద రియల్ ఎస్టేట్ సంస్థలు చేస్తున్న భారీ అక్రమాలను హైడ్రా అడ్డుకుంది. చెరువు ఉనికిని మాయం చేసేందుకు చుట్టూ టిన్ షీట్లు కప్పి లోపల కబ్జా చేసే ప్రయత్నాన్ని అధికారులు భగ్నం చేశారు. అక్రమంగా నిర్మించిన షెడ్లను తొలగించి, చెరువు చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు. అంతేకాకుండా, ఇది ప్రభుత్వానికి చెందిన చెరువు స్థలం అని తెలియజేస్తూ హైడ్రా బోర్డులను ప్రతిష్టించారు. ట్రాఫిక్ సమస్యలకు ప్రధాన కారణమవుతున్న గండిమైసమ్మ-మియాపూర్ ప్రధాన రహదారిపై హైడ్రా కీలక చర్యలు తీసుకుంది. 150 ఫీట్ల వెడల్పు ఉండాల్సిన ఈ రహదారిని ఆక్రమించి అక్రమంగా నిర్మించిన 10 షాపులను అధికారులు కూల్చివేశారు. ఈ ఆక్రమణల వల్ల వాహనదారులకు తీవ్ర అంతరాయం కలుగుతోందని స్థానికులు ఫిర్యాదు చేయడంతో అధికారులు స్పందించారు. అయితే, ఈ కూల్చివేతలు ఆకస్మికంగా కాకుండా, రెండు నెలల ముందే నోటీసులు జారీ చేసి నిబంధనల ప్రకారమే నిర్వహించినట్లు హైడ్రా వెల్లడించింది. దీనితో ప్రయాణికులకు ట్రాఫిక్ కష్టాల నుంచి విముక్తి లభించింది. ఘటకేసర్ పరిధిలోని అవుషాపూర్‌లో 1440 గజాల విలువైన పార్కు స్థలాన్ని హైడ్రా రక్షించింది. ఒక లేఅవుట్‌లో పార్కు కోసం కేటాయించిన స్థలాన్ని కొందరు అక్రమార్కులు ప్లాట్లుగా మార్చి అమ్మేందుకు ప్రయత్నించారు. సమాచారం అందుకున్న హైడ్రా బృందం వెంటనే రంగంలోకి దిగి ఆక్రమణలను తొలగించింది. ఆ స్థలం చుట్టూ ఫెన్సింగ్ వేసి, ఇది ప్రభుత్వ పార్కు స్థలమని బోర్డులు ఏర్పాటు చేసింది.

## ఆటో సర్వీసులకు గ్యాస్ కొరత

(మొదటిపేజీ తరువాయి)

ఆటో ఎల్‌పీజీ రంగం తీవ్రంగా ప్రభావితమైందన్నారు. తెలంగాణలో సుమారు 1 లక్ష ఎల్‌పీజీ ఆటోరిక్షాలు రోడ్లపై నడుస్తున్నాయి. ప్రభుత్వ సంస్థల వాటా కేవలం 20శాతం మాత్రమే ఉంది. ప్రైవేట్ కంపెనీలు 80 శాతం మార్కెట్‌ను ఆక్రమించాయి. రాష్ట్రవ్యాప్తంగా 110 ప్రైవేట్ ఎల్‌పీజీ ఔట్‌లెట్లు ఉన్నాయి. రోజుకు సుమారు 55 మెట్రిక్ టన్నుల ఆటో ఎల్‌పీజీ కొరత ఏర్పడింది. అనేక ప్రైవేట్ ఔట్‌లెట్లు డ్రై అవుట్ పరిస్థితి నెలకొంది. ప్రజా రవాణాలో అంతరాయం, ప్రజల్లో ఆందోళన కొనసాగుతోంది. ప్రైవేట్ కంపెనీలకు ఖాజల నుంచి సరఫరా అంతరాయం ఏర్పడిందని లేఖలో మంత్రి పేర్కొన్నారు. ప్రభుత్వ రంగ ఔట్‌లెట్లలో ఆటో ఎల్‌పీజీ అందుబాటు ఉంచాలని విజ్ఞప్తి చేశారు. ప్రైవేట్ కంపెనీలకు తక్షణ సరఫరా కల్పించాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ ఔట్‌లెట్లలో లీటర్‌కు రూ.75, ప్రైవేట్ ఔట్‌లెట్లలో లీటర్‌కు రూ.93 వరకు విక్రయిస్తున్నట్లు మంత్రి ఉత్తమ్ లేఖలో పేర్కొన్నారు. ధరల పెరుగుదలపై నియంత్రణ చర్యలు అవసరమని.. కేంద్రం తక్షణ జోక్యం వల్ల ప్రజా రవాణా సేవలు నిలకడగా కొనసాగుతాయని స్పష్టం చేశారు.

## పసుపు రైతులకు ప్రభుత్వం భరోసా

(మొదటిపేజీ తరువాయి)



తీసుకుంటామని హెచ్చరించారు. నిజామాబాద్ మార్కెట్‌కు పసుపు భారీగా వస్తోంది. 1,500 టార్పాలిన్ల పంపిణీ కోసం బిడ్డింగ్ పూర్తి చేశాం. పసుపు కొనుగోళ్లు వేగంగా చేపట్టాలని అధికారులను ఆదేశించాం. మేలు రకం పసుపు పంటకు ప్రభుత్వం ఖరారు చేసిన ధర చెల్లిస్తున్నాం. రైతులకు చెల్లింపులు సక్రమంగా జరగాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశాం అని తుమ్మల పేర్కొన్నారు. మంగళవారం నాడు మీడియాతో మాట్లాడిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు...ఈ మేరకు పసుపు రైతులకు ఊరటనిస్తూ కీలక ఆదేశాలు జారీ చేశారు. అకాల వర్షాలతో పసుపు పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం పూర్తి అండగా ఉంటుందని చెప్పారు. తడిసిన పసుపును కోతలు లేకుండా కొనుగోలు చేయాలని మంత్రి తుమ్మల ఆదేశించారు. తేమ పేరుతో రైతులను ఇబ్బంది పెట్టొద్దని అధికారులను హెచ్చరించారు. మార్కెట్ యార్డు అధికారులు రైతులను ఇబ్బంది పెడితే.. కఠిన చర్యలు తీసుకుంటామంటూ మంత్రి తుమ్మల వార్నింగ్ ఇచ్చారు. . నిజామాబాద్ మార్కెట్‌కు భారీగా పసుపు వచ్చిందన్నారు. 4,500 కుప్పలు (27,400 బస్తాలు) యార్డుకు చేరిందన్నారు. 500 కుప్పలు బహిరంగ ప్రదేశాల్లో నిల్వ ఉందని చెప్పిన

మంత్రి.. పసుపు రక్షణకు 1,500 టార్పాలిన్‌లు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. గాలులు, వర్షాలతో 70 - 80 కుప్పలు తడిశాయన్నారు. దీని కారణంగా దాదాపు 40 మంది రైతులకు నష్టం వాటిల్లిందన్నారు. తడిసిన పసుపును పూర్తి తూకంతో కొనుగోలు చేయాలని మార్కెట్ యార్డ్ అధికారులను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు.

## అసెంబ్లీలో సమస్యలు చర్చకు రాకుండా చేశారు

(మొదటిపేజీ తరువాయి)



ఆరోపించారు. మీడియా సమావేశంలో హరీష్ రావు మాట్లాడుతూ.. ఒకరోజు పెండ్లి ఉందని పోతరు, ఒకరోజు÷నాన్స్ మినిస్టర్ ప్రిపేర్ అవుతున్నాడని అని సభ ఆపేస్తారు. అసలు సభకు వచ్చి ప్రిపేర్ అవుతారా, ప్రిపేర్ అయ్యాక సభకు వస్తారా..? అని హరీష్ రావు ప్రశ్నించారు. ఒకరోజు విద్యుత్ ఉద్యోగులకు చెక్కులు ఇవ్వాలని 4 గంటలు వృథా చేశారని.. మండిపడ్డారు. కేరళ ఎన్నికల కోసం శాసనసభని 30వ తేదీనే బంద్ పెట్టారు. కేరళ ఎన్నికలు మీకు అవసరం ఏమో..? తెలంగాణ ప్రజలకు, బీఆర్ఎస్ పార్టీకి శాసనసభ ముఖ్యం, ప్రజా సమస్యలు ముఖ్యమని హరీష్ రావు స్పష్టం చేశారు. శాసనసభలో పహిల్వాన్లు అని రేవంత్ రెడ్డి అంటాడు, కత్తులతో తలలు తీసేస్తామని ఇంకో సభ్యుడు అంటాడు. మరి ఇవన్నీ ఎథిక్స్ కమిటీకి రిఫర్ చేయరా..? కాంగ్రెస్ సర్కార్‌ను హరీష్ రావు ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి ఎన్నోసార్లు అనాగరిక భాష మాట్లాడాడు, మరి అది రిఫర్ చేయరా ఎథిక్స్ కమిటీకి..? అని అడిగారు. మీరు అసెంబ్లీలో మా గొంతు నొక్కే ప్రయత్నం చేసినా, ప్రజాక్షేత్రంలో మిమ్మల్ని నిలదీస్తూనే ఉంటామని హరీష్ రావు హెచ్చరించారు. రేవంత్ రెడ్డి, సీఆర్ పాటిల్ వ్యాఖ్యలకు మధ్య తేడా లేదని హరీష్ రావు అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వమే అన్ని అనుమతులు ఇచ్చింది. కేంద్ర ప్రభుత్వం, కేంద్ర మంత్రులు, సుప్రీంకోర్టు కూడా కాళేశ్వరం చాలా గొప్ప ప్రాజెక్టు అని ప్రశంసించాయి. నితిన్ గడ్కరీ, పీవీ నరసింహన్ లాంటి ఎందరో ప్రముఖులు కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణాకు వరప్రదాయిని అని అన్నారు. ఇటీవల పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వం పెట్టిన ఎకనామిక్ సర్వేలో కాళేశ్వరం వల్ల సాగు భూమి విస్తీర్ణత పెరిగిందని చెప్పింది. అసెంబ్లీలో ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా కాళేశ్వరం వల్ల గత రెండేళ్లలో వేల ఎకరాల సాగు భూమి విస్తీర్ణత పెరిగిందని నివేదిక పెట్టాడు. ఆలేరు నియోజకవర్గంలో గంధమల్ల ప్రాజెక్టుకు, మూసీలో తెచ్చే గోదావరి నీళ్లు కాళేశ్వరం నుండి వచ్చేవే కదా అని అన్నారు. సీఆర్ పాటిల్ ఒకసారి తెలంగాణకు వచ్చి ఇక్కడ రైతులను అడిగితే, నీళ్లు ఎప్పుడు వచ్చాయి, ఎలా వచ్చాయని స్పష్టంగా తెలుస్తుందన్నారు. కేవలం బీఆర్ఎస్ పార్టీ మీద బురదజల్లడానికే కాళేశ్వరం గురించి తప్పుగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఒక్క రూ.50 కోట్లు ఇస్తే ఇంకొక 2 లక్షల ఎకరాల ఆయకట్టు వస్తుందని, రెండేళ్ల నుండి దాదాపు 20 లేఖలు రాస్తున్నా ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పందిస్తలేడని అన్నారు. మీకు మా మీద కోపం ఉంటే తీర్చుకోండి.. కానీ ఆ కోపాన్ని రైతుల మీద చూపకండని హరీష్ రావు విజ్ఞప్తి చేశారు.

## మూసీపై ఆన్‌లైన్‌లో ప్రజాభిప్రాయ సేకరణ

(మొదటిపేజీ తరువాయి)



సూచనలను అన్నింటినీ అధికారులతో కలిసి విశ్లేషణ చేస్తామని చెప్పారు. అభిప్రాయాలు వెల్లడించిన వారితో నేరుగా దశలవారీగా సబ్ కమిటీ సభ్యులు సం ప్రదింపులు చేస్తారని డిప్యూటీ సీఎం తెలిపారు. మూసీ నది ఒడ్డున ఓంకారేశ్వర ఆలయం పనులకు మార్చి 28న శంకుస్థాపన జరిగిందని, ఆ రోజు నుంచి మూసీ ఫేస్ 1, ఫేస్ 2 వరకు చేయాల్సిన పనులకు సంబంధించిన రోడ్ మ్యాప్ ను సిద్ధం చేసుకోవాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు. డిఫెన్స్ భూములు, మూసీ నిర్వాసితులతో సంప్రదింపులు, నిర్మాణ డిజైన్లు తుది దశకు తీసుకురావడం, బ్యాంకర్స్ తో మాట్లాడటం ఇలా పనులను ఎక్కడికి అక్కడ విభజన చేసుకొని ముందుకు వెళ్లాలని అధికారులకు సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి యావత్ కేబినెట్ సంకల్పాన్ని అర్థం చేసుకొని అధికారులు ఉత్సాహంగా ముందుకు వెళ్లాలని అన్నారు. ఈ ప్రాజెక్టు ఒక మైలురాయిగా నిలుస్తుందని అధికారులకు డిప్యూటీ సీఎం సూచించారు. అధికారులకు ఎలాంటి సలహా, సూచన ఇతర ఏ అవసరాలు ఉన్న సబ్ కమిటీ సభ్యులు 24 గంటల పాటు అందుబాటులో ఉంటారని తెలిపారు. సమావేశంలో స్పెషల్ సీఎస్ జయేశ్ రంజన్, మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎండీ ఈవీ నరసింహారెడ్డి, జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ గౌతమి, అధికారులు వినయ్ కృష్ణారెడ్డి, అశోక్ రెడ్డి, కలెక్టర్లు హరిచందన, నారాయణరెడ్డి, మను చౌదరి, జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నేతలు రాజకీయ రాబందుల్లా తయారయ్యారు

(మొదటిపేజీ తరువాయి)

గుజరాత్‌లోని వావ్-థరాడ్‌లో రూ.19,800 కోట్లకు పైగా విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించిన సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. దేశ ఐక్యతను దెబ్బతీస్తూ, కాంగ్రెస్ వదంతులను ప్రచారం చేస్తోందని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ నేతలు రాజకీయ రాబందుల్లా తయారయ్యారని మండిపడ్డారు. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతలు, యుద్ధ పరిస్థితుల కారణంగా ప్రపంచ ఇంధన సరఫరాపై తీవ్ర ప్రభావం పడుతోందని మోదీ అన్నారు. "ప్రపంచంలోని ఎన్నో దేశాలు అస్థిరతను ఎదుర్కొంటున్నాయి. డీజిల్, పెట్రోల్, గ్యాస్ సమస్యలతో సతమతమవుతున్నాయి. అయితే, మన విజయవంతమైన విదేశాంగ విధానం, ప్రజల ఐక్యత వల్ల భారత్ ఈ పరిస్థితులను అదుపులో ఉంచగలిగింది" అని ఆయన వివరించారు. చిన్న దేశాల నుంచి అగ్రరాజ్యాల వరకు ఇంధన ధరలు 10 నుంచి 25 శాతం పెరిగాయని, కానీ భారత్ మాత్రం ఆ భారాన్ని ప్రజలపై పడనీయడం లేదని తెలిపారు. ఈ వాస్తవాలను కాంగ్రెస్ చూడలేకపోతోందని మోదీ విమర్శించారు. "దేశానికి ఐక్యత అవసరమైన ఈ సమయంలో కొందరు రాజకీయాలు చేస్తున్నారు. ఇందులో కాంగ్రెస్ ముందుంది. ధైర్యం చెప్పాల్సిన చోట భయాన్ని, వదంతులను వ్యాపింపజేస్తున్నారు. రాజకీయ రాబందుల్లా దేశంలో గందరగోళం కోసం ఎదురుచూస్తూ, ఎన్నికల లబ్ధి పొందాలని చూస్తున్నారు" అని ఆయన తీవ్రంగా ఆక్షేపించారు. ఇంధన ధరల విషయంలోనూ ప్రజలను క్యూలలో నిలబెట్టి లబ్ధి పొందాలని కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని ఆరోపించారు.

ఈ సందర్భంగా డీసా ఎయిర్‌బేస్‌ను ప్రారంభించడంపై మోదీ సంతోషం వ్యక్తం చేశారు. "ఈ ఎయిర్‌బేస్ అంతర్జాతీయ సరిహద్దుకు కేవలం 130 కిలోమీటర్ల దూరంలో ఉంది. దేశ భద్రతకు ఇది చాలా కీలకం" అని ఆయన పేర్కొన్నారు. తాను గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే ఈ ప్రాజెక్టుకు భూసేకరణ జరిగిందని గుర్తుచేశారు. "అప్పుడు ఢిల్లీలో అధికారంలో ఉన్నవారికి గుజరాత్‌పై ఎందుకో ద్వేషం. ఏళ్ల తరబడి ఫైళ్లను తొక్కిపెట్టి ప్రాజెక్టును అడ్డుకున్నారు. మీరు నన్ను ఢిల్లీకి పంపిన తర్వాత ఆ ఫైళ్లను బయటకు తీసి, ఈ ఎయిర్‌బేస్‌ను పూర్తి చేశాను" అని మోదీ తెలిపారు. ఈ ఆలస్యానికి కాంగ్రెస్ వైఖరే కారణమని, దేశ భద్రత విషయంలో వారి ప్రవర్తనను జాతి ఎప్పటికీ క్షమించదని అన్నారు.

ఇటీవల ఢిల్లీలో జరిగిన గ్లోబల్ ఏఐ సమ్మిట్‌లో ప్రపంచ దేశాలు భారత్‌ను ప్రశంసిస్తుంటే, కాంగ్రెస్ నేతలు మాత్రం దేశ ప్రతిష్ఠను దెబ్బతీయాలని చూశారని మోదీ ఆరోపించారు. భారత్‌కు వ్యతిరేకంగా మాట్లాడే శక్తుల మాదిరిగా కాంగ్రెస్ మాట్లాడుతోందని విమర్శించారు. కోవిడ్ మహమ్మారి సమయంలో చూపిన ఐక్యతను ఇప్పుడు కూడా ప్రదర్శించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఉత్తర గుజరాత్ అభివృద్ధికి దోహదపడే ఈ ప్రాజెక్టుల ప్రారంభోత్సవం, దేశీయ, అంతర్జాతీయ సవాళ్లను భారత్ ఎలా ఎదుర్కొంటుందో చెప్పడానికి నిదర్శనమని ఆయన తన ప్రసంగాన్ని ముగించారు.

## నలంద ఆలయంలో వద్ద తొక్కిసలాట

(మొదటిపేజీ తరువాయి)

శీతలాష్టమి ఆలయం వద్ద ఈ తొక్కిసలాట జరిగింది. చైత్ర మాసంలోని చివరి మంగళవారం కావడంతో, ఆలయానికి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. అధిక సంఖ్యలో మహిళలు మంగళవారం నాడు ఈ గుడికి వస్తుంటారు. నిర్వహణ లోపం కారణంగానే ఈ తొక్కిసలాట జరిగిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. పదుల సంఖ్యలో మహిళలు స్పృహ తప్పిపోడిపోయిన దృశ్యాలు కలవరపెడుతున్నాయి. బాగా రద్దీగా ఉండడంతో అంబులెన్స్‌లు కూడా అక్కడకు చేరుకోవడం ఇబ్బందిగా మారింది. గాయపడిన వారికి స్థానికులు సపర్యలు చేస్తున్నారు. చేతులతో ఎత్తుకుని అంబులెన్స్‌ల వద్దకు తీసుకెళ్తున్నారు.

## కేరళలో రాహుల్ ఉధృత ప్రచారం

(మొదటిపేజీ తరువాయి)

అన్నారు. బీజేపీతో కూడిన ఎల్డీఎఫ్‌కు, కాంగ్రెస్ సారథ్యంలోని యూడీఎఫ్‌కు మధ్యే ఎన్నికల పోరాటం జరుగుతోందన్నారు. కన్నూరులో మంగళవారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో రాహుల్ మాట్లాడారు. స్వతంత్ర అభ్యర్థులుగా పోటీచేస్తున్న సీపీఎం మాజీ నేతలు వి.కున్హికృష్ణన్, టీవీ గోవిందన్‌లు కూడా రాహుల్ ప్రసంగించిన వేదికపై పాల్గొన్నారు. ఈ ఎన్నికలు రెండు సిద్ధాంతాలకు మధ్య జరుగుతున్న పోరని, తొలిసారి బీజేపీ-లెఫ్ట్ ఫ్రంట్ చేతులు కలపడం అంతా చూస్తున్నామని రాహుల్ అన్నారు. బీజేపీతో ఎల్డీఎఫ్ జత కట్టడం ఇష్టంలేకనే ఆ పార్టీలోని కొందరు సీనియర్లు యూడీఎఫ్ మద్దతుతో స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేస్తున్నారని చెప్పారు. లెఫ్ట్ ఫ్రంట్ ఇంకెంతమాత్రం వామపక్ష పార్టీ కాదని,

అతివాద రైట్‌వింగ్ పార్టీ అని పేర్కొన్నారు. ప్రధానమంత్రి ఎక్కడకు వెళ్లినా ఆలయాలు, మతం గురించి మాట్లాడతారని.. కానీ ఇక్కడకు వచ్చినప్పుడు మాత్రం శబరిమల ఆలయంలో బంగారం తాపడాలు మాయం కావడంపై ఎందుకు మాట్లాడటం లేదని రాహుల్ ప్రశ్నించారు. రాష్ట్రంలో లెఫ్ట్ ఫ్రంట్ తిరిగి గెలవాలని ఆయన కోరుకుంటున్నారని చెప్పడానికి ఇంతకంటే నిదర్శనం లేదని అన్నారు. సీపీఎంను బీజేపీ కంట్రోల్ చేస్తోందని, యూడీఎఫ్‌ను మాత్రం కాదని చెప్పారు. తనకు సవాల్ విసరగలిగే సత్తా కాంగ్రెస్‌కు మాత్రమే ఉందనే విషయం మోదీకి బాగా తెలుసునని అన్నారు. మోదీని కాంగ్రెస్ ప్రతిఘటించడం అందరికీ తెలుసునని, కానీ మోదీని కేరళ సీఎం కానీ, కేరళ సీఎంను మోదీ కానీ విమర్శించడం ఎవరూ విని ఉండరని రాహుల్ అన్నారు.

## బెంగాలీలను బీజేపీ అవమానం చేస్తోంది

(మొదటిపేజీ తరువాయి)



మంగళవారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో మమతా బెనర్జీ ప్రసంగించారు. టీఎంసీ అభ్యర్థులు ఎవరనేది కాకుండా తన నాయకత్వాన్ని మాత్రమే చూడాలని ఈ సందర్భంగా ఓటర్లను మమతాబెనర్జీ కోరారు. 294 నియోజకవర్గాల్లోనే తననే అభ్యర్థిగా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఓటర్ల జాబితాలో అవకతలను ప్రధానంగా ఆమె తన ప్రసంగంలో ప్రస్తావిస్తూ, ఒకేరోజు 30,000 అప్లికేషన్లు దాఖలైనట్టు పార్టీ నేత అభిషేక్ బెనర్జీ వద్ద సమాచారం ఉందని తెలిపారు. బెంగాల్ ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేసేందుకు బిహార్, రాజస్థాన్, హర్యానా, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల నుంచి ఓటర్లను బీజేపీ దిగుమతి చేసుకునేందుకు ప్రయత్నాలు సాగిస్తోందని ఆరోపించారు. 'బిహార్‌లో చేసినట్టుగానే రైల్వేలను ఉపయోగించుకుని బయట ప్రాంతాల నుంచి ఓటర్లను రప్పించేందుకు బీజేపీ ప్లాన్ చేస్తోంది' అని అన్నారు. భారత ఎన్నికల కమిషన్‌పై మమతా బెనర్జీ తీవ్ర ఆరోపణలు చేశారు. బీజేపీ చెప్పినట్టు ఈసీఐ నడుచుకుంటోందని, బీజేపీ-ఈసీ కలిసి ప్రజాస్వామిక, రాజ్యాంగ హక్కులను ఊడలాక్కుంటా యని ఆరోపించారు. ఓటర్ల లిస్ట్‌లో కొందరిని టా÷-గ్గ్÷ట్ చేసి తొలగించడం, మరికొందరిని జాబితాలో చేర్చడం జరుగుతోందన్నారు. తప్పుడు ఫారం-6 అప్లికేషన్లతో బీహార్ ఓటర్ల జాబితాలో చేరేందుకు ప్రయత్నించిన పలువురు బీజేపీ కార్యకర్తలు పట్టుబడినట్టు చెప్పారు. ఇది కేవలం ఓటర్ల హైజాకింగ్ కిందకే వస్తుందన్నారు. చట్టబద్ధత కలిగిన 60 లక్షల అప్లికేషన్లు ఇప్పటికే పెండింగ్‌లోనే ఉన్నాయని అన్నారు. బల్క్ ఎంట్రీలను మాత్రం ఫాస్ట్ ట్రాక్ చేస్తున్నారని అన్నారు. ఇదెంతమాత్రం రొటీన్ పక్రియ కాదని, స్వేచ్ఛగా, సజావుగా ఎన్నికలు నిర్వహించడంపై జరుగుతున్న దాడి అని విమర్శించారు. బీజేపీ అధికారంలోకి వస్తే బెంగాల్‌లో మాంసాహారంపై నిషేధం విధిస్తుందని, దొడ్డిదారిన ఎన్ఆర్సీ తీసుకువచ్చే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. సాంస్కృతిక ఆంక్షలు, వివాదాస్పద విధానాలు అవలంబిస్తోదని అన్నారు.

## ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి సీఐడీ నోటీసులు

### 4వ తేదీన విచారణకు హాజరు కావాలని ఆదేశాలు

**హైదరాబాద్, మార్చి31(ప్రజా ప్రతిభ):** బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి సీఐడీ నోటీసులు పంపింది. జనవరి 29వ తేదీన సమ్మక్క సారక్క జాతర దగ్గర జరిగిన గొడవలో కరీంనగర్ కమిషనర్?పై వివాదాస్పద వ్యాఖ్యలు చేశాడని పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసును సీఐడీకి అప్పగించడంతో ఏప్రిల్ 4వ తేదీన హైదరాబాద్ నగరంలో ఉన్న సీఐడీ కార్యాలయంలో విచారణకు హాజరు కావాలని అధికారులు నోటీసులు జారీ చేశారు. విచారణకు హాజరు కావాలని నోటీసులు ఇచ్చారు. హుజురాబాద్ పోలీస్ స్టేషన్ కేసు నంబర్ 30/2026 నమోదైంది. సమ్మక్క సారక్క జాతర సమయంలో రోడ్డుపై బైఠాయించి ట్రాఫిక్‌కు ఆటంకం కలిగించారనేది కౌశిక్ రెడ్డిపై ఉన్న ఆరోపణ. ప్రజలకు అసౌకర్యం కలిగించారని, పోలీసుల విధులకు అడ్డంకి కలిగించారని, పోలీస్ అధికారులపై అవమానకర వ్యాఖ్యలు చేశాడని కౌశిక్ రెడ్డిపై ఆరోపణలు. శాంతిభద్రతలకు భంగం కలిగించేలా ప్రవర్తించినట్టు కేసు నమోదైంది. ఘటన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఏప్రిల్ 4న ఉదయం 11:30కు విచారణకు హాజరు కావాలని పాడి కౌశిక్ రెడ్డికి నోటీసుల్లో స్పష్టం చేశారు. గుర్తింపు పత్రాలు, సంబంధిత డాక్యుమెంట్లు తీసుకురావాలని.. విచారణకు సహకరించాల్సిందిగా కోరారు. సాక్ష్యాలను చెడగొట్టవద్దని హెచ్చరించారు. నోటీసును పట్టించుకోకపోతే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

ప్రజా ప్రతిభ
తెలంగాణ జిల్లాలు
telanganaDistricts
Praja Pratibha News
బుధవారం
01 ఏప్రిల్ 2026

# నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలి

## మంత్రి సీతక్కకు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు వినతి

**మణుగూరు మార్చి31 ప్రజాప్రతిభ**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గంలోని ప్రజా సమస్యల పరిష్కారం, మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కీలక అడుగు వేశారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క)ను సచివాలయంలోని ఆమె ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై సితక్క కు వినతి పత్రం అందజేశారు.

**రవాణా,కనెక్టివిటీ**

నియోజకవర్గంలోని మణుగూరు, పినపాక,అశ్వాపురం,కరకాగూడెం,గుండాల, అల్లపల్లి, బూర్గంపాడు సహా మొత్తం ఏడు మండలాల పరిధిలో మారుమూల ఏజెన్సీ గ్రామాలకు రవాణా సౌకర్యాలను మెరుగుపరచాలని కోరారు. పంచాయతీరాజ్ శాఖ పరిధిలోని ప్రధాన, అంతర్గత (బీటీ) రహదారుల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని, ముఖ్యంగా కనెక్టివిటీ లేని ప్రాంతాల్లో హైలెవల్ బ్రిడ్జిల (వంతెనలు) ఏర్పాటుపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని విన్నవించారు.

**నూతన అంగన్‌వాడీ భవనాల**

మహిళా,శిశు సంక్షేమంలో భాగంగా, నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో పక్కా భవనాలు లేక అద్దె భవనాల్లో కొనసాగుతున్న సుమారు 173 అంగన్‌వాడీ కేంద్రాలకు ప్రభుత్వ స్థలాలను కేటాయించి, సొంత (శాశ్వత) భవనాలను నిర్మించేందుకు నిధులు మంజూరు చేయాలని కోరారు.

**ఖాళీల భర్తీ, వేతనాల పెంపు**

నియోజకవర్గంలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ టీచర్ల పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని, అంగన్‌వాడీ టీచర్ల వేతనాలను పెంచడంతో పాటు, వారు ఎదుర్కొంటున్న ఇతర సమస్యలను సానుకూలంగా పరిష్కరించాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.



**మంత్రి సీతక్క సానుకూల స్పందన**

పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అందజేసిన వినతిపై మంత్రి సీతక్క సానుకూలంగా స్పందించారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆమె పేర్కొన్నారు. నియోజకవర్గంలోని రోడ్లు, బ్రిడ్జిలు, అంగన్‌వాడీ భవనాల సమస్యలతో పాటు, అంగన్‌వాడీ టీచర్ల సమస్యలను కూడా త్వరితగతిన పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.పినపాక నియోజకవర్గ ప్రజల చిరకాల వాంఛ అయిన మెరుగైన రహదారులు, శాశ్వత అంగన్‌వాడీ భవనాల ఏర్పాటుతో పాటు టీచర్ల సమస్యల పరిష్కారానికి ఈ భేటీ కీలక మార్పుగా మారుతుందని స్థానిక నాయకులు, ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## మరణంలోనూ మరొకరికి వెలుగునిచ్చి "క్రాంతి"

**- సూర్యాస్తమైన క్రాంతి...**

**- నేత్రదానంతో ఆదర్శం.**

**- మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు.**



**ములకలపల్లి , మార్చి 31 , (ప్రజా ప్రతిభ):**

మండల పరిధిలోని తిమ్మంపేట గ్రామం , ములకలపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పోతుగంటి క్రాంతి గుండెపోటుతో కన్నుమూశారు. ఆయన అకాల మరణం స్థానికంగా విషాదాన్ని నింపింది. ఈ క్రమంలోనే 'మేము సైతం' ఫౌండేషన్ సభ్యులు, డాక్టర్ అగర్వాల్ ఐ బ్యాంక్ సహకారంతో క్రాంతి కుటుంబ సభ్యులను సంప్రదించగా, వారు నేత్రదానానికి అంగీకరించారు. క్రాంతి కళ్లు ఇద్దరు అంధులకు చూపునివ్వనున్నాయి. మరణంలోనూ మరొకరికి వెలుగునిచ్చి ఆయన ఆదర్శంగా నిలిచారని పలువురు కొనియాడారు.

## పార్థివాదేహానికి నివాళులు అర్పించిన బత్తుల అంజి



**ములకలపల్లి , మార్చి 31 , (ప్రజా ప్రతిభ):**

మండల పరిధిలోని తిమ్మపేట గ్రామానికి చెందిన మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పోతుగంటి క్రాంతి గుండెపోటుతో గత రాత్రి ఆకస్మతి మరణం చెందారు. మంగళవారం నివాసానికి వెళ్లి పార్థివాదేహానికి పూలు వేసి నివాళులర్పించిన భద్రాద్రి జిల్లా కాంగ్రెస్ నాయకులు బత్తుల అంజి. ఈ కార్యక్రమంలో తాండ్ర ప్రభాకరావు, సిపిఐ జిల్లా నాయకులు నరాటి ప్రసాద్, పోతుగంటి లక్ష్మణ్, జహీర్, శనగపటి రవి, గాడి తిరుపతిరెడ్డి, సురబి రాజేష్, వెంకటేశ్వర్లు, గుంట్రు సాయి, ఆదిత్య, నవీన్, చైతన్య, మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడు కొడాలి ప్రసన్న కుమార్‌కు

**భద్రాచలం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడు కొడాలి ప్రసన్న కుమార్‌కు**

**ఉద్యోగ విరమణ సన్మాన సభ**

**36 ఏళ్ల సేవలకు గుర్తింపుగా సన్మాన సభ**

**విద్యతో పాటు విలువలు బోధించిన ఆదర్శ గురువు**

**భావోద్వేగంతో పలికిన సహచరులు, పూర్వ విద్యార్థులు**

**భద్రాచలం, మార్చి 31( ప్రజా ప్రతిభ):**

భద్రాచలం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో దీర్ఘకాలం సేవలందించిన ఉపాధ్యాయుడు శ్రీ కొడాలి ప్రసన్న కుమార్ గారి ఉద్యోగ విరమణ సందర్భంగా ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ జి. పద్మజ గారు అధ్యక్షత వహించారు. ఆమె మాట్లాడుతూ, ప్రసన్న కుమార్ గారు విద్యారంగంలో చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. విద్యార్థులకు పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా, మంచి విలువలను కూడా బోధించి ఆదర్శ ఉపాధ్యాయుడిగా నిలిచారని ప్రశంసించారు.

శ్రీ ప్రసన్న కుమార్ గారు ఎస్ఎన్ఎం జడ్పీ హైస్కూల్ (కుర్రాజలగుట్ట)లో కూడా గణిత ఉపాధ్యాయుడిగా సేవలందించారు. సుమారు 36 సంవత్సరాలపాటు విద్యారంగానికి అంకితభావంతో పనిచేసి అనేక మంది విద్యార్థుల జీవితాలను మార్గనిర్దేశం చేశారు.కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు ప్రసన్న కుమార్ గారితో తమ అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ భావోద్వేగంగా ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయనకు సన్మాన పత్రం, శాలువా, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.చివరగా ప్రసన్న కుమార్ గారు అందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ, విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.



## బాబు జగ్జీవన్ రావు ఉత్సవ కమిటీ సమావేశం

**- డా. బి.ఆర్. అంబేద్కర్ కలెక్టర్ హాల్**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా , మార్చి 31, (ప్రజా ప్రతిభ):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వపురం మండలం మల్లెలమడుగు గ్రామానికి చెందిన దేపంగి వెంకటరమణ (మాదిగ జేఏసీ జిల్లా ప్రధాన కార్యదర్శి) డా. బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రావు జయంతి ఉత్సవాల నిర్వహణకు సంబంధించి ఏప్రిల్‌లో జరగనున్న కార్యక్రమాలపై చర్చించేందుకు కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన కమిటీ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్సవాల నిర్వహణ, ఏర్పాట్లపై కీలక విషయాలు చర్చించబడినట్లు సమాచారం.ద

## దివ్యాంగ విద్యార్థుల సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి

**భవిత కేంద్రాలు, టాయిలెట్స్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి**

**భద్రాచలం మండలంలో నిర్మాణ పనులపై ప్రత్యక్ష పరిశీలన**

**భద్రాచలం మార్చి 31 ( ప్రజా ప్రతిభ)**

భద్రాచలం మండలంలో దివ్యాంగ విద్యార్థుల సౌకర్యాల అభివృద్ధిపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. జిల్లా విద్యాశాఖ సమ్మిళిత విద్యా కోఆర్డినేటర్ యస్. కె. సైదులు ఈరోజు మండలంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో జరుగుతున్న దివ్యాంగ విద్యార్థుల టాయిలెట్ల నిర్మాణ పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు.పాఠశాల ప్రాంగణంలో నిర్మాణంలో ఉన్న సి డబ్ల్యూ ఎస్ ఎన్ టాయిలెట్ల పనుల పురోగతిని పరిశీలించిన ఆయన, పనులు వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. దివ్యాంగ విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఈ సౌకర్యాలను వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.అలాగే అదే ఆవరణలో ఉన్న భవిత కేంద్రాన్ని సందర్శించిన ఆయన, అక్కడ పూర్తయిన మరమ్మత్తు పనులను కూడా పరిశీలించారు. కేంద్రంలో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై సంతృప్తి వ్యక్తం చేసినప్పటికీ, మరింత మెరుగులు చేర్చేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.దివ్యాంగ పిల్లల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్న టాయిలెట్లు, భవిత కేంద్రాలు వారి విద్యాభివృద్ధికి ఎంతో ఉపయోగపడతాయని, అందువల్ల ఈ పనులను ఆలస్యం చేయకుండా త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించడం ద్వారా వారి హాజరు మరియు అభ్యాస నాణ్యత మెరుగుపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్లు ఏ. నాగరాజు, శేఖర్, మండల విద్యాధికారి రమ, స్పెషల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయురాలు పద్మావతి తదితరులు పాల్గొన్నారు. అధికారులు సమిష్టిగా పనిచేసి దివ్యాంగ విద్యార్థుల సంక్షేమానికి కట్టుబడి ఉండాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.





## వైరా -మధిర రోడ్డును పరిశీలించిన సిపి...

**సునీల్ దత్**

**మధిర రోడ్డులో గల హైవే పరిశీలనలో సిపి సునీల్ దత్ తోపాటు వైరా ఏసిపి సారంగపాణి...**

**ప్రమాద ప్రదేశాలను గుర్తించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశం..**



**వైరా మార్చ్ 31( ప్రజా ప్రతిభ )**

మున్సిపాలిటీ పరిధిలో వైరా రింగ్ రోడ్ నుంచి మధిర రోడ్ లో గల హైవే వరకు ప్రమాదం జరిగే స్థలాలను ఖమ్మం సీపీ సునీల్ దత్ పరిశీలించారు ప్రతి ఒక్క ప్రదేశాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తూ ప్రమాదాలు జరగడానికి గల కారణాలపై విశ్లేషణ చేస్తూ ప్రమాదాలు జరగకుండా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని అధికారులకు తెలియజేశారు హైవేపై జరిగే రాకపోకల గురించి తెలుసుకుంటూ ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ చేసేటప్పుడు హెల్మెంట్ ధరించాలని డ్రంక్ అండ్ డ్రైవ్ చేయరాదని ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ తమ యొక్క గమ్యాన్ని చేరుకోవాలని తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో వైరా ఏసిపి సారంగపాణి,సీఐ వెంకట ప్రసాద్ ట్రైనింగ్ ఎస్ఐ పవన్ కానిస్టేబుళ్లు వైరా ఇన్చార్జి ఎమ్మార్వో సురేష్ తదితరులు పాల్గొన్నారు

## ప్రజల భాగస్వామ్యంతోనే రోడ్డు ప్రమాదాల నియంత్రణ

**ఎస్సై జగదీష్ అవగాహన**

**తిరుమలాయపాలెం, మార్చి 31 (ప్రజా ప్రతిభ)**

తిరుమలాయపాలెం : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా రోడ్డు ప్రమాదాలు, ప్రాణనష్టాలను తగ్గించాలనే లక్ష్యంతో పోలీసు శాఖ ఆధ్వర్యంలో మూడో విడత "అరైవ్ అలైవ్" అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు కూచిపూడి జగదీష్ తెలిపారు. మంగళవారం తిరుమలాయపాలెం మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ పరిధిలోని సర్పంచులు, ఆటో యూనియన్ సభ్యులు, విద్యార్థులు, స్థానిక ప్రజలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా రోజురోజుకు రోడ్డు ప్రమాదాలు, మరణాల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో రహదారి భద్రతపై ప్రతి పౌరుడికి అవగాహన కల్పించేందుకే ఈ కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా చేపట్టినట్లు చెప్పారు. రోడ్డుపై ప్రయాణించే సమయంలో ఇంట్లో ఎదురుచూసే కుటుంబ సభ్యులను గుర్తు పెట్టుకొని జాగ్రత్తగా వాహనాలు నడపాలని సూచించారు. హెల్మెట్ ధరించకపోవడం, సీటు బెల్ట్ పెట్టుకోకపోవడం, సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపడం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం, సిగ్నల్ జంప్ చేయడం, స్టాప్ లైన్ దాటడం, హైవేలపై ఆటోలను ఓవర్‌లోడ్ చేయడం, ఎడమ వైపు నుంచి ఓవర్‌టేక్ చేయడం వంటి ప్రమాదకర అలవాట్లపై ఈ ప్రచారంలో ప్రత్యేక దృష్టి పెట్టినట్లు పేర్కొన్నారు. ట్రాఫిక్ ఉల్లంఘనలపై జరిమానాలు విధించడం ప్రజలు తిరిగి తప్పులు చేయకుండా ఉండేందుకు మాత్రమేనని తెలిపారు. ప్రమాదాన్ని చూసిన వెంటనే సహాయం చేసే వ్యక్తులను ప్రభుత్వం "రహవీర్"గా గుర్తించి నగదు ప్రోత్సాహం అందిస్తోందని, పోలీసులు కూడా గౌరవిస్తున్నారని వివరించారు. రోడ్డు ప్రమాదాలు తగ్గించేందుకు వేగ నియంత్రణ సూచిక బోర్డులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు, మీడియా, ప్రజాప్రతినిధులు, అన్ని ప్రభుత్వ శాఖలు, ప్రజల భాగస్వామ్యంతో తెలంగాణను దేశానికే ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని ప్రతి ఇంటికి, ప్రతి వ్యక్తికి చేరవేసి ప్రమాదరహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు అందరూ కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, రాజకీయ పార్టీల నాయకులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, యువకులు పాల్గొన్నారు.



# దళిత క్రిస్టియన్లకు ఎస్సీ రిజర్వేషన్ కల్పించాలి

### - సుప్రీంకోర్టు పునర్‌పరిశీలన చేయాలి

### తాసిల్దార్‌కు దళిత క్రిస్టియన్లు వినతి పత్రం అందజేత

**తిరుమలాయపాలెం, మార్చి 31 (ప్రజా ప్రతిభ)**

తిరుమలాయపాలెం మండల కేంద్రంలో దళిత క్రిస్టియన్లకు ఎస్సీ రిజర్వేషన్ హోదా కల్పించాలని, ఈ అంశంపై సుప్రీంకోర్టు పునర్‌పరిశీలన చేసి న్యాయమైన నిర్ణయం తీసుకోవాలని దళిత క్రిస్టియన్ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. అనంతరం తాసిల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. మతం మారినంత మాత్రాన కులం మారదని, కుల వివక్ష కూడా అంతరించిపోదని వారు పేర్కొన్నారు. దళితులు క్రిస్టియన్ మతాన్ని స్వీకరించినప్పటికీ వారు ఎదుర్కొంటున్న సామాజిక వెనుకబాటు, వివక్ష, అణచివేత యథాతథంగానే కొనసాగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ హోదాను రద్దు చేయడం బాధాకరమని, ఇది రాజ్యాంగబద్ధ హక్కులపై దెబ్బ కొట్టినట్లేనని అన్నారు. రాజ్యాంగ నిర్మాత డా. బి . ర్ . అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలో మతం మారితే ఎస్సీ హక్కులు కోల్పోవాలని ఎక్కడా లేదని స్పష్టం చేశారు. రాజ్యాంగం కులానికి, మతానికి ప్రత్యక్ష సంబంధం లేదని చెబుతోందని, అందువల్ల దళితులు క్రిస్టియన్ అయినా వారిని ఎస్సీలుగానే పరిగణించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ ఉభయ సభల్లో ప్రత్యేక చట్టం తీసుకువచ్చి దళిత క్రిస్టియన్లకు ఎస్సీ రిజర్వేషన్ హోదా కల్పించేలా చర్యలు తీసుకోవాలని



డిమాండ్ చేశారు. దళిత క్రిస్టియన్లకు విద్య, ఉద్యోగాలు, రాజకీయాల్లో ఎస్సీ రిజర్వేషన్లు అమలు చేయాలని, ఇందుకు కేంద్ర ప్రభుత్వం వెంటనే ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల ఐక్యవేదిక చైర్మన్ మాజీ సర్పంచ్ మందడి ఇజ్రాయిల్, మాజీ సర్పంచ్ గడ్డికోపుల రాజు, టేకుమట్ల బాబు, పప్పుల విజయ్ కుమార్, ఉండేటి ధర్మరాజు, సిపిఐ ఎంఎల్ మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మండల నాయకులు గొర్రెపాటి వీరస్వామి, నూక తొట్టి సాల్మన్ రాజు, పప్పుల శ్రీనివాస్, కామల్ల వీరయ్య, కొప్పుల బాబి, కాసి మల్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు

# నేటి నుంచి ఇంటింటికి సిపిఐ

### ఏప్రిల్ 10 వరకు ఇంటింటికీ సిపిఐ కార్యక్రమం

### గోవిందాపురం(ఎల్)లో ప్రారంభించనున్న తోట రామాంజనేయులు, ఏనుగు గాంధీ

**బోనకల్, మార్చి 31 (ప్రజా ప్రతిభ) :**

భారత కమ్యూనిస్టు పార్టీ ఖమ్మం జిల్లా సమితి ఇంటింటి సిపిఐ కార్యక్రమాన్ని నేటి నుండి చేపట్టనున్నట్టు సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు కోరారు. మండలంలోని ముష్టికుంట్ల గ్రామంలో విలేకరుల సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనందరావు మాట్లాడుతూ... ఏప్రిల్ ఒకటి నుంచి పది రోజుల పాటు మండలంలోని ప్రతి గ్రామం, ప్రతి వార్డుల సమస్యలను గుర్తించడం జరుగుతుందని అన్నారు. సమస్యల పరిష్కార దిశగా కార్యాచరణ రూపొందిచండం, పార్టీ సంస్థాగత నిర్మాణం, సభలు, సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన ఇందిరమ్మ ఇళ్లు, ఇళ్ల స్థలాలు, మహిళలకు రూ.2500, ఆటో కార్మికులకు చేయూత నివ్వాలని, జర్నలిస్టులకు, ఉద్యమకారులకు ఇళ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. ఎల్1, ఎల్2, ఎల్3 లిస్టులో ఉన్న అర్హులకు బేస్మెంట్ కట్టారని, కొంత పనులు జరిగాయని ఎంపిక చేయకపోవడంతో నిరుపేదలు ఆవేదన గురువుతున్నారని, రెండవ లిస్టులో అటువంటి వారికి అవకాశం కల్పించాలన్నారు. గత ప్రభుత్వంలో ఆర్వోబి బ్రిడ్జి కింద ఉన్న చిరువ్యాపారుల బడ్డీలను తొలగించడంతో అనేకమంది ఎటువంటి ఆదాయం లేక కుటుంబాన్ని భారంగా వెల్లదిస్తున్నారన్నారు. అర్‌అండ్ బి పక్కన ఉన్న ప్రభుత్వ కార్యాలయాల వద్ద కాంప్లెక్సును నిర్మించి చిరువ్యాపారులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రజలను చైతన్యవంతం చేసే దిశగా ఏప్రిల్ 1 న గోవిందాపురం(ఎల్) గ్రామంలో



ప్రారంభించి ఏప్రిల్10 వరకు ఇంటింటికి సిపిఐ కార్యక్రమాన్ని కొనసాగిస్తామని ఆనందరావు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఏప్రిల్ 1 గోవిందాపురం (ఎల్) తోట రామాంజనేయులు, ఏనుగు గాంధీ లు ప్రారంభిస్తారని, అదే రోజు లక్ష్మీ పురం గ్రామంలో ఇంటింటికి సిపిఐ నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యకర్తలు, సానుభూతిపరులు పెద్ద ఎత్తున పాల్గొని సిపిఐ ఇంటింటి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు ఆకెన పవన్, శాఖ కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశ్వర్లు, రైతు సంఘం మండల అధ్యక్షులు కొంగర భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

### బి ఎం ఎస్ జిల్లా కన్వీనర్‌గా

# యార్లగడ్డ రాఘవ నియామకం

**బోనకల్, మార్చి 31(ప్రజా ప్రతిభ):**

బి యం ఎస్ జిల్లా కన్వీనర్ గా బోనకల్ గ్రామానికి చెందిన యార్లగడ్డ రాఘవ నియమింపబడ్డారు. భారతీయ మజ్దూర్ సంఘ్ (బి ఎమ్ ఎస్ ) రాష్ట్ర వర్కింగ్ కమిటీ మీటింగ్ సోమవారం హైదరాబాద్ లోనీ భారతీయ మజ్దూర్ సంఘ్ (బి ఎమ్ ఎస్) రాష్ట్ర కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశం లో బి ఎమ్ ఎస్ అల్ ఇండియా ప్రెసిడెంట్ సుంకరి మల్లేశం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. హాజరైన అనంతరం ఖమ్మం జిల్లా కన్వీనర్ గా బోనకల్ మండల కేంద్రానికి చెందిన యార్లగడ్డ రాఘవ ని నియమించారు. ఈ సందర్భంగా రాఘవ మాట్లాడుతూ...



దేశంలోనే అతిపెద్ద జాతీయవాద కార్మిక సంఘం బి ఎమ్ ఎస్ ఖమ్మం జిల్లా కన్వీనర్ గా నన్ను ఎన్నుకోవడం చాలా సంతోషకరమని అన్నారు. జిల్లాలోని కార్మికులందరినీ ఐక్యం చేసి వారి సమస్యలపై పోరాటం చేస్తూ ఖమ్మం జిల్లాలో బిఎమ్ఎస్ బలోపేతానికి కృషి చేస్తానన్నారు . ఈ నియామకాని సహకరించిన క్షేత్ర సంఘటన మంత్రి రాధాకృష్ణ , స్టేట్ ప్రెసిడెంట్ కలాల్ శ్రీనివాస్ , స్టేట్ జనరల్ సెక్రటరీ రామిరెడ్డి , స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రామ్మోహన్ లకు ధన్యవాదాలు తెలిపారు.

రాఘవ నియామకం పట్ల ఖమ్మం జిల్లా బి ఎం ఎస్ నాయకులు కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

## ఎమ్మెల్యే నవీన్ యాదవ్‌ను ఆహ్వానించిన ఖమ్మం జిల్లా అఖిల భారత యాదవ మహాసభ నాయకులు







**ఖమ్మం బ్యూరో మార్చి 31 ప్రజా ప్రతిబ**

ఏప్రిల్ నెల 5వ తారీఖున ఆదివారం రోజు ఉదయం 10:30 కు ఖమ్మం బైపాస్ రోడ్డు రామకృష్ణఫంక్షన్ హాల్ లో ఖమ్మం జిల్లా అఖిల భారత యాదవ మహాసభ, గొర్రెల పెంపకం దారుల సంఘం నిర్వహిస్తున్న ఖమ్మం జిల్లా యాదవ కురుమ ప్రజాప్రతినిధుల మరియు ఎమ్మెల్యే నవీన్ యాదవ్ సన్మాన సభకు అఖిలభారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ మంగళవారం నాడు ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ను కలిసి ఆహ్వానించారు. ఇలాంటి కార్యక్రమం చేపట్టిన అఖిల భారత యాదవ మహాసభ నాయకులను అభినందిస్తూ, యాదవ కురుమల కోసం చేసే ఎలాంటి మంచి కార్యక్రమానికైనా, ఎప్పుడు పిలిచినా వస్తానని ఎమ్మెల్యే నవీన్ యా దవ్ తెలిపినట్లుగా మేకల మల్లి బాబు యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తురక గూడెం సర్పంచ్ బుర్ర కృష్ణ, బాలిన శ్రీశైలం చిలకల వెంకటేశ్వర్లు, రాజు యాదవ్,ఊరు బెండి వెంకటేష్ యాదవ్, కన్నెబోయిన సురేష్ యాదవ్ మరియు తదితరులు పాల్గొన్నారు

## క్రాంతికి నివాళులు అర్పించిన బిఆర్ఎస్ నేతలు

### - మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు

### - మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు

### - నియోజకవర్గ నాయకురాలు వగ్గెల పూజ.



**ములకలపల్లి , మార్చి 31 , (ప్రజా ప్రతిభ):**

గుండెపోటుతో ఆకస్మిక మరణం చెందిన ప్రముఖ కమ్యూనిస్ట్ నాయకులు, ములకలపల్లి మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు , దిశా రిపోర్టర్ పోతుగంటి క్రాంతి పార్థివ దేహానికి నివాసంలో నివాళులు అర్పించి , వారు ప్రజల కోసం చేసిన సేవలను గుర్తు చేసుకొని ఆకస్మికంగా అందరినీ వదిలి వెళ్ళటం బాధాకరం అని , వారు లేని లోటు అటు ప్రజా క్షేత్రంలో , ఇటు పత్రికా రంగంలో తీర్చలేనిది. వారి పవిత్రం ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించిన బిఆర్ఎస్ పార్టీ నేతలు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే లు, వివిధ పార్టీల నాయకులు , ప్రముఖులు పాల్గొన్నారు.

## కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న మహిళకు ఆర్థిక సహాయం

### ముందుకొచ్చిన ద్వాదశ జ్యోతిర్లింగ మహాక్షేత్రం



**భద్రాచలం మార్చి 31( ప్రజా ప్రతిభ)**

దుమ్ముగూడెం మండలం, గౌరారం గ్రామపంచాయతీదుమ్ముగూడెం మండలం గౌరారం గ్రామపంచాయతీ పరిధిలోని లింగాపురానికి చెందిన మడకం లక్ష్మి కిడ్నీ సంబంధిత వ్యాధితో తీవ్ర ఇబ్బందులు పడుతుంది. డయాలసిస్ చికిత్స కోసం అవసరమైన డబ్బులు లేక ఆమె కుటుంబం ఆర్థికంగా కష్టాల్లో ఉంది. రోజువారీ కూలి పనులకు వెళ్లినప్పుడే కుటుంబం గడిచే పరిస్థితి నెలకొంది.ఈ విషయాన్ని తెలుసుకున్న శ్రీ ద్వాదశ జ్యోతిర్లింగ మహాక్షేత్రం, చిన్న అరుణాచలం (నరసాపురం గ్రామం) వారు సహాయానికి ముందుకొచ్చారు. ఆలయ వ్యవస్థాపకులు శ్రీ శివ నాగ స్వామి ప్రతి నెల డయాలసిస్ ఖర్చుల కోసం రూ.2000 ఆర్థిక సహాయం అందజేస్తామని ప్రకటించారు.అంతేకాకుండా, తక్షణ సహాయంగా 25 కేజీల బియ్యాన్ని కూడా అందజేశారు. ఈ సహాయాన్ని ట్రస్ట్ సభ్యులు శ్రీ మోహనాచారి మరియు ఆలయ నిర్వహణ సభ్యుడు మహేష్ స్వయంగా వెళ్లి లక్ష్మి కుటుంబానికి అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎలాంటి ఆపద వచ్చినా తమను సంప్రదించవచ్చని కుటుంబానికి ధైర్యం చెప్పడం జరిగింది.ద

## మహాలక్ష్మి పథకం విజయోత్సవం

### భద్రాచలం డిపోలో మహిళలకు ఘన సన్మానం

### మహిళల స్వేచ్ఛాయుత ప్రయాణానికి బలమైన అండగా మహాలక్ష్మి పథకం: మ్మెల్యే తెల్లం వెంకట్రావు

### భద్రాచలం డిపోలో మహాలక్ష్మి పథకం సంబరాలు

### మహిళా ప్రయాణికులకు సన్మానం

**భద్రాచలం, మార్చి 31( ప్రజా ప్రతిభ):**




టీ జి ఎస్ ఆర్ టి సి ఆధ్వర్యంలో అమలులో ఉన్న మహాలక్ష్మి పథకం విజయవంతంగా కొనసాగుతున్న సందర్భంగా భద్రాచలం డిపోలో మంగళవారం అభినందన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.రాష్ట్రవ్యాప్తంగా ఈ పథకం ద్వారా ఇప్పటివరకు సుమారు 290 కోట్లకు పైగా ఉచిత ప్రయాణాలు నమోదవగా, మహిళలు దాదాపు ?10,000 కోట్ల ప్రయాణ వ్యయాన్ని ఆదా చేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ నేపథ్యంలో పథకం విజయాన్ని పురస్కరించుకొని ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమం భద్రాచలం డిపో మేనేజర్ పి. జంగయ్య అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథులుగా భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు, ఏపిఎం త్రిగుణ, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు ప్రజా నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం మహిళల ఆర్థిక భారం తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు. మహిళల స్వేచ్ఛాయుత ప్రయాణానికి ఈ పథకం ప్రధాన ఆధారంగా మారిందని, మహిళల సామాజిక మరియు ఆర్థిక సాధికారతకు ఇది తోడ్పడుతోందని పేర్కొన్నారు.కార్యక్రమంలో ప్రతిరోజూ ఆర్టీసీ బస్సులను వినియోగిస్తున్న మహిళా ప్రయాణికులు ఆశాలత, మణి, బత్తుల పద్మ, సంధ్య, శిరీషలను గుర్తించి శాలువాలతో సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం డిపోకు చెందిన ఏ.ఎమ్.ఎఫ్ శ్రీనివాస్, సీఐ విజయశ్రీ, అల్లం నాగేశ్వరావు, వీర వెంకన్న, ప్రసాద్, సిబ్బంది మరియు మహిళా ప్రయాణికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఖమ్మం మైనార్టీ విభాగం సేవలకు ఏఐసీసీ గుర్తింపు అబ్బాస్ బేగ్‌కు భద్రాద్రి జిల్లా అదనపు బాధ్యతలు

**ఖమ్మం బ్యూరో మార్చి 31 ప్రజా ప్రతిభ**

ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, మైనార్టీల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్న ఖమ్మం నగర మైనార్టీ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎస్.కె అబ్బాస్ బేగ్ అంకితభావాన్ని ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ (ఏఐసీసీ ) మైనార్టీ విభాగం గుర్తించింది. ఖమ్మం నగరంలో ఆయన చేసిన విశేష సేవలను పరిగణనలోకి తీసుకున్న పార్టీ అధిష్టానం, పొరుగున ఉన్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు అదనపు పరిశీలకుడిగా (బాఽఽఐతీఅశీఞశ్రీ రావెంవతీజవతీ) నియమిస్తూ కీలక ఉత్తర్వులు జారీ చేసింది.?సేవలకు దక్కిన సముచిత గౌరవం?గత కొన్నేళ్లుగా అబ్బాస్ బేగ్ ఖమ్మం నగర వ్యాప్తంగా మైనార్టీల సమస్యలపై పోరాడుతూ, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించారు. ముఖ్యంగా యువతను కాంగ్రెస్ వైపు ఆకర్షించడం, సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా చూడటంలో ఆయన చూపిన చొరవను ఏఐసీసీ మైనార్టీ విభాగం ప్రశంసించింది. ఈ క్రమంలోనే భద్రాద్రి జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ఆయనకు ఈ అదనపు బాధ్యతలను అప్పగించినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి.?హర్షం వ్యక్తం చేస్తున్న నాయకులు, ప్రజలు?అబ్బాస్ బేగ్ కి కొత్త బాధ్యతలు దక్కడం పట్ల ఖమ్మం, భద్రాద్రి జిల్లాల కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. నిబద్ధత కలిగిన నాయకత్వం: అబ్బాస్ బేగ్ పనితీరు సామాన్య కార్యకర్తలకు ఎప్పుడూ స్ఫూర్తిదాయకంగా ఉంటుందని నాయకులు కొనియాడారు.?ప్రజల ఆకాంక్ష: కేవలం మైనార్టీ విభాగమే కాకుండా, భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని, ఆయన నాయకత్వంలో ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ జెండా మరింత రెపరెపలాడాలని ప్రజలు,అభిమానులు కోరుకుంటున్నారు. అందరినీ కలుపుకొని పోయే స్వభావం ఉన్న అబ్బాస్ బేగ్, భద్రాద్రి జిల్లాలో కూడా పార్టీకి మంచి ఊపు తీసుకువస్తారని కార్యకర్తలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.?కృతజ్ఞతలు తెలిపిన అబ్బాస్ బేగ్?తనపై నమ్మకం ఉంచి భద్రాద్రి జిల్లా అదనపు బాధ్యతలు అప్పగించిన ఏఐసీసీ మైనార్టీ విభాగం పెద్దలకు,రాష్ట్ర నాయకత్వానికి అబ్బాస్ బేగ్ ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ క్రమశిక్షణ గల కార్యకర్తగా,తనకు అప్పగించిన బాధ్యతను పూర్తిస్థాయిలో నిర్వర్తిస్తానని ఆయన స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో మైనార్టీలను ఏకం చేస్తూ,కాంగ్రెస్ పార్టీ విజయానికి అహర్నిశలు శ్రమిస్తానని ఆయన పునరుద్ఘాటించారు.?ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి



సత్యనారాయణ గౌడ్, జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు పూవాళ్ళ దుర్గాప్రసాద్, టిపిసిసి మెంబర్ మహమ్మద్ జావిద్,ఏఐసీసీ సేవాదళ్ కో ఆర్డినేటర్ చోటేబాబా, జిల్లా మహిళా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, ఆర్టీఏ మెంబర్ గజ్జల వెంకన్న షేక్ అబ్బాస్ బేగ్ ను అభినందించారు ఈ కార్యక్రమంలో వీరితో పాటు నగర ఎన్ ఐ సి యు అధ్యక్షులు యశ్వంత్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సయ్యద్ మహిముద్, సయ్యద్ ఫరీద్,ఖాదిరి,షేక్ ఇర్ఫాన్ మైనార్టీ విభాగం ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఐటీసీ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**-సారపాక గ్రామపంచాయతీ 14వ వార్డు మెంబర్ కొమరం సావిత్రి**







**బూర్గంపహాడ్, మార్చి 31; ప్రజా ప్రతిభ;**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక పట్టణంలో జరుగుతున్న ఐ టి సి కాంట్రాక్ట్ కార్మికుల న్యాయమైన సమస్యలను యజమాన్యం వెంటనే పరిష్కరించాలని సారపాక మేజర్ గ్రామపంచాయతీ 14వ వార్డ్ మెంబర్ కొమరం సావిత్రి డిమాండ్ చేశారు. మంగళవారం ఐటిసి పేపర్ పరిశ్రమ సమీపంలో గత ఆరు రోజులుగా నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షల సమ్మె శిబిరాన్ని కొమరం సావిత్రి సందర్శించారు ఈ సందర్భంగా కాంట్రాక్ట్ కార్మికుల సమ్మెకు తమ సంపూర్ణ మద్దతు తెలియజేసినారు. కాంట్రాక్ట్ కార్మికులు చేస్తున్న డిమాండ్లు చాలా న్యాయమైనయని యజమాన్యం పరిష్కరించే సమస్యలనే వారి దృష్టికి తీసుకెళ్తున్నారని కొమరం సావిత్రి తెలిపారు ఒకపక్క కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం లేబర్ కోడ్లను తీసుకువచ్చి కాంట్రాక్ట్ కార్మికుల జీవితాలతో చెలగాటమాడుతూ మరోపక్క యజమాన్యాలు సమాన పనికి సమాన వేతనాలు ఇవ్వకుండా వెట్టి చాకిరి చేయించుకోవడం సమంజసం కాదని అన్నారు. గత 13 అగ్రిమెంట్లు చేసిన తరుణంలో తమకు అన్యాయం జరిగింది కాబట్టే ఈ 14వ అగ్రిమెంట్లోనైనా తమకు గౌరవం గా గుర్తించి వేతనాల పెంపుదలకు కాంట్రాక్ట్ కార్మికులతో చేస్తారని ఆశతో మాత్రమే ఈ నిరసన కార్యక్రమం వాళ్ళు చేస్తున్నట్లు ఉందని అన్నారు ఐటీసీ యాజమాన్యం మరియు గుర్తింపు సంఘం కాంట్రాక్టు కార్మికుల కష్టాన్ని గుర్తించాలని అందుకు అనుగుణంగా పెరుగుతున్న ధరలను భరించాలంటే కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచాల్సిన అవసరం ఉందని తెలిపారు కాంట్రాక్ట్ కార్మికుల పోరాటాన్ని సంబంధిత లేబర్ అధికారులు గుర్తించి యజమాన్యంతో చర్చలు జరిపి కాంట్రాక్ట్ కార్మికుల కోరికలు ఏవైతే ఉన్నాయో వాటి పరిష్కారానికి మార్గం చూపాలని కోరారు కాంట్రాక్ట్ కార్మికుల సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలియజేయడమే కాకుండా ప్రత్యక్షంగా వారు నిర్వహించే ఆందోళన పోరాటంలో ప్రత్యక్షంగా భాగస్వామిని అవుతానని ఆమె తెలిపారు. కాంట్రాక్ట్ కార్మికుల సంక్షేమం కోసం వారి సమస్యల పరిష్కారం కోసం తన వంతుగా కృషి చేస్తానని ఆ మేరకు అండగా ఉంటానని భరోసా కల్పించారు.

# ఉద్యోగ వీరమణ పొందిన సాలార్ షరీఫ్‌ని ఘనంగా సన్మానించిన

## ఐ ఎన్ టి యు సీ వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు సీతారామరాజు

**సత్తుపల్లి, మార్చి 31 ( ప్రజా ప్రతిభ )::::**

జేవియర్ ఓసి లో 27 సంవత్సరాలు సర్వీస్ పూర్తి చేసుకుని పదవి విరమణ పొందుతున్న సాలార్ షరీఫ్ ఈసి ఆపరేటర్ను ఐఎన్టీయూసీ ఫిట్ సెక్రటరీ సీతారామరాజు ఆధ్వర్యంలో ఐఎన్టియుసి నుండి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కోటేశ్వరరావు వారి యొక్క బృందం సాలార్ షరీఫ్ ను ఘనంగా సన్మానించడం జరిగింది, ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ వారి కుటుంబం అంతా కూడా మంచి స్థానంలో స్థిరపడ్డారు వారు సింగరేణిలో ఒక నిబద్ధత కలిగి మంచు పేరు ప్రఖ్యాతలు తెచ్చుకున్నారు పని విషయంలో కానీ తన వ్యక్తిగత విషయంలో గాని ఎటువంటి రిమార్క్ లేకుండా పదవి బాధ్యతలు చేపట్టినప్పటి నుండి ఇప్పటివరకు ఎంతో చక్కగా వారి ఉద్యోగాన్ని కొనసాగించి పదవి విరమణ పొందుతున్నందుకు వారి శేషాజీవితం ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో కలిగి ఉండాలని వారిని మరియు కుటుంబ సభ్యులను ఆ భగవంతుడు ఎల్లవేళలా తోడు ఉండి కాపాడాలని కోరారు, ఈ యొక్క కార్యక్రమంలో డిఎల్ఆర్ ఇన్చార్జ్ మురళీకృష్ణ అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ శ్రీధర్ సురేష్, కిసాన్ రావు హైవి రెడ్డి కల్లూరి నరేందర్ కాజా చంద్రశేఖర్ చంద్రమౌళి గాలి వెంకటేష్ జనగాం శ్రీనివాస్ రాము, లింగమూర్తి ఇక్బాల్ సుదర్శన్ కుమారయ్య సాధి శ్రీనివాసచారి చెరుకు రాజు గౌడ్ శ్రీనివాస్ రాజు అశోక్ నాయకులు కార్యకర్తలు డి ఎల్ ఆర్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.




## తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెగా హెల్త్ క్యాంప్

**325 మంది రోగులకు వైద్య సేవలు..**

**పీహెచ్సీ వైద్యురాలు డాక్టర్ ప్రత్యూష.**



**తల్లాడ,మార్చి 31( ప్రజా ప్రతిభ):**

తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన మెగా హెల్త్ క్యాంప్ లో 325 మంది రోజులకు నిర్వహించి మందులు పంపిణీ చేశామని డాక్టర్ ప్రత్యూష తెలిపారు, సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు వైద్య శిబిరాన్ని ప్రారంభించారు, 57 మందిని మెరుగైన చికిత్స కోసం ఖమ్మం రిఫర్ చేశామని విభాగాల వారీగా సాధారణ వైద్యంలో 153 మంది ప్రసూతి గైనకాలజీ విభాగంలో 62 మంది, చిన్నపిల్లలకు 43 మందికి, ఆర్థోపెడిక్సు భాగంలో 75 మంది కంటి విభాగంలో 56 మంది దంత విభాగంలో 15 మందికి వైద్య సేవలు అందించామన్నారు, గైనకాలజీ విభాగంలో ఒక పాప్స్ నియర్ పరీక్ష నిర్వహించారు టీ హబ్ ద్వారా 64 నమోనాలను సేకరించారు అదనంగా టీవీ ముక్త్ భారత్ కార్యక్రమాన్ని ప్రారంభించి అనుమానితులైన 62 మందికి ఎక్స్రే పరీక్షలు నిర్వహించారు, 50 మందికి స్ఫుటం నమూనాలను సేకరించారు క్యాంపు ద్వారా గ్రామ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించారు, ఆరోగ్యంపై అవగాహన కల్పించామన్నారు, ఖమ్మం నుంచి వచ్చిన స్పెషలిస్ట్ డాక్టర్లు సూపర్వైజర్ స్టాఫ్, ఎక్స్ రే టెక్నీషియన్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు, క్యాంపులు విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి డాక్టర్ కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అంబటి శ్రీధర్ రాజు, డిప్యూటీ తాసిల్దార్ రెహమాన్, ఎస్సై బి. వెంకటేష్‌మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు (చిన్నబ్బాయి) ఉపసర్పంచ్ కర్నాటి లక్ష్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఐ ఎన్ టి యు సి ఆధ్వర్యంలో కార్మికుల నిరసన

**బూర్గంపహాడ్, మార్చి 31: ప్రజా ప్రతిభ;**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలంలోని సారపాక లో గల ఐటీసీ కర్మాగారంలో మంగళవారం నాడు ఐఎన్టీయూసీ మిత్రపక్షాల ఆధ్వర్యంలో 13వ వేతన ఒప్పందం కాలం నిన్నటితో ముగుస్తున్న నేపథ్యంలో జరగబోవు వేతన ఒప్పందం కార్మికులకు ఆమోద్యకరముగా ఉండాలని లక్ష్యంతోఐటీసీ పిఎస్పిడీపీ కర్మాగారంలో 14వ వేతన ఒప్పందంలో 22000 వేల రూపాయలు ప్యాకేజీతో పాటు వేతనంతో కూడిన 100% మెడికల్. మరియు 12 లక్షల రిటర్మెంట్ బెనిఫిట్ సాధించాలని. 12 ఒప్పందంలో రాసిన విధంగా బదిలీ కార్మికులకు సీనియార్టీ ప్రకారం పర్మినెంట్ విధానం చేపట్టాలని చెబుతూ మరియు 13వ వేతన ఒప్పందం పెండింగ్ సమస్యలపై నిరసిస్తూ కార్మికులు భారీ సంఖ్యలో ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐఎన్టి యుసి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గోనె రామారావు, యారం పిచ్చిరెడ్డి మాట్లాడుతూ మరి నేటితో 13వ వేతన ఒప్పంద కాలం పూర్తి కావస్తున్నప్పటికీ రాసుకున్న వేతన ఒప్పందం సమస్యలు నేటికీ పూర్తి కాలేదని అదేవిధంగా 14వ వేతన ఒప్పందం చర్చలు ప్రారంభించి ఐదు నెలలు కావొస్తుందన్నారు అదేవిధంగా 13వ వేతన ఒప్పందాన్ని ఇన్ టైం అగ్రిమెంట్ అని చెప్పి ప్రస్తుత గుర్తింపు కార్మిక సంఘం 13 వేతన ఒప్పందంలో రాసుకున్న సమస్యలు ఇప్పటికీ పరిష్కరించకపోవటానికి వారి అసమర్థకు నిదర్శనం అన్నారు 14వ వేతన ఒప్పందంలో 22,000 ప్యాకేజీకి ఏమాత్రం తగ్గకుండా 100% మెడికల్ సాధించాలని కోరుతూ ఐటిసి అడ్మిన్ బ్లాక్ ముందు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని గుర్తింపు సంఘానికి, యాజమాన్యానికి వ్యతిరేకంగా భారీ నినామాలతో నిరసన తెలియజేశారు. మెడికల్ విషయంలో ఏ మాత్రం తేడాలు వచ్చినా తదనంతరం కార్మికులు తీసుకునే నిర్ణయాలకు యాజమాన్యం పూర్తిత బాధ్యత వహించాల్సి వస్తుంది అన్నారు అదేవిధంగా రాసుకున్న ఎన్నో సమస్యలు పెండింగ్లో ఉన్నాయని, అవన్నీ త్వరితగతంగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల నివాసానికి నూతన క్వార్టర్స్ నిర్మాణం, కాంట్రాక్ట్ కార్మికులకు స్కిల్ మాట్రిక్స్ ఇలా పెండింగ్



సమస్యలు చాలా ఉన్నాయని, త్వరగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. మొత్తం 30 అంశాలపై నినాదాలు చేస్తూ అధిక సంఖ్యలో కార్మికులు. కార్మిక నాయకులు కార్యవర్గ సభ్యులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# భవిత కేంద్రాల నిర్మాణ పనులను త్వరితగతన పూర్తి చేయాలి..

**-జిల్లా విద్యా శాఖ సమ్మిళిత విద్యా కోఆర్డినేటర్ యస్. కె. సైదులు.**

**బూర్గంపహాడ్, మార్చి 31, ప్రజా ప్రతిభ;**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల బూర్గంపాడులో నిర్మాణంలో ఉన్న భవిత కేంద్రాన్ని, ప్రాథమిక పాఠశాల మొరంపల్లి బంజర మరియు ప్రాథమిక పాఠశాల, గౌతపురం నందు నిర్మాణం లో ఉన్న దివ్యంగ పిల్లల టాయిలెట్స్ లను పరిశీలించారు. సివిల్ పనులు చాలా నిదానంగా నడుస్తున్నాయని, నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి భవిత కేంద్రాలను, సి డబ్ల్యూ ఎస్ ఎన్ టాయిలెట్లను దివ్యాంగ పిల్లలకు వినియోగం లోకి తీసుకురావాలని ఇంజనీరింగ్ అధికారులకు, ప్రధానోపాధ్యాయులకు సూచించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో నిర్వహిస్తున్న ఎఫ్.ఎల్.ఎస్ సర్వేను, మధ్యాహ్న భోజన నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్శనలో జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్లు, యస్. కె. సైదులు ఏ.నాగరాజు శేఖర్, మండల విద్యాధికారి యదుసింహరాజు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఉషారాణి , స్పెషల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగం తప్పనిసరి

**ద్విచక్ర వాహనాల వల్లే అధిక ప్రమాదాలు.**

**చేగుంటలో "ఎర్రివ్ అలీవ్ కార్యక్రమం -- ఉచిత కంటి పరీక్షలు**

**జిల్లా ఎస్పీ. డి. వి. శ్రీనివాస రావు.**








మెదక్ జిల్లా బ్యూరో మార్చ్ 31(ప్రజా ప్రతిభ )(వరిగుంతం ఆకుల పెంటయ్య )

రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా మెదక్ జిల్లా చేగుంట పోలీస్ స్టేషన్‌లో "ఎర్రివ్ అలీవ్ " కార్యక్రమం లో భాగంగా ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం ద్వారానే రోడ్డు ప్రమాదాలను తగ్గించవచ్చని తెలిపారు. నిర్లక్ష్యపు డ్రైవింగ్, అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం వంటి కారణాల వల్లే ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని చెప్పారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు అధికంగా గురవుతున్నారని, హెల్మెట్ ధరించకపోవడం వల్ల మరణాలు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. రైడర్‌తో పాటు పిలియన్ కూడా ఐ ఎస్ ఐ ప్రమాణిత హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు.దేశవ్యాప్తంగా ప్రతి మూడు నిమిషాలకు ఒకరు రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోతున్నారని ఎస్పీ తెలిపారు. రోడ్డు ప్రమాదాలు కేవలం గణాంకాలు కాదని, ప్రతి ప్రమాదం వెనుక ఒక కుటుంబం బాధ, కన్నీరు దాగి ఉంటుందని అన్నారు. నిర్లక్ష్యం, అసావధానం కారణంగా ఎన్నో కుటుంబాలు నష్టపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ట్రాఫిక్ నియమాలను కఠినంగా అమలు చేస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని ఎస్పీ స్పష్టం చేశారు. మైనర్లు వాహనాలు నడపకూడదని, లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేయడం నేరమని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే తల్లిదండ్రులపై కూడా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కారులో ప్రయాణించే వారు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలని, మద్యం సేవించి డ్రైవింగ్ చేయకూడదని సూచించారు. అలాగే అతివేగం, రాంగ్ సైడ్ డ్రైవింగ్ వంటి ప్రమాదకర అలవాట్లను నివారించాలని తెలిపారు. చివరగా, ప్రమాదాలు విధి కాదని---మన నిర్లక్ష్య ఫలితమేనని స్పష్టం చేస్తూ, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించి తమ కుటుంబాలను రక్షించుకోవాలని ఎస్పీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ డియస్పీ నరేందర్ గౌడ్, సిఐలు వెంకట రాజా గౌడ్, సందీప్ రెడ్డి, ఎస్ఐలు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# జంగారాయిలో ఎస్పీ పరామర్శ

**- 48 గంటల్లో దోపిడీ కేసు ఛేదన**

**బాధితులకు భరోసా ఇచ్చిన ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు,**





మెదక్ జిల్లా బ్యూరో మార్చ్ 31(ప్రజా ప్రతిభ )(వరిగుంతం ఆకుల పెంటయ్య )

మెదక్ జిల్లా లోని జంగారాయి గ్రామంలో వృద్ధ దంపతులను జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, పరామర్శించారు. ఇటీవల జిల్లాలో సంచలనం సృష్టించిన దోపిడీ కేసును పోలీసులు కేవలం 48 గంటల్లోనే ఛేదించారు. కేసు దర్యాప్తు కోసం ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి నిందితుడిని వేగంగా గుర్తించి అరెస్ట్ చేసినట్లు తెలిపారు. నిందితుడి వద్ద నుంచి బంగారాన్ని స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించారు.బాధితులు సావిత్రి, అంజయ్యలను ఎస్పీ పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ ఘటనతో కలిగిన భయాందోళనలను తొలగిస్తూ, పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. నిందితుడికి చట్టపరంగా కఠిన శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. బాధిత కుటుంబానికి న్యాయం జరుగుతుందని భరోసా ఇచ్చారు.ఇదిలా ఉండగా, కేసు ఛేదనలో కీలక పాత్ర పోషించిన పోలీసుల పనితీరుపై జంగరాయి గ్రామ ప్రజలు ప్రశంసలు కురిపించారు. జిల్లా ఎస్పీని శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ ప్రజలు అందించిన సమాచారంతోనే నిందితుడిని త్వరగా గుర్తించి పట్టుకోవడం సాధ్యమైందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా క్లూస్ అందించిన గ్రామస్థులను ఎస్పీ శాలువాలతో సన్మానించారు. ప్రజలు--పోలీసులు సమన్వయంతో పనిచేస్తే నేరాలను సమర్థవంతంగా అరికట్టవచ్చని ఆయన తెలిపారు. ప్రజల సహకారం లేకుండా నేరాల నియంత్రణ సాధ్యం కాదని అన్నారు.అదేవిధంగా గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు అవసరమని ఎస్పీ సూచించారు. సీసీ కెమెరాలు నేరాల నియంత్రణలో కీలక పాత్ర పోషిస్తాయని, ప్రతి గ్రామంలో భద్రతా చర్యలను బలోపేతం చేయాలని చెప్పారు. అనుమానితుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండి పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.ఈ సందర్భంగా ఎస్పీ వెంట తూప్రాన్ డియస్పి నరేందర్ గౌడ్, సిఐ లు వెంకట రాజా గౌడ్, సందీప్ రెడ్డి, ఎసై నారాయణ, సిబ్బంది, గ్రామ ప్రజలు ఉన్నారు.

# ప్రభుత్వ పథకాలను ప్రజలలోకి తీసుకువెళ్లాలి

**ప్రజా ప్రతినిధులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరు కావాలి**

**గ్రామసభలను సమర్థవంతంగా నిర్వహించాలి.**

**జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్.**



మెదక్ జిల్లా బ్యూరో మార్చ్ 31(ప్రజా ప్రతిభ )(వరిగుంతం ఆకుల పెంటయ్య )

99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 2వ తేదీన అన్ని గ్రామ పంచాయతీలలో గ్రామసభలు నిర్వహించేందుకు సమగ్ర ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులను ఆదేశించారు.గ్రామ సభలను సమర్థవంతంగా నిర్వహించి, ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల పురోగతిని, రైతు భరోసా, రైతు బీమా, రైతు రుణమాఫీ, సాయిల్ హెల్త్ కార్డ్, వ్యవసాయ తదితర ప్రభుత్వ పథకాల గురించి, ప్రజలకు వివరించాలని అన్నారు.గ్రామసభల్లో ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారుల వివరాలను పారదర్శకంగా ప్రదర్శించాలని అధికారులకు సూచించారు. గ్రామ సభలు నిర్వహణకు ముందస్తుగానే షెడ్యూల్ తయారు చేసి పంచాయతి కార్యదర్శులకు సమాచారం ఇవ్వాలని స్పష్టం చేశారు. నిర్దేశించిన ప్రాంతంలో గ్రామసభలు నిర్వహణతో పాటు గ్రామంలో ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారుల జాభితా చదివి వినిపించాలని ఆదేశించారు. ప్రతి గ్రామ పంచాయతీలో జరిగే సభకు అగ్రికల్చర్, ఎడ్యుకేషన్, హౌసింగ్, ఇరిగేషన్, విద్యుత్ శాఖ అధికారులు, తహశీల్దార్, ఎంపి డి ఓ లు తప్పనిసరిగా గ్రామ సభలకు హాజరు కావాలని స్పష్టం చేశారు. గ్రామ సభకు వచ్చే ప్రజలకు ఇబ్బంది కలగకుండా టెంట్లు, కుర్చీలు, తాగునీరు ఇతర మౌలిక వసతులను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు.ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు చేసుకునే వారి కోసం గ్రామ సభలో ప్రత్యేకంగా దరఖాస్తుల స్వీకరణ కేంద్రాన్ని ఏర్పాటు చేసి వారి నుంచి దరఖాస్తులను స్వీకరించాలని మంగళ వారం ఒక ప్రకటన తెలిపారు.

# నూతన గృహాలను ప్రారంభించిన ఎమ్మెల్యే...

కొల్చారం, మార్చి31( ప్రజా ప్రతిభ):-



మెదక్ జిల్లా కొల్చారం మండలం తుక్కాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన నూతన గృహప్రవేశాలను మంగళవారం నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి తుక్కపూర్ గ్రామ సర్పంచ్ దొడ్ల ఆంజనేయులు తో కలిసి ఇందిరమ్మ ఇండ్లను రిబ్బన కట్ చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ప్రభుత్వం అందించిన ఐదు లక్షల రూపాయలతో నూతన ఇంటి నిర్మాణం చేపట్టుకున్న లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. సర్పంచ్ ఆంజనేయులతో కలిసి ఆమె ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించారు. నిరుపేదలకు ఇందిరమ్మ ఇంటి ద్వారా నిధులు రావడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొల్చారం మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రాంపల్లి గౌర్యంకర్ గుప్తా, కొల్చారం మండలం సర్పంచుల ఫోరం అధ్యక్షుడు యాబన్నగారి రవితేజ రెడ్డి, యువత విభాగం అధ్యక్షుడు తుంకులపల్లి సంతోష్ రావు, తుక్కాపూర్ ఉపసర్పంచ్ ఆరే రవీందర్, కోనాపూర్ సర్పంచ్ నిర్మల మల్లేశం, సంగాయిపేట సర్పంచ్ పుర్ర కాంతమ్మ ప్రభాకర్, పోతుంశెట్టిపల్లి గౌరీ శంకర్, సోమ నర్సింలు, వరిగుంతం సర్పంచ్ యోహాన్, అప్పాజీపల్లి ధనరాజ్, యువ నాయకులు పోతంశెట్టిపల్లి సురేష్ గౌడ్ , సీనియర్ నాయకుడు చిట్యాల యాదయ్య, తుక్కాపూర్ గ్రామపంచాయతీ వార్డ్ మెంబర్లు, వివిధ గ్రామాల సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు , బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటి పై బిఆర్ఎస్ నేతల విమర్శలను ఖండించిన లింగాల

తిరుమలాయపాలెం మార్చి 31 (ప్రతిభ ప్రతిభ)



తిరుమలాయపాలెం : తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి పై బిఆర్ఎస్ నేతలు అసత్య ఆరోపణలు చేయడం సరైంది కాదని అంబేద్కర్ ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ప్రజాసంఘాల రాష్ట్ర చైర్మన్ లింగాల రవికుమార్ అన్నారు బిఆర్ఎస్ పార్టీ నాయకులు నాడు పొంగులేటిని రాజకీయంగా అడ్డుకోవాలని ఎన్ని కుట్రలు చేసినా ప్రజల ఆశీస్సులతో బిఆర్ఎస్ పార్టీని ఓడించి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడంలో కీలక పాత్ర వహించి రాష్ట్ర అభివృద్ధికి పొంగులేటి ఎంతో కృషి చేస్తున్నారని లింగాల అన్నారు పొంగులేటి నిరంతరం ప్రజా సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తూ పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడుతున్నారని రాష్ట్రంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అత్యంత ప్రజాదరణ కలిగిన నాయకుడిగా పొంగులేటి కి వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేక బిఆర్ఎస్ నేతలు పొంగులేటిపై పసలేని ఆరోపణలు చేస్తున్నారని లింగాల రవికుమార్ అన్నారు పొంగులేటిని రాజకీయంగా ఎదుర్కోలేక రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నారని గృహ నిర్మాణ శాఖామంత్రిగా వేలాది మందికి ఇందిరమ్మ ఇల్లు కట్టిస్తున్నారని పొంగులేటి అంటే జనం జనం అంటే పొంగులేటి అని లింగాల స్పష్టం చేశారు

## సముద్రంలో దొరికే ట్యూనాచేప వైరాలో ప్రత్యక్ష

**కేజీ 600 పలికిన ట్యూన చేప...**

**సందడిగా కొనుగోలు చేసిన వైరా వాసులు...**



వైరా మార్చి 31 ( ప్రజా ప్రతిభ )

సముద్రంలో దొరికే చేప వైరాలో ప్రత్యక్షమై అమెరికాకు సరఫరా చాపలు వెళ్లకపోవడంతో వాటిని వైజాగ్ నుంచి తీసుకొచ్చి ఖమ్మం జిల్లాలో కొనుగోలు చేస్తున్నట్లు తెలియజేశారు టోన యొక్క చేప ధర సుమారు 600 రూపాయలకు అమ్మరు దానిలో ముళ్ళు ఉండకపోవడంతో మత్స్యకార ప్రియులు కొనుగోలు చేశారు

## పలు కార్యక్రమాలకు శంకుస్థాపన

**నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి**



శివ్వంపేట, మార్చి 31 ( ప్రజా ప్రతిభ ) :

శివ్వంపేట మండల పరిధిలోగల పెద్ద గొట్టిముక్కల గ్రామం లో రెండవ వార్డు, ఐదో వార్డులో సిసి రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ కి పనులకు భూమి పూజ చేసిన నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి, గ్రామ సర్పంచ్ యం.నవీన్, ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ధర్మారెడ్డి, ఉప సర్పంచ్ ఆంజనేయులు వార్డు సభ్యులు బేరి సాయి కుమార్, కాలా హరీష్, గుండా లక్ష్మణ్, చేత్రి గణేష్,చాకలి ఎలేందర్,లాలోళ్ల నవీన్, నాయకులు నవీన్ గుప్తా, మాధవ రెడ్డి, మురళి రెడ్డి,మహేష్ గౌడ్, ప్రభాకర్ గౌడ్, గోమారం సర్పంచ్ ఆంజనేయులు, పిలుట్ల సర్పంచ్ బుర్ర మురళి, కమ్మి నగేష్, పిల్లుట్ల గణేష్, కృష్ణ, పోచయ్యగారు ప్రవీణ్, తిరుపతి, అరవింద్ రెడ్డి, అనిల్, శివ, జంగం మల్లేష్, మొక్కల శ్రీనివాస్, పుట్ట లక్ష్మీనారాయణ,తలారి నరేష్, పెంటా రెడ్డి, ఆనంద్, శ్రీనివాస్, శివకుమార్, సుమన్, రమేష్, బింగి కృష్ణ, తిరుపతి రెడ్డి, ఎండి సలీం, కాశీ అనిల్ రెడ్డి, మంగలి అజయ్, కమ్మి లక్ష్మీనారాయణ, గ్రామస్తులు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

## తై బజార్ వేలంపాటను దక్కించుకున్న వంజరి శ్యామ్

**తై బజార్ కు 4 లక్షల 15 వేల రూపాయల ఆదాయం**

శివ్వంపేట, మార్చి 31 ( ప్రజా ప్రతిభ ) :



మెదక్ జిల్లా శివ్వంపేట మండల కేంద్రంలో తై బజార్ నిర్వహణకు గాను స్థానిక గ్రామపంచాయతీ ఆవరణలో బహిరంగ వేలం పాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వేలంపాట కార్యక్రమంలో పాల్గొన్న శివ్వంపేట కు చెందిన వంజరి శ్యామ్, 4 లక్షల 15 వేల రూపాయలకు తై బజార్ను దక్కించుకున్నారు. దీనికి సంబంధించి తై బజార్ హక్కులు వంజరి శ్యామ్, పొందినట్లు పంచాయతీ కార్యదర్శి రమాదేవి, విలేకరులతో మాట్లాడుతూ తెలిపారు. గత సంవత్సరం నిర్వహించిన బజార్ వేలంపాటలో గ్రామపంచాయతీకి మూడు లక్షల 42 వేల రూపాయలు ఆదాయం వచ్చిందన్నారు. ఈసారి గ్రామపంచాయతీకి అదనంగా 78 వేల రూపాయలు అదనంగా ఆదాయం వచ్చినట్లు కార్యదర్శి రమాదేవి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ తిరుపతిరెడ్డి, సర్పంచ్ ఆర్ వెంకటేశ్వర్లు, ఉపసర్పంచ్ ఇసుగారి మల్లేష్, వార్డు సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులపై ఇంత కక్ష సాధింపు..

## - రైతులపై కాంగ్రెస్ ప్రభుత్వం కపట ప్రేమ.....

## - నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి...

కొల్చారం, మార్చి 31(ప్రజాప్రతిభ):-

మెదక్ జిల్లా కొల్చారం మండలం తుక్కాపూర్ గ్రామ పరిసర ప్రాంతాల్లో ఉన్న మంజీర నదిలో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి కూర్చొని సింగూరు నుండి నీరు విడుదల చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆమె విలేకరుల సమావేశం నిర్వహించారు. సింగూర్ నుండి 0.3 నీరు విడుదల చేయకపోతే లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. గత అసెంబ్లీలో ప్రస్తావించిన విషయం తెలిసిందేనని, రోజు నీటి పారుదల శాఖ మంత్రికి కూడా ఐదు సార్లు ఫోన్ చేసినప్పటికీ సరే అని చెప్పి, తప్పించుకుంటున్నారని ఆమె తెలిపారు. ఇప్పటికైనా సింగూర్ నుండి చిన్న ఘనపూర్ ఆనకట్టకు జీరో పాయింట్ త్రీ నీరు విడుదల చేసి పంటలను వరి పంటలను కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని హామీ అన్నారు. సింగూరులో ప్రస్తుతం సింగర్ లో ఏడు 7- 4.5 నీరు ఉన్న కూడా చిన్న ఘనపు రానకట్టకు నీరు వదలక పోవడం ఎంతవరకు సమంజసం అని కాంగ్రెస్ ప్రభుత్వం డిమాండ్ చేశారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రోశయ్య ఉన్నప్పుడు నేను కూడా నీటిపారుదల శాఖ మంత్రిగా ఉన్నాను అని ఆమె తెలిపారు. అప్పట్లో సింగూర్ లో నీటిమట్టం 4 - టీఎంసీల నీళ్లు ఉన్నప్పటికీ కూడా జీరో ఉన్నప్పటికి కూడా 0-2 నీరు అప్పటి ముఖ్యమంత్రి రోశయ్యతో మాట్లాడి ఘనపూర్ ఆనకట్టకు నీరు విడిపించానని ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి విలేకరుల సమక్షంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో కొల్చారం మండల అధ్యక్షులు గౌరీశంకర్ గుప్తా, సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు రవితేజ రెడ్డి, తుక్కాపూర్ సర్పంచ్ దొడ్ల ఆంజనేయులు, తుక్కాపూర్ ఉపసర్పంచ్ ఆరే రవీందర్, యువత విభాగం అధ్యక్షుడు తుంకలపల్లి సంతోష్ రావు, కోనాపూర్ సర్పంచ్ మోత్కు నిర్మల మల్లేశం, సంగారెడ్డి సర్పంచ్ పుర కాంతమ్మ ప్రభాకర్, వరిగుంతం సర్పంచ్ యోహాన్, యువ నాయకులు, టిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు, పోతంశెట్టిపల్లి సురేష్ గౌడ్, సోమ నర్సింలు, పోతంశెట్టిపల్లి గౌరీ శంకర్, సీనియర్ నాయకులు చిట్యాల యాదయ్య, కొల్చారం మండలం బి ఆర్ఎస్ పార్టీ నాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# రాష్ట్ర ప్రభుత్వం చేసేటువంటి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు

## ప్రజలకు తెలియజేసే ప్రజలకు ఈ ప్రభుత్వం అనుసంధానంగా ఉంటూ ప్రజా ప్రభుత్వం పాలనందిస్తుందని ప్రజలకు తెలియ చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు.





మెదక్ జిల్లా బ్యూరో మార్చ్ 31(ప్రజా ప్రతిభ )(వరిగుంతం ఆకుల పెంటయ్య )



మంగళవారం హైదరాబాద్ నుండి చీఫ్ సెక్రటరీ రామ కృష్ణా రావు, వైద్య, పంచాయతి రాజ్, మున్సిపల్, మైనింగ్ కార్యదర్శులతో ఏప్రిల్ 2వ తేదీన ప్రజాపాలన .. ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహించనున్న గ్రామ, వార్డు సభలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం చేపడుతున్న కార్యక్రమాలు తెలియచేయాలని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీకి వచ్చిన నిధులు వివరించి గ్రామాభివృద్ధికి ఉపయోగించుకునే వివరాలను తెలియచేయాలన్నారు. ప్రజాపాల కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని తెలిపారు. సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపడుతున్నామని, క్షేత్రస్థాయిలో ప్రజలకు తెలియచేయాలని తెలిపారు.ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలు ప్రజల వద్దకు తీసుకెళ్లాలని. అలాగే ఇప్పటి వరకు చేసిన కార్యక్రమాలతో పాటు బడ్జెట్ కేటాయించిన ఇన్సూరెన్స్, పాఠశాల విద్యార్థులకు అల్పాహారం, ఇంటర్ విద్యార్థుల కు మధ్యాహ్న భోజనం గురించి గ్రామసభల్లో వివరించాలని తెలిపారు. గ్రామసభలకు విధి విధానాలు జారీ చేశామని ఆ ప్రకారం గ్రామ, వార్డు సభలకు ప్రజా ప్రతినిధుల ను ఆహ్వానించాలని తెలిపారు. గ్రామ సభ ప్రారంభానికి. ముందు రాష్ట్ర గీతం అలపించాలని, తదుపరి సీఎం సందేశం, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రజలకు వినిపించాలని తెలి పారు. రైతు భరోసా, ఉచిత విద్యుత్తు, వ్యవసాయ బోర్లు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, సన్న బియ్యం తదితర పథకాలపై లబ్ధిదారులతో మాట్లాడించాలని తెలిపారు.

### అనంతరం జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ..

జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలలో ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఏప్రిల్ 2 తేదీన గ్రామ, వార్డు సభలు నిర్వహించాలని తెలిపారు.

గ్రామ, వార్డు సభలు నిర్బహణపై ప్రభుత్వం జారీ చేసిన షెడ్యూల్ మరియు స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ ప్రకారం, జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీలో గ్రామ సభలు సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రత్యేక అధికారులను నియమించినట్లు తెలిపారు. గ్రామ సభల ద్వారా ప్రజల సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి కార్యాచరణ ప్రణాళిక రూపొందించడం ప్రధాన ఉద్దేశ్యమని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజల భాగస్వామ్యంతో గ్రామ అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయడం కోసం ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. నియమితులైన ప్రత్యేక అధికారులు తమకు కేటాయించిన గ్రామ పంచాయతీలలో గ్రామ సభలను తప్పనిసరిగా నిర్వహించి, నివేదికలను సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు.జిల్లాలోని ప్రజలందరూ గ్రామ సభలకు హాజరై తమ అభిప్రాయాలు, సమస్యలను వెల్లడించి, గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ కోరారు. ఏప్రిల్ 1వ తేదీ బుధవారం జిపి కార్యదర్శులు, ప్రత్యేక అధికారులు సమావేశం నిర్వహించాలని తెలిపారు. గ్రామ సభల్లో ప్రభుత్వ పథకాలు పొందిన లబ్ధిదారుల జాభితా చదివి పినిపించాలని తెలిపారు. బడ్జెట్ లో ప్రతిపాదించిన నూతన పథకాలు, ఫ్లాగ్ షిప్ కార్యక్రమాలు గురించి ప్రజలకు తెలియ చేయాలన్నారు. ప్రారంభించడానికి ముందు తెలంగాణ రాష్ట్ర గీతాన్ని వినిపించాలి తదుపరి, సీఎం సందేశం, లబ్ధిదారుల సందేశం తదుపరి గ్రామ, వార్డు సభలు సమస్యలు తెలుసుకోవాలని తెలి పారు. ప్రతి వార్డుకు ప్రత్యేక అధికారులను నియమించి వార్డు సభ నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమాలకు ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలని తెలిపారు.ఈ సమావేశంలో కలెక్టర్ నగేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా ప్రక్షాళనకు రాజకీయ పార్టీల సహకారం అవసరం

## జిల్లా ఎన్నికల అధికారి

జయశంకర్ జిల్లా బ్యూరో మార్చి 31 ప్రజా ప్రతిభ న్యూస్:




జిల్లాలో త్వరలో చేపట్టనున్న ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (రాజూవషెఋశ్రీ ×త్వఅంఱజవ =వఱంఱశీఅ) కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ కోరారు.మంగళవారం ఐడీఓసీ కార్యాలయంలో తహశీల్దార్లు మరియు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి బూత్ స్థాయి అధికారి ప్రతి ఇంటిని కనీసం మూడు సార్లు సందర్శించి ఓటర్ల వివరాలను సరిచేయనున్నారని తెలిపారు. ఎన్నికల సంగం ఎస్ ఐ ఆర్ నిర్వహణ తేదీలు ప్రకటించగానే షెడ్యూల్ రాజకీయ పార్టీల ప్రతినిధులకు సమాచారం ఇస్తామని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలని ఆయన తెలిపారు. ముసాయిదా నమూనా తదుపరి ఓటరు జాభితా ప్రకటించి తదుపరి అభ్యంతరాలు తీసుకుంటామని తదుపరి తుది ఓటరు జాబితా ప్రకటిస్తామని తెలిపారు.రాజకీయ పార్టీలు తమ బూత్ స్థాయి ఏజెంట్లను నియమించి, బీఎల్ఓలకు సహకరించడం ద్వారా ఈ ప్రక్రియను సమర్థవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఓటరు జాబితా శుద్ధి ప్రజాస్వామ్య ప్రక్రియలో కీలక భాగమని, అందరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు.జిల్లాలోని అర్హులైన ప్రతి ఒక్కరు తమ పేర్లు ఓటరు జాబితాలో ఉన్నాయో లేదో పరిశీలించుకొని, అవసరమైన సవరణలు చేయించుకోవాలని కూడా ఆయన సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, అన్ని మండలాల తహసీల్దార్లు, రిజిస్టర్డ్ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# ఉద్యోగ విరమణ పొందిన హెడ్ కానిస్టేబుల్‌కు ఆత్మీయ వీడ్కోలు: జిల్లా ఎస్పీ

జయశంకర్ జిల్లా బ్యూరో మార్చి 31 ప్రజా ప్రతిభ న్యూస్:

పోలీస్ శాఖలో గత 36 సంవత్సరాలుగా విశిష్ట సేవలు అందించి, ప్రస్తుతం భూపాలపల్లి హెడ్‌క్వార్టర్స్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తూ ఉద్యోగ విరమణ పొందుతున్న హెడ్ కానిస్టేబుల్ గంట వెంకట్ రెడ్డికి జిల్లా పోలీసు కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్ వెంకట్ రెడ్డి కి పూలమాల వేసి శాలువాతో సన్మానించారు.ఆయన పోలీస్ శాఖలో సుదీర్ఘకాలం నిబద్ధతతో చేసిన సేవలను కొనియాడుతూ, వారి సేవలు శాఖకు ఆదర్శప్రాయమని తెలిపారు.అదేవిధంగా పదవీ విరమణ



అనంతరం కుటుంబ సభ్యులతో ఆనందంగా, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవితం గడపాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అడ్మిన్ ఆర్.ఐ రత్నం, ఎం.టి.ఓ ఆర్.ఐ పూర్ణచందర్, కుటుంబ సభ్యులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# శివ్వంపేటలో భక్తిశ్రద్ధలతో పల్లకి సేవ



శివ్వంపేట, మార్చి 31 ( ప్రజా ప్రతిభ ) :

మెదక్ జిల్లా శివ్వంపేట మండల కేంద్రంలో కొలువైన శ్రీ కోదండరామస్వామి ఉత్సవాలు ప్రతి సంవత్సరం, విధంగానే ఈ సంవత్సరం కూడా వైభవంగా భక్తిశ్రద్ధలతో జరుగుతున్నాయి. శ్రీరామనవమి అనంతరం వారం రోజులపాటు శివ్వంపేట మండల కేంద్రంలో ఉత్సవా లు నిర్వహించడం అందరికీ తెలిసిన విషయమే. ఈ ఉత్సవా ల్లో భాగంగా కోదండరామస్వామి వారికి పూజారులు చందు,ప్రత్యేక పూజలు తో పాటు, అభిషేకాలు కూడా నిర్వహిస్తున్నారు. మంగళవారం నాడు రాత్రి కూడా శివ్వంపేట లోని ప్రధాన వీధుల గుండా కోదండరామ స్వామి వారి పల్లకి సేవ నిర్వహించగా గ్రామస్తులు మంగళహారతులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రాజీపేట వెంకటేశ్వర్లు, ఉపసర్పంచ్ ఇసుగారి మల్లేష్, బాసంపల్లి రామగౌడ్, శోభన్, బొడ్డు బిక్షపతి, ముద్దగళ్ళ రాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

## దళితమిత్ర యువజన సంఘం ఇంచార్జ్ శివగాళ్ల విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఉపాధ్యక్షులు పానుగంటి ప్రవీణ్ ఆర్థిక సహాయం

చేవెళ్ల, మార్చి 31(ప్రజా ప్రతిభ):-



అకాల మరణం పొందిన చిరకాల స్నేహితుని కుటుంబానికి అండగా మేమున్నామంటూ ముందుకువచ్చి మైత్రి అన్న మాటకు సరైన నిర్వచనాన్ని అందించారు సాటి పూర్వ విద్యార్థి మిత్రులు. మానసిక ఒత్తిడితో ఇటీవల అల్లావాడ గ్రామానికి చెందిన శివగాళ్ల యాదయ్య ఆత్మహత్యకు పాల్పడి అకాల మరణం చెందారు. విషయం తెలుసుకున్న 2011-12 పదవ తరగతి బ్యాచ్ మిత్రులు తమవంతుగా మిత్రుని కుటుంబానికి అండగా నిలవాలని సంకల్పించారు. రూ.12,500 సేకరించిన నగదును మంగళవారం మృతుని దశదినకర్మ రోజు మృతుని తల్లి నీలమ్మకు అందజేశారు.ఈ కార్యక్రమంలో దళితమిత్ర యువజన సంఘం గ్రామ ఇంచార్జ్ శివగాళ్ల విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఉపాధ్యక్షులు పానుగంటి ప్రవీణ్ శివగాళ్ల యాదయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అల్లవాడ గ్రామ 5వ వార్డ్ మెంబర్ శివగల్ల సత్యానందం పాల్గొన్నారు.

# గ్రామానికి వచ్చే నిధులతో మన గ్రామాన్ని మరింతఅభివృద్ధి చేస్తా..

## యావపూర్ గ్రామ సర్పంచ్ శివ లీల లక్ష్మణ్..

వికారాబాద్ మార్చి 31 (ప్రజా ప్రతిభ):-



మండల పరిధిలోని యావాపూర్ గ్రామంలో ఎన్ఆర్ఇ జిఎస్ 10 లక్షల నిధులతో గ్రామం లో సిసి రోడ్ల పనులు చేయడం జరుగుతుం దని గ్రామ సర్పంచ్ సాకలి శివలీల లక్ష్మణ్ పేర్కొ న్నారు వారు మాట్లాడుతూ చేవెళ్ల నియోజకవర్గ ఇన్చార్జ్ పామేనా భీమ్ భరత్ కృషితో గ్రామంలో మరిన్ని నిధులు తీసుకువచ్చి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తామని గ్రామ సర్పంచ్ పేర్కొన్నారు అదేవిధంగా గ్రామంలో డ్వాక్రా మహిళ భవనానికి 10 లక్షల నిధులు కేటాయించడం సంతోషకరమని బీమ్ భరత్ కృషితో మరిన్ని నిధులు తీసుకువచ్చి గ్రామంలో వివిధ పనులు చేయడం జరుగుతుందని అన్నారు. గ్రామంలో అండర్ డ్రైనేజ్ కూడా తీసుకువచ్చే విధంగా చర్యలు చేపడతామని గ్రామ సర్పంచ్ అన్నారు ఈ కార్యక్రమంలో. గ్రామ ఉపసర్పంచ్ లక్ష్మీ ప్రవీణ్, వార్డు మెంబర్లు, మరియా సంజీవ్, కుమార్, గ్రామస్తులు. రాములు, అశోక్, మహేందర్, మల్లయ్య, సత్యనారాయణ, అనంతయ్య, నర్సింలు, శివారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కోయగూడెంలో తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం..

## -పంచాయతీలో నూతనంగా రెండు బోర్లు ఏర్పాటు.

## -కోయగూడెం అభివృద్ధి నా లక్ష్యం.

## -సర్పంచ్ లింగ్యా నాయక్.

బయ్యారం, ప్రజా ప్రతిభ ,మార్చి 31.



బయ్యారం మండలంలో కోయగూడెం గ్రామపంచాయతీ ప్రజల తాగునీటి అవసరాలను తీర్చేందుకు సర్పంచ్ లింగ్యా నాయక్ గ్రామంలో నూతనంగా రెండు మంచినీళ్ల బోర్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు.గ్రామంలో కొంతకాలంగా ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి ఇబ్బందులను గుర్తించిన సర్పంచ్ వెంటనే స్పందించి,నీటి సమస్య ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో కొత్త బోర్ల ఏర్పాటకు అధికారులతో మాట్లాడి నూతన బోర్ల నిర్మాణ పనులను వేగవంతం చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ లింగ్యా నాయక్ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు తాగునీరు,రోడ్లు,డ్రైనేజీ,పారిశుద్ధ్యం వంటి ప్రాథమిక సదుపాయాలు అందించడం నా బాధ్యత అని,ప్రజలు ఇబ్బంది పడకుండా ప్రతి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు.గ్రామంలో కొత్తగా ఏర్పాటు చేసిన మంచినీళ్ల బోర్ల వల్ల మహిళలు,వృద్ధులు,రోజువారీగా నీటి కోసం ఇబ్బంది పడుతున్న కుటుంబాలకు ఎంతో ఊరట లభించిందని తెలిపారు.నీటి సమస్య తీర్చడం పట్ల గ్రామ ప్రజలు సర్పంచ్ లింగ్యా నాయక్ ని అభినందించారు. ఈ కార్యక్రమంలో గొంది రాంబాబు, వార్డు మెంబర్లు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నెలవారీ నేర సమీక్షా సమావేశం

# జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్

జయశంకర్ జిల్లా బ్యూరో మార్చి 31 ప్రజా ప్రతిభ న్యూస్





జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్ ఆధ్వర్యంలో నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో అండర్ ఇన్వెస్టిగేషన్‌లో ఉన్న గ్రేవ్, నాన్-గ్రేవ్, ఎస్సీ/ఎస్టీ, మిస్సింగ్ కేసుల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి కేసులో నాణ్యమైన, వేగవంతమైన దర్యాప్తు జరిపి బాధితులకు త్వరితగతిన న్యాయం అందించాలని సూచించారు. అత్యాచార, పోక్సో కేసులను నిర్ణీత గడువుల్లో పూర్తి చేసి నిందితులను కోర్టు ముందు హాజరు పరచాలని ఆదేశించారు. పెండింగ్ కేసుల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని, ఎఫ్ఎస్ఎల్ రిపోర్టులు పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. మిస్సింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. జిల్లాలో విసిబుల్ పోలీసింగ్ అమలు చేస్తూ ప్రతిరోజూ వాహన తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. విధుల్లో అలసత్వం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే, పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితుల సమస్యలను ఓపికగా విని, సమయానుకూలంగా స్పందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి నరేష్ కుమార్, భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు, కాటారం డీఎస్పీ సూర్యనారాయణ, సీఐలు, ఎస్సైలు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కొత్తపేట జిపిలో సేఫ్ విలేజ్

# స్మార్ట్ విలేజ్ లక్ష్యంగా సీసీ కెమెరాలు ఏర్పాటు

-భద్రతే అభివృద్ధికి బలమైన పునాది.

సీసీ కెమెరాల ప్రారంభోత్సవానికి ఎస్పీకీ ఆహ్వానం.

-సర్పంచ్ భూక్యా ప్రవీణ్ నాయక్.

బయ్యారం,ప్రజా ప్రతిభ,మార్చి 31.



ప్రజల భద్రత,గ్రామ అభివృద్ధి,నేర నియంత్రణ దిశగా బయ్యారం మండలం కొత్తపేట జిపి లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ శబరీష్ ని గార్ల బయ్యారం సీఐ రవీందర్,సర్పంచ్ భూక్యా ప్రవీణ్ నాయక్ మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క ఇచ్చి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ప్రవీణ్ నాయక్ ఎస్పీ తో మాట్లాడుతూ గ్రామంలో ప్రజల రక్షణ,శాంతిభద్రతల పరిరక్షణ,అనుమానాస్పద కదలికలపై నిఘా,రాత్రి వేళల్లో భద్రతా వ్యవస్థ బలోపేతం చేయడం కోసం ముఖ్య ప్రదేశాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసిమని, గ్రామాభివృద్ధి కేవలం రోడ్లు, కాలువలు, లైట్లు వరకే పరిమితం కాకుండా, ప్రజల ప్రాణ ఆస్తులకు భద్రత కల్పించడమూ ప్రజాప్రతినిధుల బాధ్యతేనని, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని గ్రామ స్థాయికి తీసుకువచ్చి, సేఫ్ విలేజ్ -- స్మార్ట్ విలేజ్ లక్ష్యంగా ఈ సీసీ కెమెరాల వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ కి వివరించారు.

# ఐఎఫ్ టీయు జిల్లా జనరల్ కౌన్సిల్‌ను జయప్రదం చేయండి

-రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ కే.మదార్.







బయ్యారం,ప్రజా ప్రతిభ,మర్చి 31.

భారత కార్మిక సంఘాల సమాఖ్య మహబూబాబాద్ జిల్లా జనరల్ కౌన్సిల్ కరపత్రాలను మంగళవారం బయ్యారం మండల మాతవైష్ణవి టైల్స్ ఫ్యాక్టరీలో,కాచనపల్లి గ్రామంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇఫ్టు రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఎస్ కే.మదార్ మాట్లాడుతూ కేంద్రంలో వరుసగా మూడవ సారి అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం కార్మికుల హక్కులకు భంగం కలిగించే విధంగా వ్యవహరిస్తూ,కార్మిక చట్టాలను సవరణ చేసిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అధీనంలో ఉన్న 44కార్మిక చట్టాలలో 15కార్మిక చట్టాలను రద్దు చేసి 29 కార్మిక చట్టాలను 4లేబర్ కోడ్ లుగా సవరణ చేసిందని, ఈ నాలుగు లేబర్ కోడ్ ల వలన యావత్ భారత దేశ వ్యాప్తంగా ఉన్న కార్మిక వర్గానికి తీవ్రమైన నష్టం జరుగుతుందని అన్నారు. పూర్తిగా కార్పొరేట్ శక్తులకు, బడావ్యాపారస్తులకు అనుకూలంగా కార్మిక చట్టాలను సవరణ చేసిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఏప్రిల్ 5న బయ్యారంలో జరుగు ఐఎఫ్ టీయు మహబూబాబాద్ జిల్లా జనరల్ కౌన్సిల్ ను జిల్లాలోని అన్ని రంగాల కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇఫ్టు రాష్ట్ర ఉపాధ్యక్షులు కన్మంతరెడ్డి,భాస్కర్ రెడ్డి,సావడి దుర్గాప్రసాద్,ఆదినారాయణ, కోటేష్,పద్మ,రాజు,మనోజ్ బాబు, చంద్,వెంకటేష్,లక్ష్మీపతి,శివ తేజ, అలివేలు తదితరులు పాల్గొన్నారు.

# బయ్యారంలో అధిక ధరలకు అమ్మకాలు...

-ఒక్కో క్వార్టర్ కు 30 నుండి 40 రూపాయలు ఎక్కువ అమ్ముతున్న యాజమాన్యం.

=నెల నెల ఎవరి మామూలు వాళ్లకి ఇచ్చేస్తున్నాట్లు ఆరోపణలు.

-మీరు పట్టిచ్చిన మా సరుకు మాకే వస్తుంది.

-తెల్లవారుజామున అక్రమంగా తరలిస్తున్న మద్యం.

-బెల్ట్ షాపుల నివారణపై సంబంధిత అధికారులు నిర్లక్ష్యం.

-బరితెగించిన బయ్యారం వైన్స్ సిండికేట్ వ్యాపారులు.

-భూక్య రవి నాయక్ సేవాలాల్ సేన రాష్ట్ర ప్రచార కార్యదర్శి..

బయ్యారం,ప్రజా ప్రతిభ,మార్చి 31.

బయ్యారం మండలంలో మద్యం వ్యాపారులు అడ్డూ అదుపూలేని దోపిడీకి పాల్పడుతున్నారని,ఒక్కో క్వార్టర్ పై బీరు సీసాలపై ఎమ్మార్పీ ధర కంటే 20నుండి 30రూపాయలు అదనంగా తీసుకొంటున్నారని,బెల్టు షాపుల్లో దీనిపై మరో 20 రూపాయలు అదనంగా వసూలు చేస్తున్నారని సేవాలాల్ సేన రాష్ట్ర ప్రచార కార్యదర్శి భూక్య రవి నాయక్ ఆరోపించారు. మంగళవారం బయ్యారం మండల కేంద్రంలో సేవాలాల్ సేనా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బెల్టు షాపులను రద్దు చేయాలని విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడా లేనివిధంగా బయ్యారం గార్ల మండలాల్లో మధ్యం వ్యాపారులు సిండికేట్ గా మారి ప్రజలను విచ్చలవిడిగా దోపిడీ చేస్తున్నారన్నారు. బయ్యారం మండలంలో 250 బెల్టు షాపులు నడిపిస్తూ రోజూ తెల్లవారు జామున ఆటోలతో బే ఫికర్ గా మధ్యం సరఫరా చేస్తున్నారని,లైసెన్స్ షాపులోనే ఒక్కో క్వార్టర్ బాటిల్ పై ఎమ్మార్పీ కంటే 25 రూపాయలు అదనంగా తీసుకొంటున్నారని అన్నారు. బెల్ట్ షాపుల నివారణపై నిర్లక్ష్యం వహించిన,మధ్యం వ్యాపారుల ఆక్రమ దోపిడీని అరికట్టకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గుగులోతు నరేష్ నాయక్,భూక్య లక్ష్మా నాయక్,రూప్లా నాయక్,శ్రవణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.




## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన

# మండల పార్టీ నాయకుల



తొర్రూర్, రూరల్, మార్చి 31, (ప్రజా ప్రతిభ):

తొర్రూర్ మండలం మడిపల్లి గ్రామానికి చెందిన అల్లం నర్సింహ (85) అనారోగ్య సమస్యల వల్ల ఇటీవల మరణించారు.. విషయం తెలుసుకున్న తొర్రూర్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మడిపల్లి గ్రామ మాజి ఎంపిటిసి జక్కా మహబూబ్ రెడ్డి, మరియు జక్కా ఇంద్రసేన రెడ్డి 25కేజీల బియ్యం మరియు 3000 రూపాయల నగదుని బాధిత కుటుంబానికి అందజేశారు.. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను ఓదార్చి పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మరియు టిపీసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి సహకారంతో అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు మడిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెన్నం సోమిరెడ్డి, మాజీ సర్పంచ్ రావుల వెంకటరెడ్డి, మాజీ సర్పంచ్ గడిల మమత సాయిలు, మడిపల్లి గ్రామ 2వ వార్డు మెంబర్ మహంకాళ సంపత్, రావుల శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ చర్లపల్లి వెంకటరమణ, మడిపల్లి గ్రామ ప్రధాన కార్యదర్శి వల్లంల వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ రెడ్డి, తొర్రూర్ పట్టణ నాయకులు తూర్పాటి రాంబాబు, తూర్పాటి సాయి ముఖేష్, యాకూబ్, వేర్పుల వెంకన్న,వేర్పుల హరీష్, మస్తాన్, కిన్నెర గురవయ్య, అల్లం రామారావు, పస్తమ్ బిక్షం అబ్బనపురి వెంకట చారి,యర్రం రాజు,నడిగడ్డ మధు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నిర్వహించిన జన్మదిన

# వేడుకలో పాల్గొన్న ప్రముఖులు

ముఖ్య అతిథులుగా పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రెడ్డి



తొర్రూర్, రూరల్, మార్చి 31, (ప్రజా ప్రతిభ):

తొర్రూరు మండలానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త చిదిరాల చంద్రయ్య మనవడు చిరంజీవి శివన్స్ మొదటి జన్మదిన వేడుక హన్మకొండలోని కొడెం కన్వెన్షన్‌లో ఘనంగా నిర్వహించబడింది. ఈ శుభకార్యక్రమానికి పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చిన్నారి చిరంజీవి శివన్స్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి, ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఎదగాలని ఆశీర్వదించారు. కుటుంబ సభ్యులతో ఆత్మీయంగా ముచ్చటిస్తూ, చిన్నారి భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు మరియు ఆహ్వానితులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వేడుక ఆనందోత్సాహాల మధ్య విజయవంతంగా జరిగింది.

## బైక్ ప్రయాణంలో

# కీలక డాక్యుమెంట్లు మాయం

స్థల పత్రాలు పోయినట్లు బాధితుడి విజ్ఞప్తి

పోయిన పత్రాలు దొరికితే సమాచారం ఇవ్వగలరు

డాక్యుమెంట్ల దుర్వినియోగంపై చట్టపరమైన హెచ్చరిక

తొర్రూర్, రూరల్, మార్చి 31, (ప్రజా ప్రతిభ):



మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం చీకటయపాలెం గ్రామానికి చెందిన బోలగాని నరేష్ తన పేరుమీద ఉన్న స్థలాలకు సంబంధించిన అసలు రిజిస్ట్రేషన్ పత్రాలు పోయినట్లు తెలిపారు. ఇటీవల బైక్‌పై ప్రయాణం చేస్తున్న సమయంలో మార్గమధ్యంలో ఈ పత్రాలు జారిపోయి కనబడకుండా పోయాయని పేర్కొన్నారు. పోయిన పత్రాల వివరాలు ఇలా ఉన్నాయి. డాక్యుమెంట్ నం. 9662 (2018), ప్లాట్ నం. 160, సూర్యాపేట ఎస్ఆర్వో పరిధిలోని పిల్లలమర్రి గ్రామానికి సంబంధించినది. అలాగే డాక్యుమెంట్ నం. 6646 (2018), ప్లాట్ నం. 43, మహబూబాబాద్ ఎస్ఆర్వో పరిధిలోని తొర్రూరు గ్రామానికి చెందినది. ఈ పత్రాలు ప్రస్తుతం తన వద్ద లేవని, ఎవరికైనా దొరికినట్లయితే వెంటనే తిరిగి అందజేయాలని నరేష్ విజ్ఞప్తి చేశారు. అలాగే, ఈ పత్రాలను ఎవరైనా దుర్వినియోగం చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. పత్రాల గురించి సమాచారం ఉన్నవారు బోలగాని నరేష్ (మొబైల్: 9087288006)ను సంప్రదించాలని కోరారు.

## కేశిరెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాలలో

# స్వయం పాలన దినోత్సవం



బచ్చన్నపేట, మార్చి 31 (ప్రజా ప్రతిభ):

మండలంలోని కేశిరెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాలలో స్వయం పాలన దినోత్సవాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వెంకట లక్ష్మీ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పాఠశాల నిర్వహణలో భాగస్వాములై ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల పాత్రలను స్వయంగా చేపట్టి బాధ్యతలు నిర్వర్తించారు. విద్యార్థులు తరగతులను నిర్వహించడం, హాజరు నమోదు చేయడం, క్రమశిక్షణ పాటింపజేయడం వంటి కార్యక్రమాల్లో పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ ఆరె రవికుమార్, ఉప సర్పంచ్ చింతల రాజిరెడ్డిలు హాజరయ్యారు. ఈ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఈ కార్యక్రమం ద్వారా పిల్లల్లో నాయకత్వ లక్షణాలు, బాధ్యతాభావం, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని తెలిపారు. స్వయం పాలన దినోత్సవం వంటి కార్యక్రమాలు విద్యార్థులను సమగ్రంగా అభివృద్ధి చేయడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు భైరగోని రాము, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆన్లైన్ ద్వారా ఇసుక కేటాయింపులు కొత్త మార్గదర్శకాలు

మహబూబాబాద్ మార్చి 31 (ప్రజా ప్రతిభ)

రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం ఇసుక సరఫరా పంపిణీలో కొత్త మార్గదర్శకాలు జారీ చేయడం జరిగిందని జిల్లాలో ఇకపై మానువల్ పద్ధతిలో కూపన్లు పంపిణీ చేయడం జరగదని, కొత్త మార్గదర్శకాలు నిబంధనల ప్రకారం ఇక పూర్తిస్థాయిలో ఆన్లైన్ విధానం ద్వారా మాత్రమే ఇసుక సరఫరా కూపన్లు ఇవ్వడం జరుగుతుందని, అదనపు కలెక్టర్ రెవెన్యూ కె. అనిల్ కుమార్, జిల్లా మైనింగ్ అధికారి వెంకటరమణ మంగళవారం సాయంత్రం ఒక ప్రకటనలు తెలిపారు,జిల్లాలోని ప్రజలు ఇసుక అవసరం ఉన్న ప్రతి ఒక్కరూ కొత్త మార్గదర్శకలను పాటించాలని వారు కోరారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా వైద్య శిబిరం

### వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని.

### జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరిష్.





మహబూబాబాద్ మార్చి 31 (ప్రజా ప్రతిభ)

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మహబూబాబాద్ పట్టణంలో వెంకటేశ్వర బజార్ లోని పద్మశాలీ కమ్యూనిటీ హాల్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ పరిధిలో ఏర్పాటు చేసిన స్పెషలిస్ట్ వైద్యుల సేవల శిబిరాన్ని జిల్లా కలెక్టర్ అండ్ మేజిస్ట్రేట్ స్నేహ శబరీష్ సందర్శించారు. ఈ సందర్భంగా శిబిరంలో రోగులకు అందుతున్న వైద్య సేవలపై పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ మౌనికను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మహబూబాబాద్ పట్టణ ప్రజలు అందుబాటులో ఉన్న స్పెషాలిటీ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ప్రభుత్వం ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ రవి రాథోడ్, స్థానిక కార్పొరేటర్ గద్దె నీరాజరాణి, తహసీల్దార్, ప్రోగ్రాం అధికారి సారంగం, డాక్టర్ మౌనిక, డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, ఆరోగ్య విద్యా బోధకులు రాజు, ఆరోగ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మునిసిపాలిటీ అభివృద్ధికి కృషి చేయాలి

## జిల్లా కలెక్టర్ అండ్ మేజిస్ట్రేట్ స్నేహ శబరీష్

మహబూబాబాద్ మార్చి 31( ప్రజా ప్రతిభ)





పట్టణాల అభివృద్ధి కోసం అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని,జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ సూచించారు.మంగళవారం మహబూబాబాద్పట్టణంలోని మునిసిపల్ సమావేశ మందిరంలో నిర్వహించిన మహబూబాబాద్ మున్సిపల్ ప్రత్యేక బడ్జెట్ సమావేశానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ మునిసిపల్ చట్టం-2019 పై ప్రతి ఒక్క వార్డు కౌన్సిలర్లు, అధికారులు అవగాహన ఉండాలని, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం స్థానిక సంస్థల అభివృద్ధికి బడ్జెట్ ప్రణాళికలను సమర్థవంతంగా రూపొందించి అమలుచేయాలని సూచించారు.పట్టణ అభివృద్ధిలో భాగంగా మౌలికసదుపాయాల కల్పన, పారిశుద్ధ్యనిర్వహణ,త్రాగునీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ వంటి అంశాలకుప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు.సమావేశంలో మొదటిసారిగా పాల్గొన్న కౌన్సిల్ సభ్యులను అభినందించారు.ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99.రోజుల కార్యక్రమంను మున్సిపాలిటీలలో సమర్థవంతంగా అమలు చేయాలని కలెక్టర్ సూచించారు.పట్టణం పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని, అందుకు మున్సిపల్ సిబ్బంది కృషి చేయడంతో పాటు ప్రజా ప్రతినిధులు కూడా వార్డుల్లో పర్యటిస్తూ చెత్త తొలగింపు, డ్రైనేజీలను శుభ్రపరచడం, రోడ్ల నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.మునిసిపాలిటీ 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.92 కోట్ల 68 లక్షల 69 వేల ఆదాయం, రూ.92 కోట్ల 66 లక్షల 70 వేల వ్యయంతో బడ్జెట్ ను ఆమోదించారు.ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్, చైర్పర్సన్ జ్యోతి రమేష్, వైస్ చైర్పర్సన్ సూర్ణపు సోమయ్య, వార్డు కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

# మహాలక్ష్మి పథకంతో ఆర్థిక స్వావలంబన

### జిల్లా కలెక్టర్ అండ్ మేజిస్ట్రేట్ స్నేహ శబరీష్

### మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణంతో రాష్ట్రంలో 10 వేల కోట్లు మహిళలు చార్జీలు ఆదా చేసిన సందర్భంగా వేడుకలు.

మహబూబాబాద్ మార్చి 31 (ప్రజా ప్రతిభ)





ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణంతో మహిళల భద్రతకు భరోసా ఇస్తుందని, ఆర్థిక స్వావలంబనకు ఉపయోగ పడుతుందని కలెక్టర్ స్నేహ శబరీష్ తెలిపారు. ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించి రెండేండ్లకు పైగా పూర్తి అయి 290 కోట్ల ప్రయాణాలు మహిళలు చేయగా,రూ.10 వేల కోట్లు ఆదా చేసిన సందర్భంగా జిల్లా కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో ఆర్టీసీ అధికారులు, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మంగళవారం వేడుకలు నిర్వహించగా కలెక్టర్ స్నేహ శబరీష్ ముఖ్య అతిథిగా హాజరై పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్టీసీ బస్సుల సేవలు నిత్యం వినియోగించుకుంటున్న పలువురు మహిళలు తమ అభిప్రాయాలు వెల్లడించారు.కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం పథకాలు అమలు చేస్తుందని వివరించారు.మహిళల ఆర్థిక స్వావలంబనతో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం అన్ని పథకాలు, సంక్షేమ ఫలాలు వారి పేరిట,వారికి ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన రెండో రోజు డిసెంబర్ 9వ తేదీ 2023 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తుందని తెలిపారు.మహిళలు ఉచిత బస్సు ప్రయాణం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఉచిత బస్సు ప్రయాణంతో ప్రైవేట్ ఉద్యోగాలు, ప్రభుత్వ ఉద్యోగాలు చేసే మహిళలు డబ్బులు ఆదా చేసుకొని, వాటిని పిల్లల చదువు, స్వయం ఉపాధి, పొదుపు వైపు మళ్లిస్తున్నారని తెలిపారు.

మహిళల ఆర్థిక ప్రగతికి ఈ పథకం దోహదం చేస్తుందని, బస్సుల్లో మహిళల భద్రతకు భరోసా ఇస్తుందని పేర్కొన్నారు.పలు ప్రభుత్వ పథకాలు మహిళల పేరిట రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు వారి పేరిట ఇస్తున్నామని వివరించారు. ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ చేశామని తెలిపారు. చీరలు మన సంస్కృతికి నిదర్శనమని వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పన, మరమ్మతు పనులు అమ్మ ఆదర్శ పాఠశాల కింద మహిళా సంఘాలకు అందించామని తెలిపారు. స్కూల్ యూనిఫాం వారితో కుట్టించామని పేర్కొన్నారు.సంఘాల్లోని మహిళలకు రుణ బీమా, ప్రమాద బీమా అమలు చేస్తుందని వెల్లడించారు. బ్యాంక్ లింకేజ్ రుణాలు, వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని కలెక్టర్ వివరించారు.మహిళలు ఆకాశమే హద్దుగా ముందుకు వెళ్లాలని పిలుపు నిచ్చారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని, ఆర్థికంగా ఎదగాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ కె.అనిల్ కుమార్, డీఆర్డీఓ మధుసూదనరాజు,మెప్మా అధికారి విజయ, ఆర్టీసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బాలల సదనము, సబ్ జైల్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన

## జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి

మహబూబాబాద్ మార్చి 31 (ప్రజా ప్రతిభ)





మహబూబాబాద్ జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి శాలిని షాకెల్లి మంగళవారం సబ్ జైల్ బాలల సదనము(బాలుర)లను ఆకస్మిక తనిఖీ చేశారు.ముందుగా సబ్ జైలును సందర్శించిన కార్యదర్శి జ్యూడిషల్ నిర్బంధం లో ఉన్నటువంటి మహిళలతో ముఖాముఖి మాట్లాడారు. జైలులో వారికి అందుతున్న ఆహారం, వైద్య సదుపాయాలు మరియు ఇతర మౌలిక వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు.న్యాయవాది లేని వారికి జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ద్వారా ఉచితంగా న్యాయవాదిని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.అనంతరం ప్రభుత్వ బాలల సదనాన్ని సందర్శించి, పిల్లలతో కాసేపు గడిపారు. పిల్లలకు అందిస్తున్న విద్యాబోధన,పౌష్టికాహారం మరియు భద్రతపై ఆరా తీశారు.వంటశాల మ నివాస గదులను పరిశీలించి,పరిశుభ్రత విషయంలో రాజీ పడకూడదని సూచించారు.పిల్లల మానసిక వికాసం కోసం క్రమం తప్పకుండా కౌన్సెలింగ్ నిర్వహించాలని సంబంధిత అధికారులకు తెలిపారు.పిల్లలకు ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, వారి ఉజ్వల భవిష్యత్తుకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

# బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలిగా బండారు కవితా రెడ్డి ఎంపిక

నడిగూడెం, మార్చి 31 (ప్రజాప్రతిభ):

మండల పరిధిలోని బృందావనపురం గ్రామానికి చెందిన బండారు కవితా రెడ్డి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలిగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు, కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేశారు.పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పని చేస్తూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న ఆమె సేవలను గుర్తించిన పార్టీ ఉన్నత నాయకత్వం ఈ బాధ్యతలను అప్పగించినట్లు నాయకులు తెలిపారు.ఈ సందర్భంగా బండారు కవితా రెడ్డి మాట్లాడుతూ, పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా మరింత కృషి చేస్తానని చెప్పారు. కోదాడ నియోజకవర్గం సహా రాష్ట్రవ్యాప్తంగా పార్టీ బలోపేతానికి గ్రామ స్థాయి నుంచి శ్రమిస్తూ, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడానికి కట్టుబడి ఉంటానని తెలిపారు.ఈ సందర్భంగా బిజెపి నడిగూడెం మండల అధ్యక్షులు బండారు వీరబాబు యాదవ్‌తో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆమెకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి ప్రజాసేవలో ముందుండాలని ఆకాంక్షించారు.



# 19వ వార్డు మరియు 12వ వార్డుల్లో
# 100 కె.వి ట్రాన్స్ఫారం ప్రారంభోత్సవం చేసిన
## చైర్మన్ మోదుగాల పావని రమేష్ గౌడ్



**చౌటుప్పల్, మార్చి 31 (ప్రజా ప్రతిభ)**

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డు ప్రజల విద్యుత్ సమస్యల పరిష్కారానికి మున్సిపల్ యంత్రాంగం కీలక అడుగు వేసింది. వార్డుల్లో నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ను మున్సిపల్ చైర్మన్ మోదుగాల పావని రమేష్ గౌడ్ మరియు వార్డు కౌన్సిలర్ పిల్లల మర్రి మధుసూదన్ మంగళవారం ఘనంగా ప్రారంభించారు. ముఖ్యంగా గృహనీలు మరియు విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని కౌన్సిలర్ పిల్లలమర్రి మధుసూదన్ చైర్మన్ దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన అధికారులు యుద్ధ ప్రతిపాదికన నూతన ట్రాన్స్ఫార్మర్ను మంజూరు చేయించి ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వార్డు వార్డు కౌన్సిలర్ పిల్లల మర్రి మధుసూదన్ మాట్లాడుతూ... మున్సిపాలిటీలోని ప్రతి వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం అని 19వ వార్డులో విద్యుత్ సమస్య లేకుండా చేయడమే కాకుండా, రాబోయే రోజుల్లో అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తాం,వాని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, చౌటుప్పల్ మున్సిపల్ అధ్యక్షులు సువి నరసింహా గౌడ్, చౌటుప్పల్ మున్సిపల్ వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్, 12వ వార్డు కౌన్సిలర్ పాక చిరంజీవి, మోదుగాల రమేష్ గౌడ్, ఎస్ కే జానీ బాబు, దీప రాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాబు, శ్రీకాంత్ గౌడ్, విద్యుత్ శాఖ ఏఈ సతీష్ కుమార్, వరకల రాము గౌడ్, ఇప్ప వెంకటేష్, మలిగి మల్లేష్, రవితేజ, తదితర నాయకులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు...

# ఎన్నికల్లో ఇచ్చిన హామీ నెరవేర్చిన
# 19వ వార్డు కౌన్సిలర్ పిల్లల మరి మధుసూదన్
## హర్షం వ్యక్తం చేసిన 19వ వార్డు ప్రజలు
## స్ఫూర్తి రిపోర్టర్ దోర్నాల గజేంద్ర నేత యాదాద్రి భువనగిరి జిల్లా స్టాపర్




**చౌటుప్పల్, మార్చి 31 (ప్రజా ప్రతిభ)**

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపాలిటీ లోని గల ఎన్నిక సమయంలో ఇచ్చిన హామీల ను నెరవేర్చడంలో ప్రజాప్రతిని ముందుండాలని 19వ వార్డు కౌన్సిలర్ పిల్లల మర్రి మధుసూదన్ నిరూపించారు. వార్డుల్లో నెలకొన్న దీర్ఘకాలిక విద్యుత్ సమస్యలను పరిష్కరిస్తామని గత ఎన్నికల్లో ప్రచారంలో ఇచ్చిన మాట మేరకు కట్టమైసమ్మ చెరువు పైన నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్ఫారమును మున్సిపల్ చైర్మన్ మోదుగల పావని రమేష్ గౌడ్ మరియు వార్డ్ కౌన్సిలర్ పిల్లల మర్రి మధుసూదన్ మంగళవారం ప్రారంభించారు. ముఖ్యంగా గృహనీలు కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని కౌన్సిలర్ పిల్లల మరి మధుసూదన్ ఎన్నికలు ఇచ్చిన హామీ మేరకు విద్యుత్ ట్రాన్స్ఫారం సమస్యను చైర్మన్ దృష్టికి తీసుకెళ్లగా, స్పందించిన అధికారు లు నూతన ట్రాన్స్ఫారమును మంజూరు చేయించి ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వార్డ్ కౌన్సిలర్ పిల్లలమర్రి మధుసూదన్ మాట్లాడుతూ.. మున్సిపాలిటీలోని 19వ వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని 19 వార్డులు విద్యుత్ సమస్య లేకుండా చేయడమే కాకుండా, రాబోయే రోజుల్లో అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, చౌటుప్పల్ మున్సిపల్ అధ్యక్షుదు సుర్వి నరసింహా గౌడ్, చౌటుప్పల్ మున్సిపల్ వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్, 12వ వార్డు కౌన్సిలర్ పాక చిరంజీవి, మోదుగాల రమేష్ గౌడ్, ఎస్ కే జానీ బాబు, దీప రాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాబు, శ్రీకాంత్ గౌడ్, విద్యుత్ శాఖ ఏఈ సతీష్ కుమార్, వరకాల రాము గౌడ్, ఇప్ప వెంకటేశం, మలిగే మల్లేష్, రవితేజ తరితర నాయకులు, వాడు ప్రజలు పాల్గొన్నారు.

# ఆదర్శ ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీ తనూజ

**చౌటుప్పల్, మార్చి31(ప్రజా ప్రతిభ)**

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ దండు మల్కాపురం వేల మంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పిన లక్ష్మీ తనూజ ఆదర్శ ప్రధానోపాధ్యాయురాలని చౌటుప్పల్ మండల విద్యాధికారి గురువారావ్ అభినందించారు. చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం జెడ్పి ఉన్నంత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీ తనూజ (ఎఫ్ ఎ సి) ఉద్యోగ విరమణ సందర్భంగా మంగళవారం నిర్వహించిన సన్మాన అభినందన సభలో ఆయన ప్రసంగించారు. ఉపాధ్యాయురాలిగా 43 ఏళ్ల పాటు సేవలు అందించి, వేలమంది విద్యార్థులను తీర్చిదిద్ది, తెలుగు భాష సంరక్షణ కోసం కృషిచేసిన లక్ష్మీ తనూజ ఆదర్శ ప్రాయురాలని కొనియాడారు. పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి అధ్యక్షత వహించారు. ఉపాధ్యాయుల బృందం ఆధ్వర్యంలో సన్మాన పత్రం సమర్పించి ఘనంగా సన్మానించారు. మండలంలోని అన్ని జెడ్పి ఉన్నంత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పి ఆర్ టి యు నాయకులు, లక్ష్మీ తనూజ బంధుమిత్రులు పాల్గొని ఆమెను సన్మానించారు. పాఠశాల విద్యార్థులు తమకు విద్యాబుద్ధులు నేర్పిన ప్రధానోపాధ్యాయురాలని ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు.




# ప్రజలకు పారదర్శక సేవలు అందిస్తా
# మండల నూతన తహసిల్దార్ గుమ్మి రాజశేఖర్ రెడ్డి

**పెన్ పహాడ్, మార్చి 31 (ప్రజా ప్రతిభ):**

మండల ప్రజలకు పారదర్శక సేవలు అందిస్తానని నూతన తహసిల్దార్ గా మంగళవారం బాధ్యతలు చేపట్టిన గుమ్మి రాజశేఖర్ రెడ్డి అన్నారు. నల్లగొండ జిల్లాలో డిప్యూటీ తహసిల్దారుగా సేవలందించిన ఆయన, పదోన్నతిపై హుజూర్‌నగర్ ఆర్డీవో కార్యాలయంలో డీఏవోగా నియమితులై, అక్కడి నుంచి డిప్యూటేషన్‌పై పెన్ పహాడ్‌కు విచ్చేశారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, మండల ప్రజలకు రెవెన్యూ సంబంధిత సేవలను వేగంగా, పారదర్శకంగా అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. అలాగే గ్రామ స్థాయిలో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు గ్రామ పాలన అధికారులతో సమన్వయం చేసుకుని పనిచేస్తానని తెలిపారు. కార్యాలయ సిబ్బంది, గ్రామ పాలన అధికారులు ఆయనను కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు. ఇదిలా ఉండగా, ఇంతకుముందు ఇంచార్జ్ తహసిల్దారుగా విధులు నిర్వహించిన తహసిల్దార్ ధరావత్ లాలు నాయక్ సూర్యాపేట తహసిల్దార్ కార్యాలయానికి డిప్యూటేషన్‌పై బదిలీ అయ్యారు. తన పదవీకాలంలో ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించారని, కార్యాలయానికి సమస్యలతో వచ్చిన ప్రతి పౌరుని సమస్యను పరిష్కరించడంలో ఆయన కృషి చేసినట్లు, సిబ్బందితో స్నేహపూర్వక వాతావరణంలో పనిచేసి మంచి పేరు తెచ్చుకున్నారని పలువురు పేర్కొన్నారు.




## తాటి, ఈత ఉత్పత్తులతో
# నిత్యం స్వయం ఉపాధి పొందవచ్చు
### గీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు






**నడిగూడెం, మార్చి 31 ( ప్రజా ప్రతిభ):**

తాటి, ఈత ఉత్పత్తులతో స్వయం ఉపాధి పొందవచ్చని గీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు తెలిపారు. మంగళవారం బృందావనపురం లో సిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో తాటి మరియు ఈత ఉత్పత్తులపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కేవలం కల్లు, ముంజలే కాకుండా తాటి, ఈత కల్లు నుండి నీర, బెల్లం నిత్యం తయారు చేసుకొని నిత్యం ఆదాయం పొందవచన్నారు. వీటిలో అనేక ఔషధ గుణాలున్నాయన్నారు. తాటి, ఈత బెల్లం, నీరా ను నిత్యం ఆహారం లో భాగంగా తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటామన్నారు. తాటి ముంజల నుండి ఇంకా పలు రకాల ఉత్పత్తులు కూడా తయారు చేసుకోవచన్నారు. ఈ కార్యక్రమం లో ఆ గ్రామ సర్పంచ్ కంభంపాటి సరిత, మాజీ సర్పంచ్ ఆనంతుల ఆంజనేయులు, కాసాని ఉపేందర్, సిరి ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ మొలుగూరి గోపయ్య, పలువురు గీత కార్మికులు పాల్గొన్నారు.ం

# సమాచార హక్కు చట్టంపై అవగాహన సదస్సు
## ఆనందరావు



**మాడుగులపల్లి మార్చ్ 31(ప్రజా ప్రతిభ):**

ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక నల్గొండ జిల్లా ఆధ్వర్యంలో మండల కేంద్రమైన మాడుగులపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం (ఆర్ టి ఐ) పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర బాధ్యులు ఆనందరావు హాజరు అయ్యారు ఈ సందర్భంగా ఆనందరావు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తులు వచ్చినప్పుడు అధికారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. ప్రభుత్వ రికార్డుల్లో ఏ సమాచారం అయితే అందుబాటులో ఉందో, దానిని మాత్రమే దరఖాస్తుదారులకు అందించాలని సూచించారు చట్ట ప్రకారం దరఖాస్తు చేసుకున్న 30 రోజుల్లోపు సమాచారాన్ని తప్పనిసరిగా అందించాలని ఆయన కోరారు పారదర్శకమైన పాలన అందించడంలో ఈ చట్టం కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా బాధ్యులు రామలింగారెడ్డి, ఖమ్మం జిల్లా బాధ్యులు కోహిన వెంకన్న, మాడుగులపల్లి గ్రామ సర్పంచి ఆరూరు నరేష్, ఇటికాల జాన్ రెడ్డి, మేడి రాజశేఖర్, విజయ్, అప్పల మధు, రామచంద్రయ్య, దార మల్ల నాగరాజు మండల కార్యదర్శులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు



**మాడుగులపల్లి మార్చ్ 31(ప్రజా ప్రతిభ):**

మండల పరిధిలోని కుక్కడం గ్రామపంచాయతీ చింతలగూడెంలో గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా పశువైద్యాధికారి జాయింట్ డైరెక్టర్ డాక్టర్ జి వి రమేష్, డాక్టర్ జూలకంటి వెంక రెడ్డి పశువులకు గాలికుంటు టీకాల కార్యక్రమము ను పరిశీలించి పాడిరైతులకు పలు సూచనలు, సలహాలు అందించారు. అదే విధంగా మాడుగులపల్లి మండలంలోని అన్ని గ్రామాల్లో గాలికుంటు టీకాల వివరాలను మండల పశువైద్యాధికారి డాక్టర్ వినయ్ కుమార్ ని అడిగి తెలుసుకుని, మండలం లో గల అన్ని పశువులకు టీకాలు వేయాల్సిందిగా, భారత్ పశుదాన్ పోర్టల్ లో నమోదు చేయాల్సిందిగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వాక్సినేటర్స్ వినోద్, రాకేష్, యశ్వంత్, గోపాలమిత్ర నరేందర్, పాడిరైతులు మొహమ్మద్ బాబా, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ప్రతిభ
తెలంగాణ జిల్లాలు
telanganaDistricts
Praja Pratibha News
బుధవారం
01 ఏప్రిల్ 2026

## మరోసారి దయ హృదయం చాటుకున్న మునుగోడు శాసనసభ్యులు

### కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి




**చౌటుప్పల్, మార్చి 31 (ప్రజా ప్రతిభ)**

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం చిన్న కొండూరు గ్రామానికి చెందిన బొంగు అంజన్ కుమార్ తండ్రి నరసింహ వారి కి గత కొన్ని రోజులుగా అనారోగ్య కారణంగా బాధపడుతున్నారు. ఈ విషయం స్థానిక చిన్న కొండూరు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇట్టి విషయాన్ని మునుగోడు శాసనసభ్యులు రాజగోపాల్ రెడ్డి వారికి తెలియజేశారు. దేవుడు రూపంలో ఉన్న మా స్థానిక శాసనసభ్యులు పేదల పెన్నిధి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వారు వెంటనే స్పందించి ఇంకా మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్ జూబ్లీహిల్స్ అపోలో ఆసుపత్రికి పంపించి డాక్టర్ తో మాట్లాడి ఆపరేషన్ అవసరం పడుతుంది అని చెప్పారు వెంటనే ఆపరేషన్ కు 2,50,000(రెండు లక్షల యాభై వేలు రూపాయలు) పెట్టి ఆపరేషన్ చేయించారు. ఆపరేషన్ విజయవంతం చేసి మాలాంటి ఎన్నో పేద ప్రజల రెండు ప్రాణాలు కాపాడినందుకు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సార్ లక్ష్మీ మేడం దంపతుల వారికి ఆ కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు. మా చిన్న కుంటూ గ్రామ ప్రజలు ఎప్పుడూ మీకు రుణపడి ఉంటాము అని గ్రామస్తులు తెలియజేశారు. ఇట్టి విషయాన్ని చిన్న కొండూరు గ్రామ మాజీ సర్పంచ్ బక్క స్వప్న శ్రీనాథ్ ప్రత్యేకంగా చొరవ తీసుకొని వారితో పాటు సర్పంచ్ తీగుళ్ల చంద్రయ్య, ఉప సర్పంచ్ గడ్డం సత్తయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ నాయకులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఆ కుటుంబ సభ్యులు...

## కొయ్యలగూడెం చేనేత సహకార సంఘం సాధారణ మహాసభ



**చౌటుప్పల్, మార్చి 31 (ప్రజా ప్రతిభ)**

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్ప మండల కేంద్రంలోని కొయ్యలగూడెం చేనేత సహకార సంఘం వారి యొక్క 81వ సాధారణ మహాసభ గడ్డం జయశంకర్ పర్సన్ ఇంచార్జ్ వారి అధ్యక్షతన సమావేశమై 2025బి2026 సంవత్సరం జమ, ఖర్చులు, వ్యాపార, , వ్యయమూలను పరిశీలించి ఆమోదించడమైనది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కైరవకొండ స్వప్న అశోక్ వారు,వనజ,కృష్ణ,జిలపవన్ కుమార్,గుర్రం వెంకటేశ్వర్లు,ఏలే భాస్కర్,పొట్ట బత్తిని ఉపేందర్,రవ్వ సంతోష్,మాచర్ల ఈశ్వరమ్మ,పొట్ట బత్తిని హరే కృష్ణ,గంజి మార్కండేయ తదితరులు పాల్గొన్నారు...

## ఎస్సీ యువత ఉపాధి పథకాలకు దరఖాస్తుల ఆహ్వానం

### వచ్చే నెల ఎనిమిది లోపు దరఖాస్తులు సమర్పించాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష వెల్లడి

**మంథని ప్రతినిధి, మార్చి 31 (ప్రజా ప్రతిభ):**



పెద్దపల్లి జిల్లాలోని నిరుద్యోగ ఎస్సీ యువతీ యువకులకు స్వయం ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన వార్షిక ప్రణాళిక దరఖాస్తులను వచ్చే నెల ఎనిమిది లోపు సమర్పించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. జిల్లాకు 90 శాతం రాయితీతో 100 విద్యుత్ ద్విచక్ర వాహనాలు, 70 శాతం రాయితీతో 71 మూడు చక్రాల వాహనాలు, 15 సోలార్ పంపు సెట్లను సర్కారు కేటాయించిందని తెలిపారు. అభ్యర్థులు 21 నుండి 60 ఏళ్ల లోపు వయసు ఉండి, ఆదాయ పరిమితి గ్రామాల్లో లక్ష 50 వేల రూపాయలు, పట్టణాల్లో 2 లక్షల రూపాయల లోపు ఉండాలని పేర్కొన్నారు. ఆసక్తి గల వారు హెచ్‌టిటిపిఎస్://టిజిఒబిఎమ్ఎమ్ఎస్.సిజిజి.జిఒవి.ఇన్ అనే అంతర్జాల చిరునామాలో వివరాలు నమోదు చేసుకోవాలి. నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.

## " విద్యా సేవలకు వీడ్కోలు ... గడియ గౌరారం ప్రధానోపాధ్యాయురాలు పదవి విరమణ"

**చింతపల్లి మార్చ్ 31:(ప్రజా ప్రతిభ )**

నల్గొండ జిల్లా చింతపల్లి మండలం గడియ గౌరారం లో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు కర్నాటి పద్మ సత్యనారాయణ పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ఉజ్జిని హేమలత నరేందర్ రావు మరియు ఉపసర్పంచ్ ఆదిరాల కృష్ణయ్య ఎంఈఓ నీరుడు ఆంజయ్య ముఖ్య అతిథులుగా హాజరై, ప్రధానోపాధ్యాయుల సేవలను కొనియాడారు.వారు విద్యార్థుల భవిష్యత్తు కోసం చేసిన కృషిని ప్రశంసిస్తూ, వారి సేవలు పాఠశాలకు చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు. భావి భారత భవిష్యత్తు తరగతి గదులోనే నిర్మితం జరుగుతుంది అని ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల ఎంత శ్రద్ధ కనపర్చితే దేశం, గ్రామం అంతా బలంగా గ్రామ భవిష్యత్ ఉంటుంది అని , ఉపాధ్యాయులు నిస్వార్థంగా సేవ చేయడం చాలా సంతోషం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు గ్రామ ప్రజలు పాల్గొని, ప్రధానోపాధ్యాయులకు సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ మానుపాట్టి మమత, తంగేళ్ళ ముత్యాలు జంగయ్య వార్డు మెంబెర్ ఇంచార్జి హెచ్ఎం సుమలత, టీచర్స్ అరుణ జ్యోతి, జ్యోతి మరియు



హై స్కూల్ ఇంచార్జి హెచ్ఎం వెంకటేశం తో పాటు మల్లారెడ్డిపల్లి హెచ్ఎం కొట్లా యాదగిరి, ఉజ్జిని సంతోష్ రావు,తుళ్ళ రమేష్ పాల్గొన్నారు.

## నిరంతర సాధనతోనే మంచి ఫలితాలు సాధించవచ్చు

### డిఎస్పి ప్రసన్నకుమార్

**పెన్ పహడ్, మార్చి 31(ప్రజా ప్రతిభ):**

నిరంతర సాధన తోనే మంచి ఫలితాలు సాధించవచ్చు అని డీఎస్పీ ప్రసన్నకుమార్ అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా పెనపహడ్ పోలీసుల ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కస్తూర్బా పాఠశాలలో విద్యార్థుల కు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ రోడ్డు భద్రతపై ప్రత్యేకంగా అవగాహన కల్పిస్తూ, "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రతా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రస్తుత కాలంలో రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్నాయని, విద్యార్థులు చిన్నప్పటి నుంచే రోడ్డు భద్రతా నియమాలను పాటించడంతో పాటు తమ తల్లిదండ్రులు, పరిసరాల వారికి కూడా అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం రూరల్ సీఐ రాజశేఖర్, స్థానిక ఎస్సై గోపికృష్ణ మాట్లాడుతూ, విద్యార్థులు చదువులో చురుకుగా ఉండి కష్టపడి ఇష్టంతో చదివితేనే భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని అన్నారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, ధైర్యం పెంపొందించడానికి మార్గదర్శక సూచనలు అందించారు. చిన్న స్థాయి నుంచే కష్టపడే అలవాటు చేసుకుంటే పై తరగతుల్లో చదువు సులభతరం అవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## మంత్రి పొన్నంకు వినతి పత్రం అందజేత

- మంత్రి పొన్నంను కలిసిన వొడితల ప్రణవ్.
- నూతన బస్ సర్వీసులకు ఆమోదం తెలపండి.
- ఇప్పటికే పలు బస్ సర్వీసులు ప్రారంభం.
- మంత్రి పొన్నంకు వినతి పత్రం అందజేసిన ప్రణవ్..

**హుజురాబాద్ ప్రతినిధి, మార్చి 31, ప్రజా ప్రతిభ:**

హుజూరాబాద్ నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాలకు నూతన బస్ సర్వీసులకు ఆమోదం తెలపాలని రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రిని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ కోరారు. ఈ మేరకు హైదరాబాద్ లోని మంత్రి నివాసంలో హుజురాబాద్ కాంగ్రెస్ నాయకులతో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. దాంతో పాటు హుజూరాబాద్ డిపో పరిధిలో మౌలిక సదు పాయాల కోసం నిధులు కేటాయించాలని కోరగా, సానుకూలంగా స్పందించిన మంత్రి ఈ అంశాన్నిపరిశీలించి వీలైనంత త్వరలో సర్వీసులను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. కాగా ఇప్పటికే బేతిగల్ టు కరీంనగర్, మర్రిపల్లిగూడెం నుండి హైదరాబాద్, జమ్మికుంట నుండి హైదరాబాద్ డైరెక్ట్ సర్వీసులు ప్రారంభం కాగా ఇంకొన్ని ప్రాంతాలకు కూడా నూతన సర్వీసులు ప్రారంభం అవుతాయని



తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తోట రాజేంద్ర ప్రసాద్, గూడూరి స్వామి రెడ్డి, నేరెళ్ళ మహేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల జయంత్యుత్సవాల నిర్వహణకు జిల్లా సిద్ధం

### ఏప్రిల్ మాసంలో వేడుకలు ఘనంగా నిర్వహించాలి

### అదనపు కలెక్టర్ డి వేణు అధికారులకు ఆదేశం

**మంథని ప్రతినిధి, మార్చి 31 (ప్రజా ప్రతిభ):**

తెలంగాణ సర్కారు ఆదేశాల మేరకు ఏప్రిల్ నెలలో వచ్చే మహనీయుల జయంతి వేడుకలను జిల్లా వ్యాప్తంగా అంగరంగ వైభవంగా జరపాలని అదనపు కలెక్టర్ డి వేణు చెప్పారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని తన ఛాంబర్‌లో ఈ వేడుకల ఏర్పాట్లపై ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఏప్రిల్ 5న బాబు జగ్జీవన్ రామ్, ఏప్రిల్ 14న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి ఉత్సవాలను సర్కారు తరపున అధికారికంగా నిర్వహిస్తామని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. మహనీయుల జీవిత విశేషాలను, వారు సమాజానికి చేసిన గొప్ప పనులను నేటి తరానికి తెలిసేలా భారీగా ప్రచారం చేయాలని అధికారులను కోరారు. ముఖ్యమైన కూడళ్లలో విగ్రహాలను అందంగా ముస్తాబు చేయడంతో పాటు గోడ పత్రికలు, కరపత్రాల ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమాల రూపకల్పనలో కుల సంఘాల నాయకులు, మేధావుల సలహాలను కూడా



తీసుకోవాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి మండల రవీందర్, వివిధ దళిత సంఘాల ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా పంచాయతీ అధికారికి ఘన వీడ్కోలు

### సాయి గార్డెన్స్‌లో వీర బుచయ్య పదవీ విరమణ వేడుక

### ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**మంథని ప్రతినిధి, మార్చి 31 (ప్రజా ప్రతిభ):**

ముప్పై ఐదు ఏళ్ల పాటు నిరంతరాయంగా ప్రజా సేవలో కొనసాగి పదవీ విరమణ పొందుతున్న జిల్లా పంచాయతీ అధికారి వీర బుచయ్య సేవలు వెలకట్టలేనివని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కొనియాడారు. మంగళవారం పెద్దపల్లి జిల్లా కేంద్రం సమీపంలోని రంగంపల్లి సాయి గార్డెన్స్‌లో నిర్వహించిన వీడ్కోలు సభలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. జిల్లాలో ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికలను విజయవంతం చేయడంలో పంచాయతీ అధికారి ఎంతో కీలక పాత్ర పోషించారని కలెక్టర్ గుర్తు చేశారు. తనకు కేటాయించిన బాధ్యతలను ఎప్పటికప్పుడు సమర్థవంతంగా పూర్తి చేస్తూ ఆదర్శంగా నిలిచారని ప్రశంసించారు. పదవీ విరమణ తర్వాత కూడా ప్రభుత్వం కోరినప్పుడు తన అనుభవంతో తగిన సూచనలు, సలహాలు అందించాలని కలెక్టర్ కోరారు. అనంతరం వీర బుచయ్యను కలెక్టర్ ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. శేష జీవితం ప్రశాంతంగా, ఆరోగ్యవంతంగా గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది మరియు ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి సీఐడీ నోటీసులు

**జనవరి 29వ తేదీన సమ్మక్క సారక్క జాతర వద్ద జరిగిన గొడవ.**

**కరీంనగర్ కమిషనర్ పట్ల వివాదాస్పద వ్యాఖ్యలు..కేసు నమోదు చేసిన పోలీసులు.**

**హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నిను ఏ తప్పు చేయలేదు.**





GOVERNMENT OF TELANGANA
CRIME INVESTIGATION DEPARTMENT
Office of the
Deputy Superintendent of Police,
SCU/EOW, CID, TG, Hyderabad.
Date: 31-03-2026.

NOTICE UNDER SECTION 35(3) OF BNSS, 2023

In exercise of the powers conferred under Section 35(3) of the Bharatiya Nagarik Suraksha Sanhita, 2023, you are hereby informed that during the course of investigation in Crime No. 30/2026 registered at Huzurabad Police Station for the offences punishable under Sections 189(3), 126(2), 132, 299, 196, 351(2) r/w 190 of the Bharatiya Nyaya Sanhita, the investigation of the said case has been entrusted to the undersigned Investigating Officer of SCU/EOW, CID, Telangana, Hyderabad.

During the course of investigation, it has been revealed that on 29-01-2026 at K.C. Camp Chowrasta, Huzurabad, while police officials were performing bandobust duties in connection with Sammakka-Saralamma Jathara arrangements, you along with your supporters allegedly formed an unlawful assembly, sat on the road and obstructed the free flow of traffic, thereby causing inconvenience to the general public and wrongfully restraining vehicles and pedestrians. It is further revealed that the said acts obstructed police officials in the lawful discharge of their duties.

Further, during the said incident, you allegedly made derogatory, abusive, and objectionable comments against the Commissioner of Police, Karimnagar and other police officials, and also threatened the police officials, with an apparent intent to provoke breach of peace, incite public disorder, and lower the authority and dignity of public servants. The said acts were recorded in video footage and subsequently circulated on social media platforms.

In view of the above, there are reasonable grounds to believe that your presence is necessary for the purpose of examination, questioning, and clarification of material facts connected with the investigation of the above case.

Therefore, you are hereby directed to appear before the undersigned Investigating Officer at the Office of GOW, CID, Telangana, Lakdikapul, Hyderabad on or before 04-04-2026 at 11.30 hours and cooperate with the investigation.

You shall bring along proof of identity, proof of residence, and any documents/material relevant to the investigation.

Conditions:

a) You shall cooperate with the investigation and appear before the Investigating Officer whenever required.

b) You shall not commit any offence while this notice remains in force.

c) You shall not tamper with any evidence related to the case.

d) You shall not directly or indirectly make any inducement, threat, or promise to any person acquainted with the facts of the case so as to dissuade him from disclosing such facts to the Court or to any police officer.

e) You shall truthfully disclose all facts within your knowledge relevant to the investigation.

f) You shall produce any documents, records, electronic devices, or other material required for the purpose of investigation as and when called upon to do so.

g) You furnish the names, addresses, contact numbers, and other details of all associate accused persons or individuals connected with the offence, and explain their role and involvement in the incident as required by the Investigating Officer.

h) You shall appear before the Court as and when required or directed.

Please take notice that failure to comply with this notice without lawful excuse shall render you liable for appropriate legal action in accordance with law.

Investigating Officer
(N. Ch. Rangaswamy)
Deputy Superintendent of Police,
SCU / EOW, CID, Telangana.
Deputy Superintendent of Police
CID, EOW, Telangana, Hyderabad.

To:
Sri Paadi Koushik Reddy S/o Somath Reddy, age: 41 years, Caste: Reddy, MLA of Huzurabad Constituency, Karimnagar District, Telangana, R/o Villa No.61, Kalla Luxuria, Kondapur, Hyderabad. Ph No: 9949219999.

హుజురాబాద్ ప్రతినిధి, మార్చి 31, ప్రజా ప్రతిభ:
జనవరి 29వ తేదీన సమ్మక్క సారక్క జాతర వద్ద జరిగిన గొడవలో, కరీంనగర్ కమిషనర్ పట్ల వివాదాస్పద వ్యాఖ్యలు చేశాడని కేసు నమోదు చేసిన పోలీసులు. ఈ కేసును సీఐడీకి అప్పగించడంతో, ఏప్రిల్ 4వ తేదీన హైదరాబాద్ నగరంలో ఉన్న సీఐడీ కార్యాలయంలో విచారణకు హాజరు కావాలని నోటీసులు జారీ చేసిన అధికారులు.ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి.. నిను ఏ తప్పు చేయలేదు.హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ..నిను ఏ తప్పు చేయకపోయినా నామీద ఏదో ఒక విధంగా ఇబ్బంది పెట్టాలనే ఉద్దేశంతో నాకు, నా కుటుంబానికి, మా బిఆర్ఎస్ కుటుంబసభ్యులకు సిఐడి నోటీసులు ఇవ్వడం ఎంతో బాధ కలిగించింది అని అన్నారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాననే కారణంతో నా కుటుంబ సభ్యులను, మా బిఆర్ఎస్ కుటుంబ సభ్యుల ను ఇలా బెదిరింపులకు గురి చేయడం తగునా.? మీరు రాజకీయాలు నాపై చేయండి, కానీ నా కుటుంబాన్ని, మా బిఆర్ఎస్ కుటుంబ సభ్యులను ఇబ్బంది పెట్టడం ఎంతవరకు న్యాయం?రేవంత్ రెడ్డి నన్ను లక్ష్యంగా చేసుకోండి, నాపై కేసులు పెట్టండి, నాకు నోటీసులు ఇవ్వండి, కానీ నా కుటుంబాన్ని, నా బిఆర్ఎస్ కుటుంబ సభ్యులను ఇబ్బంది పెట్టడం మాత్రం బాధాకరంగా ఉంది. అయినా సరే నన్ను ఎన్ని ఇబ్బందులు పెట్టినా, ఎన్ని నోటీసులు ఇచ్చినా నేను వెనక్కి తగ్గేదే లేదు? మీరు ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చేవరకు ప్రజల తరఫున మిమ్మల్ని ప్రశ్నిస్తూనే ఉంటాను, నిలదీస్తూనే ఉంటాను. ఇది నా వ్యక్తిగత పోరాటం కాదు? ప్రజల కోసం చేసే బాధ్యత, ప్రశ్నించే గొంతును అణచలేరు?ప్రజల కోసం నా పోరాటం కొనసాగుతూనే ఉంటుంది.

# గ్రామ సర్పంచ్ ఏకపక్ష నిర్ణయాలపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు

**ఫిర్యాదు చేస్తే నాపై అసత్య ఆరోపణలు చేస్తారా.?**

**ఇందిరమ్మ ఇళ్లలో డబ్బులు తీసుకున్నట్లు నిరూపిస్తే ఎలాంటి చర్యకైనా నిను సిద్ధం.**

**కమిషనర్ కు ఫిర్యాదు చేశాగా నాపై కక్ష పెంచుకున్న సర్పంచ్ కందికట్ల మధుసూదన్.**

**నకిలీ లెటర్ ప్యాడ్ తో పార్టీకి చెడ్డ పేరు చేస్తున్నానని నాపై ఆరోపణలు చేస్తున్న సర్పంచ్.**

**కాంగ్రెస్ పార్టీ ఫిషర్ మెన్ రాష్ట్ర కార్యదర్శి పింగిలి రాకేష్.**






హుజురాబాద్ ప్రతినిధి, మార్చ్ 31, ప్రజా ప్రతిభ:
జమ్మికుంట మండలం కోరపల్లి గ్రామంలోని శివాలయానికి సంబంధించిన ఆలయ కమిటీ ఏర్పాటు పై నేను దేవదాయ శాఖ కమిషనర్ కు ఫిర్యాదు చేశాగా నాపై కక్ష పెంచుకున్న సర్పంచ్ కందికట్ల మధుసూదన్ నేను ఏదో తప్పు చేసినట్లు చిత్రీకరించే ప్రయత్నం చేయడం హాస్యాస్పదంగా ఉందని కాంగ్రెస్ పార్టీ ఫిషర్ మెన్ రాష్ట్ర కార్యదర్శి పింగిలి రాకేష్ అన్నారు. మంగళవారం రోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ..నేను నకిలీ లెటర్ ప్యాడ్ తో పార్టీకి చెడ్డ పేరు చేస్తున్నానని నాపై ఆరోపణలు చేస్తున్న సర్పంచ్ కందికట్ల మధుసూదన్ ఇట్టి విషయాన్ని మా పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్తే సరిపోతుంది కదా పార్టీ నిజా నిజాలు తెలిసే అవకాశం ఉంటుంది కదా అని అన్నారు. పూర్తిగా పార్టీకి చెందిన విషయాన్ని తన అవినీతి అక్రమాలనుబయటపెడతాననే భయంతో ఇలా నన్ను ఇబ్బందులు పెట్టాలని చూడడం ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నానని అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయిస్తానని పేద ప్రజల నుండి భారీగా నగదు వసూలు చేస్తూ అవినీతికి పాల్పడుతున్నట్లు అసత్య ఆరోపణ చేస్తున్న గ్రామ సర్పంచి కందికట్ల మధుసూదన్ వాస్తవాలను తెలుసుకొని మాట్లాడాలని అన్నారు. ఇందిరమ్మకమిటీలో సభ్యుడి నైనా నేను లబ్ధిదారుల వద్ద డబ్బులు తీసుకున్నట్లు నిరూపిస్తే గ్రామస్తులు తీసుకునే ఎలాంటి చర్యల కైనా సిద్ధంగా ఉన్నానని అన్నారు. అధికారులు గ్రామానికి విచారణ కోసం వచ్చిన సమయంలో నేను ఎంపీడీవో అనుమతితోనే మంత్రి పొన్నం ప్రభాకర్ దగ్గరికి వెళ్లడం జరిగిందని అది కూడా ఇందిరమ్మ లబ్ధిదారులకు రావలసిన బకాయిల గురించి మాట్లాడేందుకు అనిఅన్నారు. అధికారులు వచ్చిన సమయం లో నేను భయపడి పారారయ్యానని నామీద బురదజల్లే ప్రయత్నం చేస్తున్న సర్పంచ్ కందికట్ల మధుసూదన్, వాస్తవాలను తెలుసుకొని మాట్లాడాలని సర్పంచ్ చరిత్ర నా చరిత్రగ్రామ ప్రజలకు తెలుసు అని అన్నారు. సర్పంచి ఎన్నికల సమయంలో ఎవరిని ఏ విధంగా ప్రలోభాలకు గురి చేసి సర్పంచ్ గా ఎన్నికయ్యారు అనే విషయంగ్రామస్తులందరికీ తెలిసిందేనని అన్నారు. గ్రామస్తుల సమక్షంలో నేను తడి బట్టలతో శివాలయంలో తప్పు చేయలేదని నిరూపించుకోవడానికి ప్రమాణం చేయడానికి సైతం సిద్ధంగా ఉన్నానని నీవు కూడా గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తాను ఎలాంటి అవినీతి అక్రమాలకు పాల్పడనని తడి బట్టలతో శివాలయంలో ప్రమాణం చేయడానికి సిద్ధంగా ఉన్నావా అని సవాలు విసిరారు.

# మహాలక్ష్మి పథకంతో మహిళ ఆర్థిక ప్రగతి: మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు

**తిప్పాపూర్ బస్టాండ్ లో 10వేల కోట్ల ఆదా.. మహిళ ప్రయాణికులకు సత్కారం..**

**దక్షిణ కాశి నుండి పుణ్యక్షేత్రాలకు బస్సు సౌకర్యాల ఏర్పాటు..**

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్..**

వేములవాడ ,ప్రతినిధి మార్చ్ 31 (ప్రజా ప్రతిభ):
రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణం లోని తిప్పాపూర్ బస్టాండ్ వద్ద మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా మహిళలు రూ. 10వేల కోట్ల ప్రయాణ చార్జీలు ఆదా చేసిన సందర్భంగా మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి






మునిసిపల్ చైర్మన్ పుల్కం రాజు ముఖ్య అతిథిగా హాజరై మహిళ ప్రయాణికులకు ఉచిత టికెట్లు అందజేసి వారిని సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన వేములవాడ నుండి ఇతర ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలకు వెళ్లే భక్తుల సౌకర్యార్థం ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరవతో బస్సు సౌకర్యాలను ఏర్పాటు చేశారని కొనియాడారు. నియోజకవర్గంలో మహిళ సంఘాల ఆర్థిక ఎదుగుదల కోసం ఆది శ్రీనివాస్ నాయకత్వంలో ఆరు బస్సులను ఏర్పాటు చేశామని వివరించారు. ఉచిత బస్సు ప్రయాణం వల్ల ఆదా అవుతున్న నగదును మహిళలు తమ పిల్లల చదువులకు కుటుంబ అవసరాలకు వాడుకుంటూ ఆర్థిక స్వాలంబన సాధిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరాల శేఖర్ డిపో మేనేజర్ శ్రీనివాస్ పట్టణ కౌన్సిలర్లు, ఆర్టీసీ అధికారులు మరియు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కిష్టంపేట్ గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం




రాయికల్,మార్చి 31 (ప్రజా ప్రతిభ)
రాయికల్ మండలం కిష్టం పేట్ గ్రామంలో పౌర హక్కుల దినోత్సవంను రెవెన్యూ అధికారులు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కులం పేరుతో వ్యక్తులను తక్కువ చేసి చూడడం వివక్ష చూపడం తిట్టడం కొట్టడం లాంటివి నేరంగా పరిగణించబడుతుంది అని అందరూ కలిసిమెలిసి జీవించాలని అన్నారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాల గూర్చి వివరించి వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం కిష్టం పేట గ్రామంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం ప్రెసిడెంట్ మరంపల్లి రవి, ఏనుగంటి ప్రవీణ్ గ్రామ సర్పంచ్ ఆకుల అంజ గౌడ్ , మాజీ సర్పంచ్ తంగెళ్ల రమేష్,మండల మండలం రెవెన్యూ ఇన్స్ పెక్టర్ దేవదాస్ ,నరేష్ కుమార్ మండలం ఆఫీసర్ జీపీ ఓ అంజలి తదితరులు పాల్గొన్నారు.

# ఆకాల గాలి వానతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**- జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్.**





రాయికల్, మార్చి 31 (ప్రజా ప్రతిభ)
రాయికల్ మండలం కిష్టంపేట గ్రామంలో నిన్న కురిసిన వర్షాలకు నష్టపోయిన మామిడి మరియు వరి పంట పొలాలను బి ఆర్ యస్ నాయకులు మరియు రైతులతో కలిసి పరిశీలించి నష్టపోయిన రైతులకు ధైర్యం చెప్పిన జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు మోసపూరిత హామీలోకి అధికారంలోకి వచ్చిందని దానికి తోడుగా ప్రకృతి కూడా రైతులపై కన్నెర్ర చేసిందని అన్నారు. అధికారులు వెంటనే పంట నష్టాన్ని అంచనా వేసి కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టో ప్రకారం పంట నష్టపరిహారాన్ని అందజేయాలని రైతుల పక్షాన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాయికల్ మండల అధ్యక్షుడు బర్కాం మల్లేష్ రూరల్ మండల అధ్యక్షుడు అయిల్నేని ఆనంద్ రావు గ్రామ శాఖ అధ్యక్షులు చిలక శ్రీనివాస్ మండల మైనార్టీ అధ్యక్షులు ఉప సర్పంచ్ ఎండి చాంద్ పాషా గ్రామ శాఖ ఉపాధ్యక్షులు ఆడేపు హరికృష్ణ వెల్దుర్తి మాజీ సర్పంచ్ బుర్ర ప్రవీణ్ గౌడ్ నాయకులు కోలా రాజకుమార్ బొంతల ఆదిరెడ్డి బుర్ల రాజు సామంతుల మల్లయ్య మారంపల్లి గంగారం కట్ట సురేష్ జోగిన్ పెల్లి సత్తయ్య రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాల నివారణకు సూచిక బోర్డుల ఏర్పాటు

## సంకెపల్లి స్టేజి.

**పాల్గొన్న ట్రాఫిక్ ఎస్ఐ రాజు, స్థానిక సర్పంచ్ రెడ్డవేని పర్శ రాములు..**



వేములవాడ ,ప్రతినిధి మార్చ్ 31 (ప్రజా ప్రతిభ):
రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ అర్బన్ గ్రామీణ మండలంలోని సంకెపల్లి స్టేజి వద్ద తరచూ జరుగుతున్న ప్రమాదాలను అరికట్టేందుకు, మంగళవారం ట్రాఫిక్ పోలీసులు గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. వేములవాడ ట్రాఫిక్ ఎస్ఐ రాజు ,సర్పంచ్ రెడ్డవేని పరుశరాములు వీటిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ వాహనదారులు వేగ నియంత్రణ పాటించి ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్జి-2 ఏరియా సిఈఆర్ క్లబ్‌లో క్వార్టర్స్ కౌన్సిలింగ్




**రామగుండం మార్చి 31 (ప్రజా ప్రతిభ)**

ఆర్జి-2 వ ఏరియాలోని ఉద్యోగుల సంక్షేమంలో భాగంగా యాజమాన్యం నిర్వహించే క్వార్టర్స్ కౌన్సిలింగ్ పూర్తి పారదర్శకంగా నిర్వహించి సీనియార్టీ ప్రకారం క్వార్టర్లు కేటాయించడం జరుగుతుందని అధికార ప్రతినిధి అరవింద రావు (ఏజియం పర్సనల్) అన్నారు.మంగళవారం ఆర్జి-2 పరిధిలోని సి ఈ ఆర్ క్లబ్ లో నిర్వహించిన క్వార్టర్స్ కౌన్సిలింగ్ లో 464 క్వార్టర్స్ కు గాను 192 మంది దరఖాస్తు చేసుకొని 77 మంది ఉద్యోగులు హాజరైనారు ఇందులో 41 మంది క్వార్టర్స్ తీసుకోగా అధికారులు సీనియర్టీ ప్రకారం క్వార్టర్ లను కెటాయించి అలాట్మెంట్ ఆర్డర్లను అందజేశారు. ఈ కౌన్సిలింగ్ లో అధికార ప్రతినిధి అరవింద్ రావు (ఏజియం పర్సనల్ ) ఏరియా సేఫ్టీ ఆఫీసర్ సంతోష్ కుమార్, డివైపియం వేణుగోపాల్, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షరీఫ్ మహ్మద్, సంక్షేమాధికారి నరేష్, సివిల్ ఈ ఈ లిఖిత్, జూనియర్ ఇన్ స్పెక్టర్ కలవేని రాజమౌళి,పర్సనల్ డిపార్ట్మెంట్ సీనియర్ అసిస్టెంట్స్ శ్రీనివాస్, శ్రీలేఖ,స్పోర్ట్స్ సూపర్ వైజర్ నరెందర్ రెడ్డి, సేవాసమితి కో-ఆర్డినేటర్ గౌర్రె అనూష, క్వార్టర్ సెక్షన్ గార్డ్ ఓరం సురేష్, ఇంటలిజెన్స్ గార్డ్ మహబూబ్ అలి తదితరులు పాల్గోన్నారు.

# భీమేశ్వర స్వామి వారి హుండీ ఆదాయాన్ని వెల్లడించిన ఆలయ అధికారులు

**వేములవాడ భీమేశ్వర ఆలయానికి పెద్ద ఎత్తున కానుకలు 18 రోజుల్లో రూ. 93.52 లక్షల ఆదాయం..**

**ఆలయ ఈవో రమాదేవి పర్యవేక్షణలో భీమన్న హుండీ లెక్కింపు 60 గ్రాముల బంగారం,2.9 కిలోల వెండి జమ..**




**వేములవాడ, ప్రతినిధి మార్చ్ 31 (ప్రజా ప్రతిభ):**

రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి వారి హుండీ ఆదాయాన్ని అధికారులు వెల్లడించారు. గత 18 రోజులకు గాను భక్తులు సమర్పించిన కానుకలను లెక్కించగా మొత్తం రూ. 93, 52, 748 నగదు ఆదాయం వచ్చినట్లు తెలిపారు. నగదుతో పాటు 60 గ్రాముల 100 మిల్లి గ్రాముల మిశ్రమ బంగారం, 2 కిలోల 900 గ్రాముల మిశ్రమ వెండి భక్తులు మొక్కుల రూపంలో చెల్లించుకున్నారు. ఆలయ ఈవో రమాదేవి, కరీంనగర్ ఏసి ఆఫీస్ ప్రతినిధి రాజమౌళి పర్యవేక్షణలో ఈ లెక్కింపు కార్యక్రమం అత్యంత పారదర్శకంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ సహాయ కార్య నిర్వహణ అధికారులు సిబ్బంది పోలీస్ శాఖ వారు మరియు శివరామకృష్ణ భజన మండలి సేవ సమితి సభ్యులు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్జి-2 ఏరియా చరిత్రలో మొదటిసారిగా 98.70 లక్షల టన్నుల బొగ్గు రవాణా రికార్డ్

## ఆర్జి-2 ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య




**రామగుండం మార్చి 31 (ప్రజా ప్రతిభ)**

ఆర్జి-2 ఏరియా కోల్ డిస్పాచ్ లో రికార్డ్ బ్రేక్ చేసిందని జనరల్ మేనెజర్ బండి వెంకటయ్య హర్షం వ్యక్తం చేశారు ఆర్జి-2 ఏరియా చరిత్ర లోనే మొదటిసారిగా 98.70 లక్షల టన్నుల రవాణా లక్ష్యాన్ని అధిగమించి ఈ ఆర్థిక సంవత్సరం ముగియడానికి ఒక రోజు ముందే అనగా తేది 30-03-2026 నాటికి 98.89 లక్షల టన్నుల బొగ్గు రవాణా జరిగిందని ఇది ఆర్జి-2 ఏరియా ప్రారంభమైన నుండి ఇదే ప్రథమమని పేర్కొన్నారు. ఈ రికార్డు నెల కొల్పడంలో అహర్నిశలు శ్రమించి భాగస్వాములైన అధికారులను,సూపర్వైజర్లను,ఉద్యోగులను, యూనియన్ ప్రతినిధులను అభినందనందించడంతో పాటు శుభాకాంక్షలు తెలియజేశారు ఇదే స్పూర్తితో కంపెనీ పురోభివృద్ధిలో ఆర్ జి టు ఏరియా ప్రధాన భూమిక పోషించడానికి కృషి చేయాలని కోరినట్లు అధికార ప్రతినిధి అరవిందరావు (ఏజిఎం పర్సనల్) ఒక ప్రకటనలో తెలియజేశారు

# గాలి వాన బీభత్సం - తీవ్ర నష్టం



**ఆకాల గాలి వానతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి.**

**గాలివాన గాలివానకు మొక్కజొన్న చేతికొచ్చిన పంట చేతికి అందకుండా పోయింది. గాలివాన ఉధృతికి పంటలు నేలమట్టం కావడంతో పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేదు.వారం పది రోజుల్లో కోతలకు సిద్ధంగా ఉన్న పంటలు గాలివానకు నేలమట్టమయ్యాయి.ప్రభుత్వం నష్టపోయిన రైతులను ఆదుకోవాలి.**

**రాయికల్, మార్చి 31 (ప్రజా ప్రతిభ )**



లక్కడి శ్రీనివాస్ రెడ్డి, రాయికల్

రాయికల్ మండలంలోని ఆయా గ్రామాల్లో సోమవారం రాత్రి గాలి వాన బీభత్సం సృష్టించింది. ప్రశాంతంగా ఉన్న వాతావరణం ఒక్కసారిగా మారిపోయి గాలి దుమారం, ఉరుములతో కూడిన వర్షం కురిసింది. విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో అర్ధరాత్రి వరకు అంధకారం నెలకొంది. ఈ అకాల వర్షానికి చేతికి వచ్చిన జొన్న మొక్కజొన్న పంటలు నేలకొరిగాయి. మామిడి కాయలు రాలిపోయాయి. రైతులకు తీవ్ర నష్టాన్ని మిగిల్చింది. నేలకొరిగిన మొక్కజొన్న పంటను కోయడానికి కూలీల ఖర్చులు తడిసి మోపడైతాయని రైతులు అంటున్నారు. ఊహించని విధంగా కొద్దిసేపట్లోనే జరిగిన అనుకోని వాతావరణ మార్పులు చూసి రైతులు నిచ్చేస్తులయ్యారు. తీవ్ర నష్టాన్ని మిగిల్చి అప్పుల పాలు చేసిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# రామప్ప సరస్సు ద్వీపం పనుల్లో నాసిరకం పనితీరుపై ఫిర్యాదు

**రామప్ప సరస్సు ద్వీపం పనుల్లో నాసిరకం పనితీరుపై ఫిర్యాదు**

**- కలెక్టర్‌కు వినతిపత్రం**

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ , మార్చి 31( ప్రజా ప్రతిభ)**



ములుగు జిల్లాలో అంతర్జాతీయ గుర్తింపు పొందిన రామప్ప సరస్సులో చేపడుతున్న ద్వీపం (ఐలాండ్) అభివృద్ధి పనుల్లో నాణ్యత లోపాలు, అవినీతి జరుగుతున్నాయని ఆరోపిస్తూ తెలంగాణ రాష్ట్ర పంచాయితీరాజ్ డైరెక్టర్ బైరెడ్డి భగవాన్ రెడ్డి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ గారిని కలిసి వినతిపత్రం అందజేశారు.సోమవారం ములుగు జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో, రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ-శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ (సీతక్క) ఆదేశాల మేరకు, జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనలతో భగవాన్ రెడ్డి ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.వినతిపత్రంలో రామప్ప సరస్సు పరిధిలో ఎంతో ప్రతిష్టాత్మకంగా కోట్ల రూపాయల వ్యయంతో చేపడుతున్న ద్వీపం అభివృద్ధి పనులను కాంట్రాక్టర్లు నాసిరకంగా నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. పనుల్లో ప్రమాణాలు పాటించకపోవడం, అవినీతి జరుగుతున్నట్లు అనుమానాలు ఉన్నాయని తెలిపారు.ఈ నేపథ్యంలో పనులను పూర్తిగా పరిశీలించి, లోపాలు ఉన్నట్లయితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, అలాగే ఎలాంటి అవినీతి జరగకుండా పారదర్శకంగా పనులు కొనసాగించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్‌ను కోరారు.ఈ కార్యక్రమంలో వెంకటాపూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బండి శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దొంతరవేని కుమారస్వామి, మాజీ ఎంపీపీ బుర్ర సమ్మయ్య, మాజీ ప్యాక్స్ చైర్మన్ మాడుగుల రమేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.రామప్ప సరస్సు అభివృద్ధి పనులు జిల్లా పర్యాటక అభివృద్ధికి కీలకమైనవని, వాటిలో నాణ్యతను కచ్చితంగా పాటించాల్సిన అవసరం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ఈ అంశంపై అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# వెంకటాపురం
## గ్రామపంచాయతీ వేలం పాటలు వాయిదా

**వెంకటాపురం నూగూరు మార్చి 31 ప్రజా ప్రతిభ**



ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రం మేజర్ పంచాయతీ 2026 బి20 27 ఆర్థిక సంవత్సరానికి, మంగళవారం వేలం పాటలు నిర్వహించారు. పంచాయతీ సర్పంచ్ తాటి సరస్వతి అధ్యక్షతన జరిగిన వేలం పాటలలో పాటదారులు పాల్గొన్నారు. వేలం పాటలలో ప్రభుత్వ మద్దతు ధర రాకపోవడంతో, వేలం ను పాటలను వాయిదా వేసినట్లు గ్రామపంచాయతీ అధికారులు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి, జమ్మిలాల్, పంచాయతీ కార్యదర్శి గడ్డం కార్తీక్, ఉప సర్పంచ్ సర్పుద్దిన్ తదితరులు పాల్గొన్నారు. తదుపరి వేలం పాటల తేదీలను ఉన్నతాధికారుల ఆదేశాలపై ప్రకటించడం జరుగుతుందని తెలిపారు.

# క్షౌరశాలల విద్యుత్ బిల్లుల వసూళ్లు నిలిపివేయాలి

## - నాయి బ్రాహ్మణ సంఘం డిమాండ్

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మార్చి 31( ప్రజా ప్రతిభ )**

జిల్లాలోని క్షౌరశాలలపై విద్యుత్ బిల్లుల వసూళ్లను వెంటనే నిలిపివేయాలని, అలాగే ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న విద్యుత్ సబ్సిడీ బిల్లులను తక్షణమే విడుదల చేయాలని నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా శాఖ డిమాండ్ చేసింది.మంగళవారం విద్యుత్ శాఖ సూపరింటెంట్ ఆఫ్ ఇంజనీర్ (ఎస్.ఈ) గారికి సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా సంఘం అధ్యక్షుడు జంపాల రవీందర్ మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో క్షౌరశాలలకు విద్యుత్ సబ్సిడీ అమలు చేయడం వల్ల సెలూన్ యజమానులకు కొంత ఉపశమనం లభించిందని తెలిపారు.ప్రస్తుతం కూడా ప్రభుత్వం సబ్సిడీ కొనసాగిస్తున్నప్పటికీ, విద్యుత్ శాఖ అధికారులు సెలూన్ యజమానులపై పూర్తి బిల్లులు చెల్లించాలంటూ ఒత్తిడి చేయడం అన్యాయమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. సబ్సిడీ బిల్లులు ప్రభుత్వం చెల్లించాల్సి ఉంటే, ఆ ఒత్తిడి ప్రభుత్వంపై తేవాలని, కానీ చిన్న వ్యాపారులపై వేయడం సరైంది కాదని పేర్కొన్నారు.అలాగే ప్రభుత్వం పెండింగ్ సబ్సిడీ బిల్లులను వెంటనే విడుదల చేసి, సెలూన్ షాపుల విద్యుత్ కనెక్షన్లు నిలిపివేయకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు బిల్లుల వసూళ్ల నిలిపివేయాలని, లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా నాయి బ్రాహ్మణులను సమీకరించి విద్యుత్ శాఖ కార్యాలయం ముందు ఆందోళన చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ములుగు మండల అధ్యక్షుడు వేల్పకొండ శరబంధం, మురహరి రామకృష్ణ, పట్టణ శాఖ అధ్యక్షుడు మండల సంపత్, ఉపాధ్యక్షుడు వేల్పుగొండ సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# సింగిల్ యూజ్ ప్లాస్టిక్ అవగాహన కార్యక్రమం

ములుగు జిల్లా బ్యూరో, మార్చి 31, (ప్రజా ప్రతిభ)




ములుగు పట్టణంలోని మహర్షి డిగ్రీ మరియు పీజీ కళాశాలలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ అవగాహన కార్యక్రమంను తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో, "99 రోజుల కార్యాచరణ ప్రణాళిక"లో భాగంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే హానికర ప్రభావాలపై అవగాహన కల్పించి, పర్యావరణ హితమైన ప్రత్యామ్నాయాలను ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ కార్యక్రమాన్ని కాలుష్య నియంత్రణ మండలి నోడల్ అధికారి వి.అరుణాదేవి, ఏ ఈ ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించడం మరియు ప్లాస్టిక్ కాలుష్యాన్ని తగ్గించడానికి బాధ్యతాయుత చర్యలను ప్రోత్సహించడం.కళాశాల కరస్పాండెంట్ శ్రీ తుమ్మ పిచ్చి రెడ్డి మాట్లాడుతూ, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వల్ల కలిగే పర్యావరణ నష్టాలను వివరించారు. ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు, డిస్పోజబుల్ కప్పులు, స్ట్రాలు, ప్యాకేజింగ్ వస్తువులు వంటి వాటిని ఒకసారి ఉపయోగించి పారవేయడం వల్ల తీవ్ర కాలుష్యం ఏర్పడుతుందని తెలిపారు. ప్లాస్టిక్ వ్యర్థాలు కరిగిపోవడానికి చాలా సంవత్సరాలు పడుతాయని, ఇది జీవవ్యవస్థలు, జంతుజాలం మరియు జల వనరులకు పెద్ద ముప్పు అని పేర్కొన్నారు.ప్రిన్సిపాల్ శ్రీ ఎన్. సంజయ్ కుమార్ మాట్లాడుతూ, విద్యార్థుల్లో పర్యావరణ అవగాహన ఎంతో అవసరమని తెలిపారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి, దాని స్థానంలో గుడ్డ సంచులు, పునర్వినియోగ సీసాలు, బయోడిగ్రేడబుల్ వస్తువులను ఉపయోగించాలని సూచించారు. అలాగే రోజువారీ జీవితంలో రెడ్యూస్, రేజ్, రిసైకిల్ సిద్ధాంతాలను పాటించాలని పిలుపునిచ్చారు.అకాడమిక్ కోఆర్డినేటర్ శ్రీ టి. సుధాకర్ మాట్లాడుతూ, ప్లాస్టిక్ కాలుష్య నివారణలో సమిష్టి బాధ్యత అవసరమని చెప్పారు. వ్యక్తులు, విద్యాసంస్థలు మరియు సమాజం కలిసి పనిచేస్తేనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని పేర్కొన్నారు. విద్యార్థులు తమ పరిసరాల్లో కూడా అవగాహన కల్పించాలని సూచించారు.ఇతర వక్తలు కూడా విద్యార్థులను పర్యావరణ పరిరక్షణలో చురుకైన పాత్ర పోషించాలని ప్రోత్సహించారు. పర్యావరణ హిత అలవాట్లను అలవర్చుకోవాలని, పరిశుభ్రమైన మరియు హరిత వాతావరణం కోసం కృషి చేయాలని సూచించారు. కార్యక్రమం నిర్వహణలో భాగస్వామ్యమైన కాలుష్య నియంత్రణ మండలి మరియు అధ్యాపకులకు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ప్రభావాలపై అవగాహన పెరిగి, పర్యావరణ హిత చర్యలపై ఆసక్తి పెరిగింది. విద్యార్థులు ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి, శుభ్రమైన మరియు హరిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని సంకల్పం వ్యక్తం చేశారు.కార్యక్రమం చివరగా, ప్లాస్టిక్ రహిత మరియు పర్యావరణ అనుకూల సమాజ నిర్మాణానికి అందరూ కృషి చేయాలని సందేశంతో ముగిసింది.

# మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలి

- మహాలక్ష్మి పథకం మహిళలకు ఆర్థిక భరోసా
- ఉచిత బస్సు ప్రయాణం వెలకట్టలేనిది
- మహిళా సంఘాలే అసలైన శక్తికి నిదర్శనం :: జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మార్చి 31( ప్రజా ప్రతిభ )







ప్రతి మహిళ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుంటూ ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలు ఆర్థికంగా ఎదగాలని, ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం మహిళల జీవితాల్లో వెలుగు నింపుతుందని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా "మహిళలకు ఆర్టీసీ ఉచిత బస్సు సౌకర్యం - ఉత్సవాలు 2026" కార్యక్రమాన్ని నిర్వహించారు.రాష్ట్రవ్యాప్తంగా 29.03.2026 నాటికి 290 కోట్ల ప్రయాణాల ద్వారా సుమారు 10 వేల కోట్ల రూపాయల ప్రయాణ ఛార్జీలు ఆదా అయ్యాయని వెల్లడించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలతో ప్రతి కుటుంబం ఆర్థికంగా స్థిరపడాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ములుగు జిల్లాలో ఇప్పటి వరకు 1.90 కోట్ల ప్రయాణాల ద్వారా మహిళలు 133.25 కోట్ల రూపాయలను ఆదా చేసుకున్నారని స్పష్టం చేశారు. సామాన్య ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకునే ప్రభుత్వం పథకాలను రూపొందిస్తుందని, వాటిని అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందని తెలిపారు.ఈ పథకం ద్వారా కూలీ పనులు చేసుకునే వారు, మధ్యతరగతి మహిళలు మరియు ఉద్యోగినులు ఎంతో లబ్ధి పొందుతున్నారని కలెక్టర్ అన్నారు. "గతంలో దూర ప్రాంతాల్లో ఉన్న బిడ్డలను చూడాలంటే ప్రయాణ ఖర్చుల గురించి ఆలోచించేవాళ్లమని, ఇప్పుడు రూపాయి ఖర్చు లేకుండా సాఫీగా ప్రయాణం చేస్తున్నామని" ఒక లబ్ధి పొందిన మహిళ తనతో సంతోషాన్ని పంచుకుందని గుర్తు చేశారు. మహిళా సంఘాలను మరింత బలోపేతం చేస్తూ త్వరలోనే సోలార్ యూనిట్లు, పెట్రోల్ బంకులను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళా సంఘాల్లో సభ్యులుగా చేరాలని పిలుపునిచ్చారు.

గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా కేవలం ఆధార్ కార్డుతో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం గర్వకారణమని, దీనివల్ల వేల కోట్ల రూపాయల ఆదా చేసుకోగలిగారని హర్షం వ్యక్తం చేశారు.మున్సిపల్ చైర్ పర్సన్ చింతనిప్పుల చంద్రకళ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడగానే మహిళల సంక్షేమమే ధ్యేయంగా మహాలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టిందని అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో "ఇందిరా మహిళా శక్తి" పథకం ద్వారా ప్రభుత్వం అండగా నిలుస్తోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, డి.ఆర్.డి.ఓ. శ్రీనివాస్, ఆర్టీసీ డి.ఎం. రవిచందర్, అడిషనల్ డి.ఆర్.డి.ఓ. శ్రీనివాస్, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు పద్మ, సంబంధిత అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

# ప్రజాపాలన ప్రతిబింబించేలా గ్రామసభ నిర్వహణ

## డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు

ములుగు జిల్లా బ్యూరో, మార్చి 31, (ప్రజా ప్రతిభ )








ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని కలెక్టర్లు సమీక్షిస్తూ విజయవంతంగా అమలు చేయాలి.ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం అమలు, గ్రామసభ నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్షించిన డిప్యూటీ సిఎం.రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాపాలన ప్రతిబింబించేలా గ్రామసభ నిర్వహించాలని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు మంగళవారం హైదరాబాద్ నుంచి ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం అమలు, ఏప్రిల్ 2న నిర్వహించే గ్రామ, వార్డుసభల నిర్వహణపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. రామకృష్ణా రావు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి ములుగు కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పాల్గొన్నారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా గ్రామసభలలో ప్రజలకు అందించే సమాచారం ఒకే రీతిన ఉండాలని, గ్రామ సభలకు వార్డు మెంబర్ నుంచి ఎంపీ, మంత్రుల వరకు ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలని అన్నారు.గ్రామసభలో ముఖ్యమంత్రి సందేశం, ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల పేర్లను చదివి వినిపించాలని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లు, నూతన రేషన్ కార్డు, సన్న బియ్యం సరఫరా, గిరిజన రైతులకు ఉచిత పంపు సెట్లు వంటి వివిధ పథకాల ద్వారా లబ్ధి పొందుతున్న లబ్ధిదారుల చేత గ్రామ సభలలో మాట్లాడించాలని అన్నారు.జూన్ 2 నుంచి ప్రారంభించే ఇందిరమ్మ జీవిత బీమా పథకం, ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు అల్పాహార కార్యక్రమంతో పాటు, పాలు, రాగి జావా అందించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు వివరించాలని అన్నారు. ప్రజల నుంచి వచ్చే ఫీడ్ బ్యాక్ విస్తృతంగా ప్రచారం జరిగేలా చూడాలని అన్నారు. సాంస్కృతిక శాఖ కళాకారులను ఉపయోగిస్తూ ప్రభుత్వ పథకాలపై విస్తృత ప్రచారం కల్పించేందుకు యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని అన్నారు.గ్రామాలకు ప్రభుత్వం భారీ ఎత్తున విడుదల చేసిన నిధులను గ్రామ అభివృద్ధికి వినియోగించాలని డిప్యూటీ సీఎం సూచించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ఎప్పటికప్పుడు కలెక్టర్లు సమీక్షిస్తూ విజయవంతంగా అమలు చేయాలని డిప్యూటీ సీఎం ఆదేశాలు జారీ చేశారు.సీఎస్ కె.రామకృష్ణా రావు మాట్లాడుతూ, ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మార్చ్ 6 నుంచి 15 వరకు నిర్వహించిన పెండింగ్ ఫైల్స్ సత్వర పరిష్కారం, పారిశుద్ధ్య నిర్వహణ కార్యక్రమానికి మంచి స్పందన వచ్చిందని, అదే స్ఫూర్తితో ఏప్రిల్ 2న గ్రామ, వార్డు సభలు విజయవంతంగా నిర్వహించాలని తెలిపారు.ప్రతి జిల్లాలో గ్రామ సభలు ఎలా జరుగుతున్నాయి అనే అంశంపై రిపోర్టు అందించాలని కలెక్టర్ లను ఆదేశించారు. గ్రామ సభలలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనేలా చూడాలని, స్థానిక ప్రజా ప్రతినిధులు తప్పనిసరిగా గ్రామసభలో ఉండాలని అన్నారు.గ్రామ సభలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న వివిధ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ, వివిధ పథకాల లబ్ధిదారుల వివరాలు తెలియజేయాలని అన్నారు. గ్రామంలో ఉన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రభుత్వం చేపడుతున్న చర్యలను ప్రజలకు వివరించాలని అన్నారు. గ్రామసభ తరహాలో మున్సిపాలిటీ వార్డులో సైతం సభలు నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ లకు సీఎస్ సూచించారు. ప్రభుత్వం ఇప్పటికే అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పాటు ప్రస్తుత బడ్జెట్ లో ప్రతిపాదించిన వివిధ పథకాలకు సంబంధించిన మార్గదర్శకాలను కూడా గ్రామ, వార్డు సభలలో ప్రజలకు వివరించాలని అధికారులకు సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ మున్సిపాలిటీలో ప్రజలందరికీ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం తెలిసే విధంగా వార్డు సభలు నిర్వహించాలని అన్నారు. జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలలో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఏప్రిల్ 2 తేదీన గ్రామ, వార్డు సభలు నిర్వహించాలని తెలిపారు. గ్రామ, వార్డు సభలు నిర్వహణపై ప్రభుత్వం జారీ చేసిన షెడ్యూల్ మరియు స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ ప్రకారం, జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీలో గ్రామ సభలు సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రత్యేక అధికారులను నియమించినట్లు తెలిపారు. గ్రామ సభల ద్వారా ప్రజల సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి కార్యాచరణ ప్రణాళిక రూపొందించడం ప్రధాన ఉద్దేశ్యమని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజల భాగస్వామ్యంతో గ్రామ అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయడం కోసం ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. నియమితులైన ప్రత్యేక అధికారులు తమకు కేటాయించిన గ్రామ పంచాయతీలలో గ్రామ సభలను తప్పనిసరిగా నిర్వహించి, నివేదికలను సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు.జిల్లాలోని ప్రజలందరూ గ్రామ సభలకు హాజరై తమ అభిప్రాయాలు, సమస్యలను వెల్లడించి, గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు సి.హెచ్. మహేందర్ జి, సంపత్ రావు, ఆర్డీఓ వెంకటేష్, డి పి ఓ వెంకయ్య, డి ఎం అండ్ హెచ్ ఓ గోపాల్ రావు, డి ఈ ఓ సిద్దార్థ రెడ్డి, డి ఏ ఓ సురేష్ కుమార్, సిపిఓ ప్రకాశ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల మధ్యలోకి బీఆర్ఎస్ నాయకుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు

మార్నింగ్ వాక్‌లో ప్రజా సమస్యలపై ప్రత్యక్ష అవగాహన

- తక్షణ పరిష్కారానికి హామీ





ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మార్చి 31( ప్రజా ప్రతిభ )

ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు నేడు ఉదయం "మార్నింగ్ వాక్" కార్యక్రమంలో భాగంగా ఏటూరు నాగారం మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని 13వ వార్డులో పర్యటించారు. ప్రజలతో కలిసి నడుస్తూ వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకుని, స్థానిక సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు.ఈ సందర్భంగా వార్డు పరిధిలోని వీధి వీధిని సందర్శించిన లక్ష్మణ్ బాబు, డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి సరఫరా, విద్యుత్ వీధిదీపాల పరిస్థితిని స్వయంగా పరిశీలించారు. స్థానిక ప్రజలు తమకు ఎదురవుతున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకురాగా, ప్రతి అంశాన్ని శ్రద్ధగా విని నమోదు చేసుకున్నారు.ప్రజల సమస్యల పరిష్కారమే తన ముఖ్య లక్ష్యమని పేర్కొన్న ఆయన, సంబంధిత అధికారులతో చర్చించి తక్షణమే సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమై సమస్యలను తెలుసుకోవడం ద్వారా శాశ్వత పరిష్కారానికి మార్గం సుగమమవుతుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో కాకులమర్రి ప్రదీప్ రావు, తాడూరి రఘు, స్థానిక ఉపసర్పంచ్ పర్వతాల ఎల్లయ్య, 13వ వార్డు సభ్యులు ఆవుల అక్షయ-లక్ష్మీనారాయణ, సీనియర్ నాయకులు దడిగల సమ్మయ్య, మాజీ వార్డు సభ్యులు జగన్నాథ నాగసాగర్, నాగరాజు, స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# రానున్న ఖరీఫ్ సీజన్‌కు ఎరువుల నిల్వలు

ఇన్పుట్ డీలర్లు పక్కాగా రికార్డులు నిర్వహించాలి.



వెంకటాపురం నూగూరు మార్చి 31 ప్రజా ప్రతిభ..

ములుగు జిల్లా వెంకటాపురం మండలం పాత్ర పురం రైతు వేదికలో మంగళవారం ఎరువులు, పురుగు మందులు ఇన్పుట్ డీలర్స్ తో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం మండల వ్యవసాయ అధికారి ఎన్. నవీన్ , మండల తాసిల్దార్ వేణుగోపాల్ హాజరయ్యారు. తాసిల్దార్ వేణుగోపాల్ సమావేశంలో మాట్లాడుతూ రాబోయే ఖరీఫ్ కి సంబంధించిన ఎరువుల నిల్వలు, మరియు విక్రయాలకు సంబంధించిన వివరాలు రిజిస్టర్లో పక్కాగా నమోదు చేయాలని సూచించారు.ఎరువుల విక్రయ కేంద్రాల వద్ద వచ్చే వారం నుండి టాస్క్ ఫోర్స్ ఆధ్వర్యంలో, తనిఖీలు జరుగుతాయని , తనిఖీలకు డీలర్లు సహకరించాలని కోరారు..మండల వ్యవసాయ అధికారి నవీన్ మాట్లాడుతూ ఎరువుల డీలర్లు విధిగా, తప్పనిసరిగా ఎరువుల నిల్వల యొక్క వివరాలు స్టాక్ రిజిస్టర్లు నమోదు చేయాలని ఆదేశించారు. ఎవరైనా డీలరు కృత్రిమ కొరత సృష్టిస్తే కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. డీలర్లు అందరూ సహకరించి మండల రైతులకు సకాలంలో ఎరువులు అందించేలా కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో వెంకటాపురం మండలం లోని ఎరువుల డీలర్లు వ్యవసాయ విస్తరణ అధికారులు తదితరులు పాల్గొన్నారు..

# రేషన్ కార్డ్ దారులకు శుభవార్త ఒకేసారి మూడు నెలల రేషన్ సన్న బియ్యాన్ని పంపిణీ

## జిల్లా మేనేజర్ ఎల్, సుగుణ బాయ్

మేడ్చల్ ప్రతినిధి, ఎర్ర శ్రీహరి, మార్చి 31 ( ప్రజా ప్రతిభ)



మెడ్చల్-మల్కాజిగిరి జిల్లాలోని రేషన్ కార్డు దారులకు మూడు నెలలకు సంబంధించిన సన్న బియ్యాన్ని ఒకేసారి పంపిణీ చేయనున్నట్లు జిల్లా మేనేజర్ ఎల్. సుగుణ బాయి తెలిపారు.జిల్లాకు సంబంధించి 6,45,442 రేషన్ కార్డులలో నమోదైన 22,17,063 లబ్దిదారులకు, ఒక్కొక్కరికి నెలకు 6 కిలోల చొప్పున మూడు నెలలకు అవసరమైన మొత్తం 39,360,154 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం సరఫరా కోసం అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి.జిల్లాలోని 6 ఎంఎల్ఎస్ (ఎం ఎల్ ఎస్) పాయింట్ల ద్వారా బియ్యాన్ని ఫెయిర్ ప్రైస్ షాపులకు సరఫరా చేసి, అక్కడి నుండి లబ్దిదారులకు సకాలంలో పంపిణీ చేయడానికి అవసరమైన చర్యలు చేపట్టబడ్డాయి.లబ్దిదారులు ఏప్రిల్ 1వ తేదీ నుండి తమకు సంబంధించిన ఫెయిర్ ప్రైస్ షాపుల ద్వారా ఒకేసారి మూడు నెలల బియ్యాన్ని పొందవచ్చని తెలిపారు. రేషన్ కార్డు మరియు ఆధార్ వివరాలతో హాజరై బియ్యాన్ని సులభంగా పొందాలని సూచించారు.పంపిణీ ప్రక్రియను పారదర్శకంగా, ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించేందుకు ప్రత్యేక పర్యవేక్షణ చర్యలు అమలు చేయబడుతున్నాయి.అదేవిధంగా, ఎక్కడైనా అక్రమాలు, అదనపు వసూళ్లు లేదా ఇతర సమస్యలు తలెత్తిన పక్షంలో సంబంధిత అధికారులకు వెంటనే సమాచారం అందించారు.

## దేవరయంజాల్ గ్రామంలో శ్రీసీతారామ స్వామి మహాసేవ

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆర్టిఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి**





మేడ్చల్ ప్రతినిధి ఎర్ర శ్రీహరి, మార్చ్ 31 (ప్రజా ప్రతిభ)

మల్కాజిగిరి కార్పొరేషన్ పరిధిలోని శామీర్‌పేట్ డివిజన్, దేవరయాంజాల్ గ్రామంలోని శ్రీ సీతారామ స్వామి దేవస్థానంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా హంససేవ వైభవంగా నిర్వహించబడింది.దేవస్థానం ఈవో వీరేశం పర్యవేక్షణలో దాతల సహకారంతో ఈ కార్యక్రమం జరిగింది.అర్చకులు కందాళ సీతారామ చార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం స్వామివారిని హంస వాహనంపై అలంకరించి గ్రామ ప్రధాన వీధుల్లో ఊరేగించారు.ఈ సందర్భంగా భక్తులు హారతులు పట్టి,భజనలు చేస్తూ భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్టీఏ సభ్యుడు భీమిడి జైపాల్ రెడ్డి,దేవస్థానం మాజీ ఛైర్మన్లు పేండం లక్ష్మినారాయణ, దాసరి గోపాల్ రెడ్డి,మాజీ సర్పంచ్ గోల్డ్ శ్రీనివాస్,బీజేపీ మున్సిపల్ మాజీ అధ్యక్షులు పట్నం నర్సింహారెడ్డి,మాజీ ధర్మకర్తలు పట్నం నర్సింహారెడ్డి,బక్కోల శ్రీనివాస్,భక్తులు పేండం యాదగిరి,రంగప్పగారి బాలింగ్ గౌడ్,కౌడే శ్రీశైలం,బర్ల అనంత రెడ్డి, కౌడే వెంకటేశ్,నాళ్ళచెరువు శంకరప్ప,కోండ నాగేశ్ గౌడ్,ఉప్పల ప్రవీణ్,కౌడే రమేశ్,కౌడే శ్రీనివాస్,బంగరిగళ్ళ నవీన్,కౌడే రూప్ కిరణ్ తదితరులు,మహిళలు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.బుధవారం రాత్రి జరిగే జాతర, గురువారం ఉదయం స్వామివారి రథోత్సవం కార్యక్రమాలలో భక్తుల పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించాలని నిర్వాహకులు కోరారు.ద

## మహాలక్ష్మి పథకం ఒక విప్లవం

**రూ. 10 వేల కోట్ల మైలురాయిని చేరడం హర్షణీయం**

**రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**



రాజేంద్రనగర్ ప్రతినిధి: మార్చి 31,(ప్రజా ప్రతిభ)

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మహాలక్ష్మి' ఉచిత బస్సు ప్రయాణ పథకమని,ఇది అద్భుత విజయానికి ప్రతీకగా శంషాబాద్ ఆర్టీసీ బస్టాండ్‌లో ఘనంగా సంబరాలు జరిగాయి. ఈ కార్యక్రమానికి రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే డిసెంబర్ 9, 2023న ప్రారంభించిన మహాలక్ష్మి పథకం, 2026 మార్చి 30వ తేదీకి 10,000 కోట్ల రూపాయల విలువైన ఉచిత ప్రయాణాల మైలురాయిని విజయవంతంగా అధిగమించిందన్నారు.ప్రతిరోజూ ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే ఐదుగురు సాధారణ మహిళా ప్రయాణికులను ఎమ్మెల్యే ఈ సందర్భంగా ప్రత్యేకంగా శాలువాలతో సన్మానించి వారిని అభినందించారు.పథకం విజయవంతమైన సందర్భంగా ఎమ్మెల్యే, ఆర్టీసీ అధికారులు మరియు మహిళలతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ “మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం నేడు దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. 2023 డిసెంబర్ 9వ తేదీ నుండి నేటి వరకు కోట్ల మంది మహిళలు సురక్షితంగా, ఉచితంగా ప్రయాణించడం గర్వకారణం అన్నారు. శంషాబాద్ ఆర్టీసీ బస్టాండ్‌లో ఈ విజయోత్సవాన్ని జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. మహిళా శక్తికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిపో మేనేజర్,స్థానిక ప్రజాప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో మహిళా ప్రయాణికులు పాల్గొన్నారు.

## సి.సి. రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



రాజేంద్రనగర్ ప్రతినిధి: మార్చి 31,(ప్రజా ప్రతిభ)

శంషాబాద్ మండలం చౌదరిగుడ గ్రామపంచాయతీ పరిధిలో మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనుల్లో భాగంగా నిర్మించిన అంతర్గత సి.సి రోడ్లను రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రారంభించారు.సి.ఆర్.ఆర్ ఫండ్ కింద మంజూరైన 29 లక్షల రూపాయల నిధులతో గ్రామపంచాయతీలోని ప్రధాన వీధుల్లో ఈ సి.సి. రోడ్లను అత్యాధునిక ప్రమాణాలతో నిర్మించారు.గ్రామ సరిహద్దు వద్ద ఎమ్మెల్యేకి స్థానిక నేతలు, ప్రజలు ఘనస్వాగతం పలికారు.అనంతరం ఆయన కొబ్బరికాయ కొట్టి, రిబ్బన్ కట్ చేసి రోడ్లను ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చారు.గత కొంతకాలంగా వర్షాకాలంలో ఇబ్బంది పడుతున్న తమ వీధుల్లో సి.సి. రోడ్లు నిర్మించడంపై గ్రామస్థులు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు.ప్రతి గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం అని ఎమ్మెల్యే అన్నారు.చౌదరగూడ గ్రామంలో రూ. 29 లక్షల సి.ఆర్.ఆర్ నిధులతో సి.సి. రోడ్ల నిర్మాణం పూర్తి చేశాం. నియోజకవర్గంలోని ప్రతి మారుమూల ప్రాంతానికి మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించే వరకు మా కృషి కొనసాగుతుందన్నారు. గ్రామాల అభివృద్ధికి ప్రజల సహకారంఎంతో అవసరం అన్నారు.ఈ కార్యక్రమంలో చౌదరగూడ సర్పంచ్ లక్ష్మి లింగం, స్థానిక వార్డు సభ్యులు, నాయకులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సఖ్యలో పాల్గొన్నారు.

# కంకర పరిచారు... రోడ్డు నిర్మించడం మరిచారు

**- లక్ష్మీదేవిపేటలో దుమ్ముతో ప్రజలు ఇబ్బందులు,**

**- రహదారి పనులను వెంటనే పూర్తి చేయాలని డిమాండ్**

**- అధికారుల నిర్లక్ష్యానికి నిలువెత్తు సాక్ష్యం**

ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ , మార్చి 31( ప్రజా ప్రతిభ )



ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం లక్ష్మీదేవిపేట నుండి పాలంపేట వరకు నిర్మాణంలో ఉన్న రహదారి పనులు అర్ధాంతరంగా నిలిచిపోవడంతో గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్డు పై కంకర (మెటల్) పరిచి డాంబర్ వేయకుండా వదిలేయడంతో దుమ్ము మేఘాలు ఎగిసి పడుతూ ప్రజల ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెడుతున్నాయి.యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయానికి వెళ్లే ప్రధాన మార్గం కావడంతో ఈ రహదారిపై నిత్యం వాహనాల రాకపోకలు కొనసాగుతున్నాయి. అయితే కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా పనులు నిలిచిపోవడంతో, వాహనాల రాకపోకల వల్ల భారీగా దుమ్ము లేచి గ్రామంలో వ్యాపిస్తోంది. దీని వల్ల గ్రామస్థులు శ్వాసకోశ సంబంధిత వ్యాధుల బారిన పడుతున్నారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.పాలంపేట--లక్ష్మీదేవిపేట గ్రామాల మధ్య రహదారి నిర్మాణం జరుగుతుందని తెలుసుకుని ప్రజలు ఆనందించినప్పటికీ, పనులు మధ్యలోనే ఆగిపోవడం వారిని నిరాశకు గురి చేసింది. ముఖ్యంగా రాత్రి వేళల్లో రోడ్డు పరిస్థితి ప్రమాదకరంగా మారి, వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని తెలిపారు.ఈ సమస్యపై అధికారులు ఇప్పటికైనా స్పందించి వెంటనే డాంబర్ పనులు పూర్తి చేసి, రహదారిని వినియోగానికి అనుకూలంగా మార్చాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.పిఎసిఎస్ వైస్ చైర్మన్ తండ నాగేష్ మాట్లాడుతూ, “ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారిన ఈ రహదారి సమస్యను అధికారులు తక్షణమే పరిష్కరించాలి. లేనిపక్షంలో ప్రజలతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడతాం” అని హెచ్చరించారు.ప్రజల ఆరోగ్యం, భద్రత దృష్ట్యా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి రోడ్డు పనులను పూర్తి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

# ఇప్పగూడెం అక్రమ పట్టా ఇసుక ర్యాంపును నిలుపుదల చేయాలి... సిపిఎం





వెంకటాపురం నూగూరు మార్చి 31 ప్రజా ప్రతిభ..



ములుగు జిల్లా వెంకటాపురం మండల పరిధిలోని, ఇప్పగూడెం అక్రమ ఇసుక ర్యాంపును వెంటనే నిలుపుదల చేయాలని, సిపిఎం మండల కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు మంగళవారం స్థానిక తాసిల్దార్ కి ఫిర్యాదులు అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గ్యానం వాసు మాట్లాడుతూ గత ఏడాది ఇదే రోజులలో మండల పరిధిలోని ఇప్పగూడెం( జెడ్ ) సర్వే నెంబర్లు 25,26,27 విస్తీర్ణం 34.ఎకరాల 35 గుంటల భూమిని రెవెన్యూ అధికారులు లంచాలకు కక్కుర్తి పడి ఖమ్మం పట్టణవాసి దాచేపల్లి సూర్యకుమారి, పాత్రాపురం నివాసి దూడ సుదర్శన్ రెడ్డి పేర్లతో అక్రమ పట్టాలు సృష్టించి ఇసుక ర్యాంపుకు అధికారులు తప్పుదోవ పట్టించి ర్యాంపు అనుమతులు గత ఏడాది పొందినప్పటికీ,ఇట్టి విషయంపై సిపిఎం పార్టీ పోరాటాలు ఉద్యమాలు నిర్వహించడం జరిగిందని తెలి పారు.లంక భూములలో గిరిజనేతరులైన వీరికి ఎలా పట్టాలు పొందారని, ఇసుక ర్యాంపును నిలుపుదల చేయాలని, గతంలో ఉద్యమాలు నిర్వహించగా జిల్లా ఉన్నతాధికారులు ఇట్టి విషయంపై సమగ్ర విచారణ జరిపించి, చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని, ఇసుక ర్యాంపును నిలుపుదల చేయాలని డిమాం డ్ చేశారు. 1975 నుండి అంకన్న గూడెం” లంక భూములలో సుమారు 400 ఎకరాలలో 130 మంది గిరిజన కుటుంబాలు వ్యవసాయం చేసుకుంటూ జీవన సాగిస్తున్నాయని, అట్టి భూములలో గిరిజనేతరులు లైన దూడ సుదర్శన్ రెడ్డికి, బాచేపల్లి సూర్య కుమారి కీ పట్టాదార్ పాస్ బుక్కులు తయారుచేసిన, రెవెన్యూ అధికారిపై సమగ్రమైన, శాఖపరమైన చర్యలు తీసుకుంటే అనేక విషయాలు వెలుగు లోకీ వస్తాయని అన్నారు. గిరిజనులు సాగు చేస్తున్న భూములను కొల్లగొట్టేందుకు, మండలంలో ఒక దళారి ముఠా తయారైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు .పైన పేర్కొన్న ఇరువురి పట్టా పాస్ బుక్కులు బహిర్గతం చేయాలని, ఆయన డిమాండ్ చేశారు. ఇసుక ర్యాంపులు అక్రమ పద్ధతిలో, లక్షల రూపాయలు పోగేసుకోవాలని,ఇసుక దళారులు అమాయక ఆదివాసుల భూములను, అక్రమ పద్ధతిలో లాక్కుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజన లంక భూములలో అక్రమ పట్టాలను పొందిన సుదర్శన్ రెడ్డి,సూర్య కుమారి పై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని ప్రభుత్వాధికాలని డిమాండ్ చేశారు. ఇసుక ర్యాంపును వెంటనే నిలుపుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కట్ల నరసింహాచారి, గొంది రమణయ్య రైతులు కాంతారావు, వసంతు తదితరులు పాల్గొన్నారు.

# మహాలక్ష్మి పథకం విజయోత్సవం సభ మహిళలకు సన్మానం

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆర్టిఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి**



మేడ్చల్ ప్రతినిధి, ఎర్ర శ్రీహరి, మార్చి 31 (ప్రజా ప్రతిభ)

శామీర్ పేట్:.రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో, రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం విజయవంతంగా కొనసాగుతోంది.ఈ నేపథ్యంలో మహిళల సేవలను గౌరవిస్తూ మల్కాజిగిరి కార్పొరేషన్ పరిధిలోని శామీర్‌పేట్ డివిజన్, హకీంపేట్ బస్ డిపోలో ఆర్టీసీ అధికారులు ప్రత్యేకంగా మహిళల సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఆర్టీఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ సింగిరెడ్డి ఇంద్ర హాజరైనారు.మహాలక్ష్మి పథకం ప్రభావం హకీంపేట్ డిపోలో మహిళలు సంబరాలు జరుపుకున్నారు, ఆ తర్వాత కేక్ కట్ చేసినారురాష్ట్రవ్యాప్తంగా మహిళలు ఇప్పటివరకు సుమారు 290 కోట్ల ఉచిత బస్సు ప్రయాణాలు చేశారుఈ పథకం ద్వారా రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థకు సుమారు ?10,000 కోట్ల ప్రయాణ చార్జీల ఆదా జరిగింది,ఈ సందర్భంగా రాష్ట్రంలోని మహిళలందరికీఅభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా వివిధ రంగాల్లో సేవలందిస్తు బస్సులలో ప్రయాణిస్తున్న మహిళలను ఘనంగా సన్మానించారు:జిల్లా ఆర్టిఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అధిక ప్రాధాన్యం ఇస్తోంది మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యం, మహిళలకు శుభాకాంక్షలు తెలిపినారు, ఎన్నికల హామీ మేరకు మహాలక్ష్మి పథకం కింద ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నారు.ప్రతిరోజూ ప్రయాణించే మహిళలకు ఈ పథకం ఎంతో ఉపయోగకరంగా మారింది,కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం ముందుకు సాగుతోంది అని తెలిపారు,మహాలక్ష్మి పథకం మహిళల జీవన విధానంలో గణనీయమైన మార్పు తీసుకువస్తోంది.రవాణా ఖర్చులు తగ్గించడం ద్వారా మహిళల ఆర్థిక స్థితిని మెరుగుపరచడమే కాకుండా,వారి స్వావలంబనను కూడా పెంచుతోంది. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు మెకానికల్ ఫోర్ మెన్ రామ్మోహన్,టి ఐ టు శంకర్,సెక్యూరిటీ హెడ్ గార్డ్ సుదర్శన్,ట్రాఫిక్ ఇంచార్జ్ చంటి,గోపుశ్రీనివాస్ పటేల్,వెంకటేష్,నిరంజన్ వెల్ఫేర్ నెంబర్ శ్రీలత,నాగమణి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు రాజబోయిన శ్రీనివాస్ యాదవ్,మహమ్మద్ జాఫర్,నక్క మల్లేష్ గౌడ్, మహిళా ప్రయాణికులు పెద్ద సంఖ్యలో కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్లతో మీడియా కాన్ఫరెన్స్

# డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

మేడ్చల్ ప్రతినిధి, ఎర్ర శ్రీహరి, మార్చి 31 ప్రజా ప్రతిభ

శామీర్ పేట:ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, జూన్ 2 నుంచి అమలు చేయబోతున్న కొత్త పథకాల గురించి వివరించాలి ,ప్రజా పాలన -ప్రజా ప్రణాళిక (99 రోజుల కార్యాచరణ ప్రణాళిక) పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ప్రజా పాలన -ప్రజా ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 2 నుంచి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న గ్రామసభలను పెద్ద ఎత్తున నిర్వహించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం సాయంత్రం ఆయన ప్రజాభవన్ నుంచి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమావేశంలో చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా తదితరులు పాల్గొన్నారు. గ్రామ సభలు నిర్వహించే క్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా ఒకే తరహాలో నిర్వహించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్లను డిప్యూటీ సీఎం ఆదేశించారు. మొదట ముఖ్యమంత్రి గారి సందేశం వినిపించి ఆ తర్వాత రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను పెద్ద ఎత్తున చదివి వినిపించాలని సూచించారు. రైతు భరోసా లబ్ధిదారుల పేర్లు, 200 యూనిట్ల విచిత విద్యుత్తు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల జాబితాను సాధ్యమైనంతవరకు గ్రామ సభలో చదివి వినిపించాలని ఆదేశించారు. ఇప్పటివరకు ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు మరియు జూన్ 2 నుంచి అందరికీ జీవిత బీమా అమలు చేయబోతున్న విషయాన్ని వివరించాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉదయం పూట అల్పాహారం ఆ కార్యక్రమంలో భాగంగా మూడు రోజులపాటు గ్లాస్ పాలు, మూడు రోజులపాటు రాగి జావా అందిస్తున్న విషయాన్ని వివరించాలన్నారు. ఇంటర్ కళాశాలల విద్యార్థులకు కొత్తగా మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తున్న విషయం అందరికీ తెలిసేలా వివరించాలన్నారు. వీటిని వివరించే క్రమంలో సాంస్కృతిక శాఖ, పౌర సంబంధాల శాఖ సహాయ సహకారాలు తీసుకోవాలన్నారు. గ్రామపంచాయతీలకు పెద్ద ఎత్తున నిధులు విడుదల చేస్తున్నాం, గ్రామాల వారిగా విడుదలైన నిధుల వివరాలను అందుబాటులో పెట్టుకుని గ్రామసభ రోజు ఆ గ్రామానికి ఎంత చేరిందో ప్రకటించాలి అన్నారు. ప్రజా పాలన కార్యక్రమాన్ని విజయవంతం అవుతున్న తీరును ఎప్పటికప్పుడు చీఫ్ సెక్రటరీ మరియు ప్రణాళికా శాఖ జిల్లా కలెక్టర్ ల నుంచి సమాచారం సేకరిస్తారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కేవలం సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకే పరిమితం కాదు మౌలిక సదుపాయాల అభివృద్ధి, సేవా రంగాన్ని అభివృద్ధి చేస్తూ ముందుకు పోతున్న విషయాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు.



## శంకర్‌పల్లి 7వ వార్డు కౌన్సిలర్ ప్రశాంత్

# ఆధ్వర్యంలో డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారానికి శ్రీకారం..

.ఏడవ వార్డు కౌన్సిలర్ ప్రశాంత్ ప్రారంభించిన మురికి డ్రైనేజీ అభివృద్ధి పనులు.

.డ్రైనేజీ పక్కన చెత్త తొలగింపు, చెట్ల నరికివేతతో పరిశుభ్రత కార్యక్రమం

.కరెంటు వైర్లకు ప్రమాదం లేకుండా చెట్ల కొమ్మల తొలగింపు

.ప్రజలకు ఇబ్బందులు లేకుండా అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని హామీ





శంకర్‌పల్లి, మార్చి 31 ప్రజా ప్రతిభ/సురేష్

శంకర్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డులో ప్రజలు ఎన్నాళ్లుగానో ఎదుర్కొంటున్న మురికి డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా కీలక అడుగు పడింది. డ్రైనేజీ సమస్యలు పూర్తిగా పరిష్కరించే లక్ష్యంతో చేపట్టిన అభివృద్ధి పనులను ఏడవ వార్డు కౌన్సిలర్ బండ్లగూడెం ప్రశాంత్ మంగళవారం ఉదయం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కౌన్సిలర్ ప్రశాంత్ ప్రత్యేకంగా హాజరై అధికారులతో కలిసి పనుల ప్రారంభాన్ని పరిశీలించారు. డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడం వల్ల వర్షాకాలంలో నీరు నిల్వ ఉండటం, దుర్వాసన రావడం, దోమల బెడద పెరగడం వంటి సమస్యలు ఎదురవుతున్న నేపథ్యంలో ఈ పనులు ప్రారంభించడం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. డ్రైనేజీ పనులతో పాటు పరిసర ప్రాంతాల్లో పేరుకుపోయిన చెత్తను పూర్తిగా తొలగించి పరిశుభ్రత కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టారు. డ్రైనేజీ పక్కన ఉన్న చెత్త కుప్పలను తొలగించి, అనవసరంగా పెరిగిన పొదలు, చెట్లను నరికివేసి ప్రాంతాన్ని శుభ్రంగా మార్చారు. ప్రజారోగ్యం దృష్ట్యా పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ పెట్టామని కౌన్సిలర్ ప్రశాంత్ తెలిపారు. అదేవిధంగా డ్రైనేజీ మార్గంలో ఉన్న విద్యుత్ వైర్లకు ప్రమాదం ఏర్పడకుండా, వైర్లకు తగులుతున్న చెట్ల కొమ్మలను తొలగించారు. విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవడం ద్వారా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టడం ప్రశంసనీయమని స్థానికులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు కురుమ శ్రీనివాస్, వెంకటేష్ గౌడ్, రాములు సెట్ తదితరులు పాల్గొని పనులను పరిశీలించారు. అభివృద్ధి పనుల్లో భాగంగా డ్రైనేజీ వ్యవస్థను మరింత పటిష్టంగా మార్చి, శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతూ స్థానిక ప్రజలు తమ సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా ఏడవ వార్డు కౌన్సిలర్ ప్రశాంత్ మాట్లాడుతూ, “7వ వార్డులో డ్రైనేజీ సమస్యలు ఇకపై పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం చూపుతాం. పరిశుభ్రత, భద్రత, ప్రజల సౌకర్యమే మా లక్ష్యం. ఇచ్చిన మాట ప్రకారం పనులను వేగంగా పూర్తి చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూస్తాం” అని స్పష్టం చేశారు. వార్డును అభివృద్ధి దిశగా నడిపించేందుకు కృషి కొనసాగుతుందని తెలిపారు.

## ఎస్సీసీఎల్ కాంగ్రెస్ వైస్ ఛైర్మన్ కడమంచి

# ముత్తయ్య, కడమంచి సహదేవుడు అధికారిని కలిసిన భేటీ

.బాబు జగజ్జీవరావుకు అంబేద్కర్ సెలబ్రేషన్ కమిటీలో బేడ బుడగ జంగాల తరపున ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్

శంకర్‌పల్లి, మార్చి 31 -- ప్రజా ప్రతిభ/సురేష్

షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి, గిరిజన సంక్షేమం, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి అల్లూరి లక్ష్మణ్ కుమార్ ను ఎస్సీసీఎల్ కాంగ్రెస్ వైస్ చైర్మన్ కడమంచి ముత్తయ్య తో పాటు కడమంచి సహదేవుడు కలిసి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.
ఈ సందర్భంగా బేడ బుడగ జంగాల వర్గానికి సంబంధించిన పలు సమస్యలను అధికారికి వివరించి, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన వారికి సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే తమ వర్గానికి న్యాయం జరిగేలా సంక్షేమ కార్యక్రమాల అమలులో ప్రత్యేక శ్రద్ధ చూపాలని విజ్ఞప్తి చేశారు.ప్రత్యేకంగా బాబు జగజ్జీవరావు కు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సెలబ్రేషన్ కమిటీలో బేడ బుడగ జంగాల తరపున ప్రాతినిధ్యం కల్పించాలని వారు అధికారిని కోరారు. ఈ కమిటీలో తమ వర్గానికి ప్రాతినిధ్యం లభిస్తే సామాజిక న్యాయం, సమాన అవకాశాలు మరింత బలపడతాయని కడమంచి ముత్తయ్య, కడమంచి సహదేవుడు పేర్కొన్నారు. ఈ అంశంపై అధికారి అల్లూరి లక్ష్మణ్ కుమార్ స్పందిస్తూ, వినతిని పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. బేడ బుడగ జంగాల హక్కులు, సంక్షేమం కోసం తమ పోరాటం నిరంతరం కొనసాగుతుందని కడమంచి ముత్తయ్య స్పష్టం చేశారు.



# పానగల్ రూపురేఖలు మారుస్తా

శాంతి భద్రతలే తమ ఏకైక లక్ష్యం

యువత పైన ప్రత్యేక శ్రద్ధ

సైబర్ క్రైమ్, మాదకద్రవ్యలపై దృష్టి

పానగల్ ఎస్సై కురుమయ్య



మహబూబునగర్ ప్రతినిధి/రవిశంకర్ మార్చి 31 (ప్రజా ప్రతిభ)

వనపర్తి జిల్లా పరిధిలోని పానగల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో మండల కేంద్రంలో శాంతిభద్రతలతో పాటు ప్రత్యేకంగా యువత పైన దృష్టి కేంద్రీకరించి మాదకద్రవ్యాలు సైబర్ క్రైమ్ నేరాలను కూకటి వేళ్ళతో తొలగిస్తామని ఇటీవల పానగల్ ఎస్సైగా నూతన బాధ్యతలు స్వీకరించిన కురుమయ్య అన్నారు. తాను బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి పానగల్ మండలంలోని అన్ని గ్రామాలలో పక్కా సమాచారంతో ముందుకు పోతామని ఇప్పటికే మండల కేంద్రంలో గ్రామాల్లో జరుగుతున్న నేరాలను ఘోరాలను ఎప్పటికప్పుడు నిశితంగా పరిశీలిస్తూ భవిష్యత్తులో తిరిగి ఎక్కడ కూడా ఇలాంటి సంఘటనలు జరగకుండా పానగల్ మండల రూపు రేఖలు మారుస్తానని ఆయన చెప్పారు. ప్రజల సహకారంతో వివిధ రాజకీయ పార్టీల నాయకుల సహకారంతో మండలంలో ప్రశాంతమైన వాతావరణం నెలకొల్పే విధంగా తాను శక్తి వంచన లేకుండా పూజ చేస్తానని వెల్లడించారు. ఈ మధ్యకాలంలో ముఖ్యంగా యువత అమాయకంగా బలైతున్నారని అందుకోసం యువత కోసం ప్రత్యేక దృష్టి పెట్టి త్రిబుల్ రైడింగ్, డ్రంక్ అండ్ డ్రై, మైనర్ డ్రైవింగ్, వివిధ ట్రాఫిక్ రూల్స్ ను ఎప్పటికప్పుడు అరికట్టుతున్నామని అన్నారు. యువత ముఖ్యంగా చదువుకొని విద్యావంతులుగా భావితరాలకు ఆదర్శవంతులుగా ఉండాలని ఆయన మండలంలోని యువతకు పిలుపునిచ్చారు. చిన్ననాటి నుంచి కష్టం నష్టం తెలిసిన వ్యక్తిగా తాను పోలీస్ శాఖలో తన వంతు కర్తవ్యాన్ని నిర్వహిస్తూ పోలీస్ శాఖకు మంచి పేరు తెస్తానని జిల్లా ఎస్పీ సునీత రెడ్డి ఆదేశాల మేరకు వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు సర్కిల్ ఇన్స్పెక్టర్ రత్నం సూచనలను పాటిస్తూ మండలంలో ఎక్కడ ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతిభద్రతల కోసం తమ కర్తవ్యాన్ని తమ ధర్మాన్ని నిర్వర్తిస్తానని ఎస్ఐ కురుమయ్య అన్నారు. పానగల్ మండల ప్రజలు చాలా చైతన్యవంతులు అందుకే ప్రజల సహకారంతో ముందుకు సాగుతామని చట్టాన్ని అతిక్రమిస్తే సహించేది లేదని హెచ్చరించారు. చట్టం పరిధిలో ఎవరైనా లోబడి పని చేయాలని ఎస్పై పిలుపునిచ్చారు. రాత్రి వేళలో ఒకటి వేళలో గ్రామాలలో పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ

# ఆలయం వద్ద అన్న ప్రసాద వితరణ

మేడ్చల్ ప్రతినిధి, ఎర్ర శ్రీహరి, మార్చ్ 31 (ప్రజా ప్రతిభ):



శామీర్ పేట : శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ఘనంగా అన్న ప్రసాద వితరణ చేపట్టారు. మండల కేంద్రం శామీర్ పేట లోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద మంగళవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం వద్ద గౌడ్ సంఘం ఆధ్వర్యంలో అన్నదానం చేపట్టగా శామీర్ పేట కు చెందిన కీ శే బత్తిని ఈశ్వర్ గౌడ్ కుటుంబ సభ్యులు, గుర్రపు విష్ణు కుటుంబ సభ్యులు, చింతల కృష్ణ కుటుంబ సభ్యులు, దేశ మురళి గౌడ్ కుటుంబ సభ్యులు, దేశం శ్రీకాంత్ గౌడ్, ఆప్కారి నరేష్ గౌడ్, డిజీ వెంకటేష్ గౌడ్ అన్నదానానికి సహకరించగా కేశవరం కు చెందిన జగన్ 50 కిలోల బియ్యం అందజేశారు. ఎల్లమ్మ తల్లి ఆలయానికి విచ్చేసే భక్తులు, మాజీ ప్రజా ప్రతినిధులు, రాజీవ్ రహదారి పై వెళ్లే భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు.

## తోకల శ్రీనివాస్ రెడ్డికి

## శుభాకాంక్షలు తెలిపిన నిరుడు శేఖర్ ముదిరాజ్




రాజేంద్రనగర్ ప్రతినిధి: మార్చి 31,(ప్రజా ప్రతిభ)

తెలంగాణ రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులుగా నియమితులైన తోకల శ్రీనివాస్ రెడ్డిని కిస్మత్‌పూర్ మాజీ ఉప సర్పంచ్, రంగారెడ్డి జిల్లా బీజేపీ కార్యవర్గ సభ్యులు నిరుడు శేఖర్ ముదిరాజ్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి హృదయపూర్వక శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శేఖర్ ముదిరాజ్ మాట్లాడుతూ..... పార్టీ పట్ల అంకితభావంతో పనిచేస్తున్న తోకల శ్రీనివాస్ రెడ్డికి రాష్ట్ర కార్యవర్గంలో స్థానం దక్కడం గర్వకారణమని అన్నారు. ఆయన నాయకత్వంలో నియోజకవర్గంలో బీజేపీ పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఆయన కీలక పాత్ర పోషిస్తారని తెలిపారు. కార్యకర్తలను సమన్వయం చేస్తూ రాబోయే రోజుల్లో నియోజకవర్గంలో పార్టీని మరింత శక్తివంతంగా తీర్చిదిద్దేందుకు కలిసి పనిచేద్దామని పేర్కొన్నారు.

## డ్రైవర్లు కండ్ల విషయంలో నిర్లక్ష్యంగా ఉండరాదు

మాదాపూర్ డివిజన్ ట్రాఫిక్ ఏసీపీ కె. చంద్ర శేఖర్ రెడ్డి



రాజేంద్రనగర్ ప్రతినిధి: మార్చి 31,(ప్రజా ప్రతిభ)

వాహన డ్రైవర్లు తమ కండ్ల విషయంలో నిర్లక్ష్య వహించరాదని మాదాపూర్ డివిజన్ ట్రాఫిక్ ఎసీపీ కె. చంద్ర శేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం అరైవ్ అలైవ్ రోడ్ సేఫ్టీ కార్యక్రమంలో బాగంగా నార్సింగి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిదిలో 30 డ్రైవర్లకు కల్పిస్తు ఉచిత కంటి వైద్య పరీక్షలు చేపట్టి అవగాహన కల్పించారు. శంకర ఐ హాస్పిటల్ నందు హాస్పిటల్ హెడ్ రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో మాదాపూర్ డివిజన్ ట్రాఫిక్ ఎసీపీ కె. చంద్ర శేఖర్ రెడ్డి, ట్రాఫిక్ ఇన్స్ స్పెక్టర్ పి. అంజనేయులుతో కలిసి హాజరైయ్యారు. ఈకార్యక్రమంలో ఎస్ఐ ఏ.రాజేష్ గౌడ్, నార్సింగి ట్రాఫిక్ పిఎస్ సిబ్బంది, డ్రైవర్లు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి సంసద్ ఖేల్

# మహోత్సవ్‌లో యువత పాల్గొనాలి

మండల కేంద్రంలో క్రీడా ప్రాంగణం పరిశీలన

సంసత్ ఖేల్ పార్లమెంట్ కోఆర్డినేటర్ ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి



కల్వకుర్తి మార్చి 31, ( ప్రజా ప్రతిభ ) ;

మహబూబ్నగర్ పార్లమెంటు పరిధిలో ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవ్ కార్యక్రమాన్ని మండల క్రీడాకారులు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని ప్రధానమంత్రి సంసద్ ఖేల్ పార్లమెంట్ కోఆర్డినేటర్ కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి అన్నారు. మంగళవారం రోజు నాగర్ కర్నూల్ జిల్లా ఉరుకొండ మండల కేంద్రంలో నిర్వహిస్తున్న క్రీడ ప్రాంగణాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతదేశపు అతిపెద్ద క్రీడా వేదిక ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవం అని పాలమూరు పార్లమెంటు పరిధిలో ఏప్రిల్ 9 నుండి 24 వరకు నిర్వహిస్తున్నామని అతిపెద్ద క్రీడా వేదికగా నిర్వహిస్తున్న ఈ యొక్క కార్యక్రమంలో పార్లమెంటు పరిధిలోని అన్ని మండలాలు, నియోజకవర్గ కేంద్రాల్లో చివరగా పార్లమెంటు స్థాయిలో క్రీడా పోటీలు నిర్వహించబడుతాయని క్రీడాకారులు మరియు యువత ఈ పోటీలలో పాల్గొని తమ క్రీడా ప్రతిభను ప్రదర్శిస్తూ క్రీడా స్ఫూర్తిని చాటాలని ఈ సందర్భంగా తెలియజేశారు.

# అక్రమ నిర్మాణాలు కేరాఫ్ అడ్రస్ ఏ జేవి కాలనీ

## లద్నూర్‌లో ఎస్సీ ఎస్టీ కేసుపై
## హుస్నాబాద్ ఏ సి పి విచారణ...



**మద్దూరు మార్చి31, ప్రజా ప్రతిభ/జాకబ్,**

మండలంలోని లద్నూరు గ్రామ పంచాయతీ కారోబార్ మల్లారపు రమేష్ పై గత రెండు రోజుల క్రితం అకారణంగా కర్రలతో గ్రామానికి చెందిన కాసర్ల రమేష్, ప్రశాంత్ లు దాడిచేయడంతో తీవ్రగాయాలు కాగా సిద్ధిపేట సురక్ష హసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ సందర్భంగా రమేష్ కుమారుడు గిరీష్ ఇచ్చినా ఫిర్యాదు మేరకు మంగళవారం హుస్నాబాద్ ఏ సి పి సదానందం గ్రామంలోని సంఘటన స్థలానికి విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ కేసుపై విచారణ చేయాలంటే పై అధికారుల అనుమతి రావాలని అందుకోసం ఆలస్యం అయిందని అయిన బాధితులకు న్యాయం చేయడానికే పోలీసులు బాధితుల పక్షం ఉంటారని ఈ విషయాన్ని ప్రజలు గమనించి పోలీసులకు పూర్తి సమాచారం అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మద్దూరు ఎస్సై మహమ్మద్ ఆసీఫ్, గ్రామ సర్పంచ్ రేణుక కనకరాజు, మాజీ సర్పంచులు బాలరాజు,సురేశ్,వెంకటరమణ రెడ్డి,ఉప సర్పంచులు కుమార స్వామి, మల్లారపు రాజు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ ఉగాది పురస్కారం గజ్వేల్ కే గర్వకారణం

### ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి

### 30యేండ్ల రామకోటి రామరాజు సేవలు అమోఘం

**గజ్వేల్ నియోజకవర్గం, మార్చి 31 (ప్రజా ప్రతిభ):**



ఆధ్యాత్మిక రంగంలో గత 30యేండ్ల నుండి విశేష సేవలు అందించినందుకు రామకోటి రామరాజుకు జాతీయ స్థాయిలో ఉగాది పురస్కారం తెలుగు వెలుగు సంస్థ అదించడం మన గజ్వేల్ గ్రామానికే గర్వకారణం అని ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి అన్నారు. మంగళవారం నాడు ఉగాది జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజును శాలువ కప్పి అభినందించారు. నేటి ఆధునిక ప్రపంచంలో కూడా ఆధ్యాత్మికంగా భక్తులను ముందుకు తీసుకురావడం, ప్రతి వ్యక్తిచే రామకోటి వ్రాయించడం అయన రామభక్తికి నిదర్శనం అన్నారు. భద్రాచలం దేవస్థాన కల్యానానికి తెలంగాణ నుండి గోటి తలంబ్రాలు ప్రతి సంవత్సరం అందించే అద్భుత అవకాశం మన రామకోటి రామరాజుకు రావడం సంతోషించదగ్గ విషయం అన్నారు. మరెన్నో ఆధ్యాత్మక కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. గజ్వేల్ మున్సిపల్ మాజీ చైర్మన్ రాజమౌళి మాట్లాడుతూ మా గ్రామ వాసికి జాతీయ ఉగాది పురస్కారం రావడం హర్షించదగ్గ విషయం అన్నారు. రామకోటి రామరాజు చేస్తున్న నిశ్వార్ధ రామభక్తి అమోఘం అన్నారు. ఎన్ని కష్టాలు ఉన్నా కూడ రామ నామాన్ని వదలని భక్తుడు అంటే రామకోటి రామారాజే అన్నారు. దేశ వ్యాప్తంగా లక్షల మంది భక్తులను తయారుచేసిన ఘనత రామకోటి రామాజుకే దక్కిందన్నారు.

## అక్రమ ఇసుక రవాణా ట్రాక్టర్ పట్టివేత



**మద్దూరు మార్చి31, ప్రజా ప్రతిభ/జాకబ్,**

మండలంలోని బైరాన్ పల్లి గ్రామ శివారులోని గల మోయే తుమేద వాగు నుండి ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను దొంగతనం చేసి రవాణా చేస్తున్న నందనబోయిన నవీన్ తండ్రి బాలమల్లు వయస్సు -23 సం.రాలు, నివాసం : వల్లశీపట్ల గ్రామం మద్దూరు మండలంను పట్టుకొని టిజి-36-దీ=-6541 నెంబర్ గల పవర్ ట్రాక్ ట్రాక్టర్ ను సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి అతడిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ అనుమతి లేకుండా ఎస్సై మాట్లాడుతూ ఎవరైనా అక్రమ ఇసుక రవాణా చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మద్దూర్ ఎస్సై ఎండి ఆసిఫ్ హెచ్చరించారు.

## పౌర హక్కులకు భంగం కల్పిస్తే చర్యలు తప్పవు

### లద్నూరులో ఘనంగా పౌర హక్కుల దినోత్సవం

**మద్దూరు మార్చి31, ప్రజా ప్రతిభ/జాకబ్,**

పౌర హక్కులకు భంగం కల్పిస్తే చర్యలు తప్పవని అర్ ఐ రమేష్ అన్నారు. మంగళవారం మండలంలోని లద్నూరు గ్రామ సర్పంచ్ కాసర్ల రేణుక కనకరాజు అధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో అందరూ కలిసి మెలిసి ఉండాలని కుల మత బేధాలు చూపించి పౌర హక్కులకు భంగం కల్పిస్తే సహించేది లేదన్నారు. మూఢ నమ్మకాలు నమ్మొద్దని సూచించారు. హెడ్ కానిస్టేబుల్ నాగిరెడ్డి మాట్లాడుతూ చట్టం అందరిని సమానంగా చూస్తుందని కుల వివక్షతలు లేని గ్రామంగా లద్నూరు ఉండటాన్ని బట్టి అభినందించారు. చట్టానికి ఎవరు ఆదితులు కారని తన పని తాను చేసుకుంటూ పోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శివ,వార్డు సభ్యులు పాకాల శోభ, కొమ్ము భాస్కర్, పూల శరత్, బిస్మా, గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, జి పి ఓ ఆంజనేయులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




### అక్రమ నిర్మాణాలపై నోరు మెదపని అధికారులు

### చోద్యం చూస్తున్న బల్దియా

### నిబంధనలను తుంగలో తొక్కుతున్న నిర్మాణాదారులు

**శేరిలింగంపల్లి, మార్చి 24 మంగళవారం ( ప్రజా ప్రతిభ ) :**

అక్రమ నిర్మాణాలకు కేరాఫ్ అడ్రస్ గా శేరిలింగంపల్లి పరిధిలోని జెవి కాలనీ మారింది. అనుమతుల మాటున అడ్డగోలు నిర్మాణాలు చేపడుతున్నారు. ఒక నగర నిర్మాణనికి పట్టణ ప్రాణాలిక విభాగానిదే ముఖ్య పాత్ర ఎందుకు అంటే నిర్మాణం అయ్యే నగరం యొక్క స్థల విస్తీర్ణం బట్టి కాలుష్య, పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండేలా జనసాంద్రతను కట్టడి చేసే విధంగా నివాస గృహాలకు నిబంధనలతో కూడిన అనుమతులు ఇవ్వాలని పట్టణ ప్రాణాలిక విభాగం నగరాలకు అనుగుణంగా గృహ నిర్మాణాలకు అనుమతి ఇస్తుంది. హైదారాబాద్ నగరంలో అత్యంత ప్రీమియం జోన్ గా పేరు ఉన్న శేరిలింగంపల్లి లోని జెవి కాలనీ లో శ్రీరామ్ రెడ్డి అనే బిల్డరు ప్లాటు నంబర్ 98,99 లో చాలా పెద్ద బహుళ అంతస్తు నిర్మిస్తున్నారు. దీనిపై ఎన్ని సార్లు అధికారుల దృష్టికి తీసుకువచ్చిన బల్దియా అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. లోకమంతా పచ్చగా కనిపిస్తున్న ఈ అక్రమ నిర్మాణం బల్దియా అధికారులకి మాత్రం ఒక వరం లా మారాయి. అందిన కాడికి తీసుకొని అక్రమ నిర్మాణా కట్టడాలకు అనుమతి ఇస్తున్నారు. పట్టణ పరిధిలోని ప్రణాళిక విభాగం కొంతమంది అధికారులు మరియు ఫీల్డ్ సిబ్బంది కలిసి అక్రమాలకు కవచంగా మారింది. ఎలాంటి అనుమతులు లేకుండా కమర్షియల్ భవనంగా మారుస్తున్న ఈ నిర్మాణంలో పార్కింగ్ కు స్థలం లే కొత్త కమర్షియల్ భవనంగా మార్చే క్రమంలో కనీసం ద్విచక్ర వాహనాలు నిలుపుకోవడానికి సైతం పార్కింగ్ వదలకపోవడం మరో పెద్ద సమస్య. లంచం ఉంటే చాలు లేఅవుట్ అవసరం లేదు, అనుమతి అవసరం లేదు, ఎత్తుడు పొద్దు లేదు! అన్న విధంగా కాలనీని మార్చేశారు. ఎవరెల్లినా లెక్కే లేదు ఇంత జరుగుతున్నా అధికారుల మౌనం ప్రజల్లో మరింత అనుమానాలకు దారితీస్తోంది. ఇది కేవలం నిర్లక్ష్యం కాదు. ఇది సహకారం! అని స్థానికులు బహిరంగంగా ఆరోపిస్తున్నారు. రాజకీయ అండ, అధికార మద్దతు లేకుండా ఈ స్థాయి అక్రమాలు సాధ్యమా? ప్రజల జీవన హక్కులు ఎవరు కాపాడాలి? స్థానికులు ఒకే డిమాండ్ చేస్తున్నారు అక్రమ నిర్మాణాల మాఫియాపై తక్షణం కఠిన చర్యలు తీసుకోండి. లేకపోతే పెద్ద స్థాయిలో ఉద్యమం తప్పదు! ఆదివరకే పలుమార్లు , వర్కింగ్ హాస్టల్స్ను అనుమతించవద్దు అని వ్యతిరేకంగా ర్యాలీలు నిర్వహించాము, అంటూ జె వి కాలనీ ప్రజలు ఆగ్రహం వ్యక్తపరిచారు. జె వి కాలనీ పలు భూములు కోర్టు పరిధిలో ఉన్న విషయాన్ని అటు నిర్మాణాదారులు కానీ అధికారులు కానీ అవి ఏమి తమకు పట్టనట్లు భారీగా అక్రమ నిర్మాణాలు నిర్మిస్తున్నారు. ఎంతమంది అధికారులు మారిన చైన్ మెన్లూ మారిన చివరకు డిసితో పటు జిహెచ్ఎంసి





కమిషనర్లు మారిన ఈ అక్రమ నిర్మాణాల తీరు మారడం లేదని స్థానిక ప్రజలు వాపోతున్నారు. కొత్త అధికారులు వచ్చిన పాత వారి బాటలలోనే నడుస్తున్నారని స్థానిక ప్రజలు మండిపడుతున్నారు. ఎటువంటి పరిమిషన్ లేకుండా ఏడు ఎనిమిది అంతస్తులు నిర్మిస్తున్న నిర్మాణదారుల దగ్గర స్లాబ్ కు ఇంత అని మాట్లాడుకుని టౌన్ ప్లానింగ్ అధికారులు లక్షల్లో వారి జేబులు నింపుకొని వెళ్తున్నారని స్థానిక ప్రజలు అంటున్నారు. పత్రికలలో వచ్చిన, ప్రజావాణిలో ఫిర్యాదులు చేసిన, చేసిన వాట్సాప్ లలో ఫిర్యాదులు చేసిన, స్వయంగా వచ్చి ఫిర్యాదులు చేసినా కూడా టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. జెవి కాలనీ లో కొందరు మధ్యవర్తులు, రాజకీయ నాయకులు, పలుకుబడి గల వ్యక్తులు అంతా మేమే చూసుకుంటాం! మీ పని మీరు చెయ్యండి అని అక్రమ నిర్మాణాదారులను ప్రోత్సహిస్తున్నారు. ఇలా అక్రమ నిర్మాణాలు నిర్మించుకుంటూ పోతే బావి తరాలవారికి నడవడానికి రోడ్లు సరిపోవు త్రాగడానికి నీరు సరిపోదు డ్రైనేజీ వ్యవస్థ ఇప్పటికే ఏ రోడ్ల వెంబడి పోయిన కాలువలై పారుతున్నాయి. ఇవి ఏవి మౌలిక వసతులు కల్పించకుండా అక్రమ నిర్మాణాలు చేపడుతున్న అటు ప్రభుత్వము కానీ అధికారులు కానీ పట్టించుకోవడం లేదని స్థానిక ప్రజలు మండిపడుతున్నారు. అదేవిధంగా ఈ అక్రమ నిర్మాణాల వల్ల ప్రభుత్వానికి రావలసిన కోట్ల రూపాయల ఆదాయం గండి పడుతుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. శేరిలింగంపల్లి సర్కిల్‌లో వందల కొద్ది అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయి. ఇప్పటికైనా జిహెచ్ఎంసి అధికారులు అక్రమ నిర్మాణాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికుల డిమాండ్ చేస్తున్నారు.

## చెందిప్పలో వైభవంగా శ్రీ రేణుక ఎల్లమ్మ జాతర

### .భక్తజన సంద్రంతో కిటకిటలాడిన ఎల్లమ్మ ఆలయం

### .క్యూలైన్లో నిలబడి తల్లిని దర్శించుకున్న భక్తులు

### .కోరికలు నెరవేరుతున్నాయని భక్తుల విశ్వాసం

### .భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేసిన గుడి కమిటీ

**శంకర్‌పల్లి, మార్చి 31 ప్రజా ప్రతిభ /సురేష్**



శంకర్‌పల్లి మండలం చెందిప్ప గ్రామంలో ఈరోజు శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి జాతర బ్రహ్మాండంగా, అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గ్రామంలో జాతర సందర్భంగా ప్రత్యేక పూజలు, కార్యక్రమాలతో ఆలయ ప్రాంగణం భక్తజన సంద్రంతో కళకళలాడింది. జాతర సందర్భంగా తెల్లవారుజాము నుంచే భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి తరలివచ్చారు. ఎల్లమ్మ తల్లిని దర్శించుకోవడానికి భక్తులు క్యూలైన్లలో నిలబడి క్రమశిక్షణతో దర్శనం చేసుకున్నారు. ఆలయం పరిసర ప్రాంతాల్లో భక్తుల సందడి నెలకొని, గ్రామం మొత్తం పండుగ వాతావరణంతో ఉత్సాహంగా మారింది. ఈ సందర్భంగా భక్తులు ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కొందరు భక్తులు బోనాలు సమర్పించగా, మరికొందరు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తల్లి దర్శనం చేసుకున్న తర్వాత ఎంతోమంది భక్తులు ఆనందంతో జాతరలో పాల్గొన్నారు. ఎల్లమ్మ తల్లిని భక్తితో ప్రార్థిస్తే కోరిన కోరికలు నెరవేరుతాయని భక్తుల నమ్మకం. “ఎల్లమ్మ తల్లి దయతో మా కుటుంబాలకు శుభం



కలుగుతోంది. ప్రతి ఏటా జాతరను ఘనంగా నిర్వహిస్తాం” అంటూ గ్రామస్తులు భక్తిశ్రద్ధతో తెలిపారు .జాతర నిర్వహణలో ఆలయ గుడి కమిటీ సభ్యులు ప్రత్యేక శ్రద్ధ చూపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా క్యూలైన్లు, తాగునీరు, దర్శన ఏర్పాట్లు చక్కగా నిర్వహించారు. భక్తులు కూడా కమిటీ సభ్యుల సేవలను అభినందించారు. గ్రామంలో ఈ జాతరను ప్రతి సంవత్సరం సంప్రదాయబద్ధంగా నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతుందని గ్రామ పెద్దలు పేర్కొన్నారు. చెందిప్ప గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ జాతర మరింత ఘనంగా కొనసాగాలని భక్తులు తల్లిని ప్రార్థించారు.

## హరీష్ రావును విమర్శించే స్థాయి నీదా వసూల్ రాజా..

అభివృద్ధి నినాదం మాది.. అవినీతి చరిత్ర నీది..

మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు బుల్లెట్ దించిన బుద్ధి రాలేదు..

మంత్రి కుమార్తె వివాహం ఖర్చుల పేరుతో కోట్ల రూపాయల వసూళ్లు నిజం కాదా..

సొంత కుటుంబాన్ని ద్రోహం చేసిన చరిత్ర నీది..

నీ స్వార్థం కోసం కన్న తల్లిని సైతం పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కించావు కదా..

మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని అమ్ముకున్నది నిజం కాదా..

ఎన్నికలు వస్తే నీకు పండగే కదా.. రేటు కట్టి మరీ బీఫాంలు అమ్ముకోవడం మీకు అలవాటే కదా..

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే గల్లికో కలెక్షన్ ఏజెంట్ పెట్టి వసూలు చేయడం అబద్ధమా..

గత రెండున్నర సంవత్సరాలలో నీ వసూల్ చిట్టా విప్పమంటావా కాటా.

అమీన్పూర్ సర్పంచ్ గా ప్రజలు నమ్మి గెలిపిస్తే.. రెండేళ్లలో రిమూవ్ అయ్యావు.. గుర్తులేదా..

ఒక సర్పంచ్ పదవిని పూర్తి కాలం పనిచేయలేని అసమర్థుడు కాటా శ్రీనివాస్ గౌడ్..

నమ్ముకున్న ప్రజల కోసం వందల ఎకరాలు అమ్ముకున్న చరిత్ర నాది..

గజం భూమి కబ్జా చేసినట్లు నిరూపిస్తే బహిరంగ విచారణకు సిద్ధం..

మైనింగ్ కేసులపై పూర్తి వివరణ

**పటాన్చెరు, మార్చ్ 31(ప్రజా ప్రతిభ ):**

2012 లో పటాన్చెరు మండల రెవెన్యూ పరిధిలోని లకడారం గ్రామంలో సర్వే నంబర్ 738 లో సంతోష్ సాండ్ అండ్ గ్రానైట్ సప్లై పేరుతో చీశీ.439/ఈూ/2010 ప్రభుత్వ ప్రొసీడింగ్స్ తో 2012 లో 15 సంవత్సరాల లీజు తో ప్రారంభించడం జరిగింది. మా సంస్థకు క్వారీ కేటాయించిన భూమిలో అప్పటికే ప్రోగ్రెసివ్ కన్స్ట్రక్షన్ సంస్థ జాతీయ రహదారి కోసం పెద్ద ఎత్తున మైనింగ్ చేయడం జరిగింది. అప్పట్లోనే ఈ విషయాన్ని సంబంధిత మైనింగ్ శాఖ అధికారుల సైతం తెలపడం జరిగింది. అనంతరం ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా క్వారీని నడపడం జరిగింది. 2023 సంవత్సరంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 2024 లో కేవలం రాజకీయ కక్షతో అనుమతికి మించి మైనింగ్ చేస్తున్నారంటూ నిబంధనలకు విరుద్ధంగా సీజ్ చేయడం జరిగింది. అదే సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 520 కి క్రషర్ క్వారీలకు సైతం నోటీసులు అందించారు. కేవలం ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి సోదరుడి క్వారీ అన్న కక్షతో నిబంధనలను తుంగలో తొక్కి.. క్వారీ ప్రతినిధులు లేకుండానే.. అడ్డగోలుగా సర్వే నిర్వహించి 300 కోట్ల రూపాయల జరిమానా విధించింది ఈ రాష్ట్ర ప్రభుత్వం. ఈ అంశంపై ఫిజికల్ గా రీ సర్వే నిర్వహించాలని రాష్ట్ర హైకోర్టుకి, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సైతం విజ్ఞప్తి చేయడం జరిగింది. రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం రీ సర్వే చేయాలని ఆదేశాలు జారీ చేసిన.. నేటి వరకు రీ సర్వే చేయలేదంటే దాని వెనక ఎవరు ఉన్నారో ప్రజలు అర్థం చేసుకోవచ్చు. పటాన్చెరు రెవెన్యూ పరిధిలోని పోచారం సర్వే నంబర్ 62 లో గల 5 ఎకరాలకు సంబంధించిన పూర్తి వివరాలు.



1. 1974 సంవత్సరంలో వెంకటేశ్వర్లు అనే స్వాతంత్ర సమరయోధుడికి అప్పటి రాష్ట్ర ప్రభుత్వం స్వాతంత్ర సమరయోధుని కోటా కింద పోచారం పరిధిలోని సర్వే నంబర్ 62లో 5 ఎకరాలు కేటాయించడం జరిగింది.
2. 1997 సంవత్సరంలో వెంకటేశ్వరరావు గారు తన ఐదు ఎకరాలను శంకర్ లాల్ గారికి విక్రయించడం జరిగింది.
3. 1998 నుండి శంకర్ లాల్ గారు ఈ ఐదు ఎకరాలను వివిధ వ్యక్తులకు విక్రయించడం జరిగింది. ఈ భూమికి సంబంధించి మాకు గాని మా కుటుంబ సభ్యుల గాని ఎటువంటి సంబంధం లేదు. మరోసారి ఈ అంశంపై వివాదాస్పద ఆరోపణలు చేస్తే పరువు నష్టం దావా వేయడం జరుగుతుంది.



# గోదావరి పుష్కర ఏర్పాట్ల పనులను వేగవంతం చేయాలి

## అధికారులకు కలెక్టర్ ఇలా త్రిపాఠి దిశానిర్దేశం

## -కందకుర్తి పుష్కరఘాట్ సందర్శన

నిజామాబాద్, బ్యూరో మార్చి 31 ( ప్రజా ప్రతిభ )



వచ్చే ఏడాది జూలైలో అట్టహాసంగా జరుగనున్న గోదావరి పుష్కరాలను పురస్కరించుకుని ఏర్పాట్లను వేగవంతం చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. రెంజల్ మండలంలోని కందకుర్తి పుష్కర ఘాట్ ను కలెక్టర్ ఇలా త్రిపాఠి మంగళవారం సంబంధిత శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. పక్షం రోజుల క్రితం కూడా ఈ పుష్కర ఘాట్ ను సందర్శించిన సమయంలో అధికారులకు పురమాయించిన పనులను వారు ఏమేరకు చేపట్టారు అని క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారు. పుష్కర ఘాట్ కు వచ్చే మార్గాలలో రహదారుల మరమ్మతులు, విస్తరణ పనులను, శివాలయం వద్ద కొనసాగుతున్న పనులను కలెక్టర్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. భక్తులకు అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండేలా ప్రణాళికాబద్ధంగా పనులు చేపట్టాలని అన్నారు. పుష్కరాల సమయంలోనే కాకుండా ఈ ప్రదేశానికి సాధారణ సమయాలలోనూ భక్తులు తరలివస్తారని, వారి సౌకర్యార్థం పరిసరాల పరిశుభ్రతతో పాటు భక్తులకు కనీస వసతులు అందుబాటులో ఉండేలా చొరవ చూపాలన్నారు. గోదావరి పుష్కరాలకు త్రివేణి సంగమ ప్రాంతం అయినందున ఈ ఘాట్ వద్ద పుణ్య స్నానాల కోసం ప్రముఖులతో పాటు, లక్షలాదిగా భక్తులు పుణ్య స్నానాలకు తరలివచ్చే అవకాశాలు ఉన్నందున ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. రాకపోకలకు ఆటంకాలు తలెత్తకుండా ఉండేందుకు ఆయా మార్గాలలో అవసరమైన చోట కల్వర్టుల నిర్మాణాలు సైతం చేపట్టాలన్నారు. వి.వి.ఐ.పీల కోసం హెలిప్యాడ్ ను నిర్మించాలని, వాహనాల పార్కింగ్, మరుగుదొడ్లు, తాత్కాలిక గదులు, భక్తులు బస చేసేందుకు వీలుగా తగిన వసతి, షామియానాలు వంటి వాటిని నాణ్యతతో చేపట్టి నిర్ణీత గడువు లోపు పూర్తి చేసేలా చూడాలన్నారు. ఘాట్ వద్ద ప్రమాదాలకు ఆస్కారం లేకుండా అన్ని జాగ్రత్తలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. అంతకుముందు కలెక్టర్ కందకుర్తి గ్రామ పంచాయతీ కార్యాలయంలో రెంజల్ మండల అధికారులతో సమావేశం అయ్యారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్, జనాభా గణన ప్రక్రియల నిర్వహణపై కీలక సూచనలు చేశారు. కలెక్టర్ వెంట బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, దేవాదాయ శాఖ అధికారులు కమల, విజయరామారావు, తహసిల్దార్ శ్రవణ్, ఇరిగేషన్, ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్ తదితర శాఖల అధికారులు ఉన్నారు.

## ఐదు సంవత్సరాలలోపు

# పిల్లల మరణాలను తగ్గించండి

నిజామాబాద్, బ్యూరో మార్చ్ 31( ప్రజా ప్రతిభ )



5 సంవత్సరాల లోపు పిల్లల మరణాల పై సమీక్షను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి రాజశ్రీ ఆధ్వర్యంలో మంగళవారం డీఎంహెచ్వో కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ మాట్లాడుతూ వైద్యాధికారులు, వైద్య సిబ్బంది మెడికల్ నాలెడ్జ్ ను పెంచుకుంటూ వైద్య సేవలను అందించాలని. స్త్రీల లో,చిన్నపిల్లల్లో ప్రమాదకర లక్షణాలను ముందే గుర్తించాలని, బాలింతలను క్రమం తప్పకుండా వారి ఇంటి వద్ద ఫాలో అప్ చేయాలని అన్నారు. సిపిఆర్ పట్ల అందరు అవగాహన కలిగి ఉండాలని ప్రతి గర్భిణీ స్త్రీని,ప్రతి బాలింతని ఫాలోఅప్ విజిట్స్ లో తల్లిపాల ప్రాముఖ్యతపై వివరించాలన్నారు. వేరే ప్రాంతాల నుండి తల్లి ఇంటికి వచ్చిన మన వద్ద నుండి వేరే ప్రాంతానికి వెళ్లిన మదర్ ఇన్, మదర్ ఔటు సమాచారాన్ని ఇచ్చి పుచ్చుకోవాలన్నారు. తద్వారా ఫాలోఅప్ సక్రమంగా నిర్వహించి ప్రాణాలను కాపాడే అవకాశం ఉందని అన్నారు. ప్రథమ చికిత్స కిట్టును ఎమర్జెన్సీ కిట్టును అందరివద్దా అందుబాటులో ఉండాలని, బిడ్డకు బిడ్డకు మధ్య వ్యత్యాసం పాటించేలా అవగాహన కలిగించాలని శాశ్వత మరియు తాత్కాలిక కుటుంబ నియంత్రణ పద్ధతులపై అవగాహన కౌన్సిలింగ్ చేసి అంతరా ,ఐయుడి పిపీఐయుసిడి ,వాడేలా చూడాలన్నారు. గర్భిణీ స్త్రీ సమయంలో కళ్ళు తాగే అలవాటు ఏ స్త్రీకైనా ఉంటే వారిని కౌన్సిలింగ్ చేసి వారి ఎంసీఏచ్ కార్డు పైన వారి సంతకం తీసుకోవాలన్నారు, అంతిమంగా మన చేతిలో ఉండి ఎటువంటి నిర్లక్ష్యం వహించకుండా కాపాడదగ్గ ప్రాణాలు అన్నిటిని కాపాడే బాధ్యత మనందరి పైన ఉందని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ సందర్భంగా పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ నిరూప్ రెడ్డి మాట్లాడుతూ క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలపై దృష్టి సారించాలని, అనుబంధ ఆహారంపై, తల్లిపాలపై మరియు చెవిలో ముక్కులో నూనె వేయడం వల్ల కలిగే అనర్థాలపై , చిన్నపిల్లలు సరిపడా నిద్రపోకపోయినా, పాలు త్రాగకపోయినా, మూత్రం చేయకపోయినా అనుమానించి వెంటనే వైద్యుల వద్దకు తీసుకువెళ్లాలి అన్నారు. స్త్రీ వైద్య నిపుణులు డాక్టర్ రోహిణీ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు 5 లేదా 6 గ్రాముల హెచ్చి ఉంటే వారి పట్ల ప్రణాళికబద్ధంగా వ్యవహరిస్తూ ఐరన్ సుక్రోజ్ న్యూట్రిషన్ అందించాలన్నారు. గర్భిణీ స్త్రీలకు సీబీపీ, హిమగ్లోబిన్ ,బిపి రికార్డు హైట్, వెయిట్ పరీక్షించాలని కనీసం నాలుగు సార్లు వైద్యుని చేత పరీక్షించాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో డి ఐ ఓ డాక్టర్ ఎం అశోక్ , అనొస్తటిస్ట్ డాక్టర్ సుజయ్ కుమార్, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ లు డాక్టర్ అశ్విని, డాక్టర్ సమత, పి ఓ ఎం సి హెచ్ డాక్టర్ శ్వేత, సిడిపిఓలు , జానకి,జ్యోతి, రాంబాబు, డి హెచ్ ఈ లు గన్పూర్ వెంకటేశ్వర్లు,మనోహర్ వివిధ పీహెచ్ ల వైద్యాధికారులు, పర్యవేక్షణ అధికారులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు

# విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు

## కలెక్టర్ ఇలా త్రిపాఠి

## రోడ్డు భద్రతా కమిటీ సమావేశంలో దిశా నిర్దేశం




నిజామాబాద్, బ్యూరో మార్చి 31 ( ప్రజా ప్రతిభ )

రోడ్డు ప్రమాదాల నియంత్రణ కోసం విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి దిశా నిర్దేశం చేశారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను విధిగా పాటిస్తే, ప్రమాదాలకు ఆస్కారం ఉండదని అన్నారు. ఈ దిశగా పాఠశాలలు, కళాశాలల విద్యార్థులతో పాటు అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉన్న మార్గాల ద్వారా చైతన్యపర్చేందుకు కృషి చేయాలన్నారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో కలెక్టర్ అధ్యక్షతన మంగళవారం రోడ్డు భద్రతా కమిటీ సమావేశం జరుగగా, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య హాజరయ్యారు. నేషనల్ హైవే అథారిటీ, ఆర్ అండ్ బి, రవాణా శాఖ, ఆర్టీసీ, పంచాయతీ రాజ్, విద్యుత్, వైద్యారోగ్యం, మున్సిపల్ తదితర శాఖల అధికారులతో పాటు రోడ్ సేఫ్టీ కమిటీ సభ్యులు, రెడ్ క్రాస్ ప్రతినిధులు పాల్గొన్నారు. తరుచూ రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్న 55 బ్లాక్ స్పాట్ ప్రాంతాల గురించి, ప్రమాదాలకు గల కారణాలపై సమావేశంలో చర్చించి పలు సూచనలు చేశారు. ప్రమాదాలను నిలువరించేందుకు ఆయా శాఖల వారీగా చేపట్టాల్సిన చర్యల గురించి కలెక్టర్ సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణ కోసం లైన్ డిపార్ట్ మెంట్స్ కు చెందిన అధికారులు పరస్పర సమన్వయంతో, సమిష్టిగా కృషి చేయాలన్నారు. సాయంత్రం ఐదు గంటల తరువాత ఇసుక లోడ్ తో కూడిన వాహనాలు తిరగకుండా నిఘా ఉంచాలన్నారు. స్కూల్ బస్సుల తనిఖీ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని, ప్రతి వాహనం తగిన ఫిట్ నెస్ కలిగి ఉండాలన్నారు. వరి కోతల సమయంలో ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నట్లు గణాంకాల ద్వారా తెలుస్తోందని, దీనిని దృష్టిలో పెట్టుకొని ఓవర్ లోడ్ తో వెళ్ళే వాహనాలను నియంత్రించేలా కార్యాచరణ అమలు చేయాలన్నారు. అతి వేగం, తాగి వాహనాలు నడపడం, సీట్ బెల్ట్, హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడపడం వల్ల కలిగే అనర్థాలను తెలియజేస్తూ విద్యార్థులకు, వాహన డ్రైవర్లకు, ప్రజలకు అవగాహన పెంపొందేలా విరివిగా ప్రచారం నిర్వహించాలని అన్నారు. బ్లాక్ స్పాట్లుగా గుర్తించబడిన ప్రదేశాలలో తక్షణ చర్యలు చేపట్టి ప్రమాదాలకు అడ్డుకట్ట వేయాలన్నారు. ఎక్కడ ప్రమాదం జరిగినా, అందుకు గల కారణాలపై పూర్తిస్థాయిలో పరిశీలన జరపాలని, తద్వారా అలాంటి చోట్ల మరోమారు ప్రమాదాలు జరుగకుండా నియంత్రణ చర్యలు చేపట్టేందుకు అవకాశం ఉంటుందన్నారు. అధికారులు అంకితభావంతో కృషి చేస్తూ నిజామాబాద్ ను ప్రమాద రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ దిలీప్ కుమార్, ఆర్డీఓ రాజేంద్ర కుమార్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ మల్లారెడ్డి, డీఈఓ అశోక్, డిప్యూటీ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ దుర్గా ప్రమీల, డీటీఓ ఉమా మహేశ్వరరావు, డీఈఓ అశోక్, జిల్లా వ్యవసాయ అధికారి వీరస్వామి, హర్ష తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలు

## కోయిలకొండ నుంచి దేవాలయం వరకు సాగిన స్వామివారి శోభాయాత్ర

కోయిలకొండ మార్చు 31 ప్రజా ప్రతిభ



మండల కేంద్రమైన కోయిలకొండకు మూడు కిలోమీటర్ల దూరంలో గల ఆచార్యా పూర్ గ్రామ శివారులో అతిపెద్ద ఎత్తయిన ఏకశిలా పర్వతంపై వీర భద్ర స్వామి స్వయంభుగా వెలిశాడు. స్వామి వారి బ్రహ్మోత్సవాలు మంగళవారం నుంచి అత్యంత వైభవపేతంగా ప్రారంభమయ్యాయి. స్వామి వారి శోభాయాత్ర మండల కేంద్రమైన కోయిలకొండ నుంచి వీరభద్ర స్వామి దేవాలయం వరకు వైభవంగా కొనసాగింది. అలంకారప్రాయంగా తీర్చిదిద్దిన పల్లకి సేవలో స్వామివారిని భాజా భజంత్రీలతో, ఆట పాటలతో, పోతురాజుల విన్యాసాలతో వీరభద్ర స్వామిని ఊరేగిస్తూ స్వామి వివేక నంద చౌరస్తా వరకు చేరుకోవడంతో అక్కడ భక్తజనంతో పులకించిపోయింది. మండు తున్న ఎండలను సైతం లెక్కచేయకుండా భక్తజనం పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారి సేవలో తరించిపోయారు. పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్త జనానికి మరికల్ గ్రామానికి చెందిన వ్యాపారవేత్త శివకుమార్ ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈసారి సైతం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త తమ్మలి విజయ్ కుమార్, పూజారులు తమ్మలి వీరన్న, తమ్మలి రాజేశ్వర్, దిలీప్ శర్మ, భరత్ కుమార్, రాము, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలకు

# ఎంపికైన అమ్మ కోళ్ల అభినందన్

కోయిలకొండ మార్చి 31 ప్రజా ప్రతిభ



కోయిలకొండ మండలం వింజమూర్ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో చదువుతున్న అమ్మ కోళ్ళ అభినందన్ గురుకుల పాఠశాలకు ఎంపికయ్యారని పాఠశాల ఉపాధ్యాయులు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో ఎంతోమంది విద్యార్థులు గురుకుల పాఠశాలకు ఎంపిక కావడం జరుగుతుందన్నారు గురుకుల పాఠశాలకు ఎంపికైన అమ్మ కోళ్ల అభినందన్ ను పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు అభినందించారు.

# పంటలు ఎండుతాయి సాగునీళ్లు ఇవ్వండి

## సిపిఎం ప్రతినిధి బృందం మండ్ల రాజు

## సిపిఎం మదనాపూర్ మండల కార్యదర్శి వెంకట రాములు




మదనాపురం ప్రతినిధి మార్చ్ 31 (ప్రజా ప్రతిభ )

వనపర్తి జిల్లా మదనాపూర్ మండలం నిల్విడి లిఫ్ట2 దగ్గర ఉన్న ట్రాన్స్ ఫార్మర్ లోపల భాగంలో ఉన్న కార్బన్ మరియు ఆయిలను గుర్తుతెలియని వ్యక్తులు దొంగతనంగా తీసుకువెళ్లారు నెల్విడిలిఫ్ట్ ద్వారా నర్సింగాపూర్ కొన్నూర్ ద్వారక నగర్ మూడు గ్రామాలకు దాదాపు 1900 ఎకరాలకు సాగునీరు అందించడం జరుగుతుందని దాదాపు ఇప్పుడు 1200 ఎకరాలు రైతులు సాగు చేస్తున్నారని యాసంగి పంటకు బోర్ల ద్వారా సాగు చేసుకుంటున్నారు ఎండల తీవ్రత అధికం అవ్వడంతో బోర్లు అడు గంటి పోవడం నీళ్ల బోరుల ద్వారా సరిపోవడంతో లిఫ్ట్ ద్వారా పంటలకు అందించుకుందామని రైతులు లిఫ్ట్ దగ్గరికి వెళ్లి చూడగా గుర్తుతెలియని వ్యక్తులు ట్రాన్స్ఫార్మర్ లోపల ఉన్న కార్బన్ వైరు దాదాపు 500 లీటర్ల పైన ఆయిల్ దొంగిలించారని దొంగిలించిన వస్తువుల రేటు దాదాపు 5 లక్షల దాకా ఉంటదని ఈ స్థానంలో కొత్త ట్రాన్స్ఫార్మర్ బిగించాలంటే దాదాపు 11 లక్షలు ఖర్చు అవుతుందని రైతులు అంటున్నారు ఎండలో ముదరడంతో బోర్లు అడుగంటి పోవడం వల్ల చేతికొచ్చిన పంట ఎండిపోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఈరోజు అనగా మార్చి 31 మంగళవారం రోజు నెల్విడి లిఫ్టు లిఫ్ట్ దగ్గరికి సిపిఎం ప్రతినిధి బృందం మండ్ల రాజు సిపిఎం మదనాపూర్ మండల కార్యదర్శి వెంకట రాములు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు అజయ్ మండల నాయకులు ప్రసాద్ సత్యనారాయణకలిసి పరిశీలించడం జరిగింది వెంటనే దొంగతనం చేసిన వ్యక్తులను గుర్తించి కఠినంగా శిక్షించాలని పోయిన ట్రాన్స్ఫార్మర్ స్థానంలో కొత్త ట్రాన్స్ఫార్మర్ను ఏర్పాటు చేసి రైతుల పంటలు ఎండిపోకుండా ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన ఉందని ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి రైతులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు లేని పక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు

# శ్రీనిధి రికవరీలో చర్యలు తీసుకోవాలి

## కోటి దాటిన మొండి బకాయిలు.

## ప్రజావాణిలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం గారికి వినతిపత్రం అందజేయడం జరిగింది

## బి.మహేందర్ నాయుడు బీసీ పొలిటికల్ జేఏసీ మదనాపురం మండలఅధ్యక్షులు మాట్లాడుతూ.......




మదనాపురం ప్రతినిధి మార్చ్ 31 (ప్రజా ప్రతిభ)

వనపర్తి జిల్లా మదనాపురం మండలం పరిధిలోని17 గ్రామపంచాయతీలో గత పది సంవత్సరాలుగా శ్రీనిధి మొండి బకాయిలలో మండల మహిళా సమాఖ్య అధికారులు, బుక్ కీపర్లు వీరి చేతివాటన,నిర్లక్ష్యం వలన కొత్తవారికి రుణాలు అందకపోవడంతో అర్హులైన మహిళ అన్యాయం జరుగుతుంది. కావున అవినీతికి పాల్పడ్డారా? రికవరీ చేయడంలో నిర్లక్ష్యం చేస్తున్నారా అన్ని జిల్లా ఉన్నత అధికారులతో పూర్తిస్థాయిలో విచారణ జరిపించి మొండి బకాయిలను రికవరీ చేసి అవినీతి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము.పది పదిహేను రోజుల్లో ధాన్యం వరి కొనుగోలు సేకరణ జరుగుతుంది. కావున ఐకెపి మరియు పిఎసిఎస్ సెంటర్లు ఏర్పాటు అవుతాయి అన్ని గ్రామాల్లో ధాన్యం వరి కొనుగోలు కేంద్రాలలో అవినీతికి పాల్పడుతున్న మహిళా సంఘాలు బుక్కీ కిపర్లు రైస్ మిల్లర్ల నుంచి సివిల్ సప్లై వరకు కంప్యూటర్ ఆపరేటర్ వరకు చేతివాట. అవినీతికి పాల్పడుతున్నారు. 2010 నుండి 2025 వరకు మహిళా సంఘాలకు వచ్చే కమిషన్ డబ్బులు డిపాజిట్ చేయడం లేదు. కావున వచ్చిన డబ్బులను ప్రతి మహిళ సంఘానికి అందించడం లేదు. దీనిపై లోతైన విచారణ జరిపించి డబ్బులు అని రికవరీ చేసి అవినీతికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. వనపర్తి జిల్లాలో ప్రజల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకపోతుశీది బిసి పొలిటికల్ పొలిటికల్ జేఏసీ పనిచేస్తుందని ప్రజల సమస్యను అవినీతిపై అధికారుల తీరుపై పనిచేయడానికి గుర్తు చేశారు.

# మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల నిరోధానికి సమిష్టి కృషి

## -జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో కలెక్టర్, సీపీ వెల్లడి





నిజామాబాద్, బ్యూరో మార్చి 31 ( ప్రజా ప్రతిభ )

మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల రవాణా, విక్రయం, వినియోగంపై గట్టి నిఘా కొనసాగించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి, పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో మంగళవారం కలెక్టర్ అధ్యక్షతన మత్తు పదార్థాల నిరోధక కమిటీ జిల్లా స్థాయి సమావేశం జరిగింది. పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. మత్తు పదార్థాల నియంత్రణకు చేపట్టిన చర్యలపై చర్చించి, వాటి నిరోధానికి అవలంభించాల్సిన చర్యలపై అధికారులకు కలెక్టర్, సీపీ దిశానిర్దేశం చేశారు. గడిచిన రెండు మాసాలలో జిల్లాలో ఎక్సైజ్, పోలీస్ శాఖల అధ్వర్యంలో నిర్వహించిన దాడులు, పట్టుబడిన గంజాయి, అల్ప్రాజోలం ఇతర మత్తు పదార్థాలు, నమోదైన కేసుల గురించి అధికారులు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, యువతను, విద్యార్థులను మత్తుకు బానిసలుగా మారుస్తున్న మాదకద్రవ్యాల రవాణా, విక్రయాలపై ఉక్కుపాదం మోపాలని సూచించారు. పోలీస్, ఎక్సైజ్, రవాణా శాఖల సంయుక్త ఆధ్వర్యంలో కమిటీగా ఏర్పడి పక్కాగా కృషి చేయాలన్నారు.డ్రగ్స్ వాడకం వల్ల కలిగే దుష్పరిణామాల గురించి ప్రజలను చైతన్యపరచేందుకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. అన్ని పాఠశాలలు, కళాశాలల్లో ప్రహరీ క్లబ్స్, యాంటీ డ్రగ్ కమిటీలు క్రియాశీలక పాత్ర పోషించేలా చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. ఈ కమిటీలను బలోపేతం చేస్తూ పూర్తి స్థాయిలో అవి పని చేసేలా చూడాలన్నారు. కొంతమంది గర్భిణీ మహిళలు సైతం క్లోరోఫాం, డైజోఫాం, అల్ప్రాజోలం వంటి హానికారకమైన పదార్థాలను వినియోగిస్తూ తయారు చేసిన కల్తీ కల్లు సేవిస్తున్నట్లు సమాచారం ఉందని, ఇది వారి ఆరోగ్యాన్ని దెబ్బ తీయడంతో పాటు పుట్టబోయే బిడ్డ ఆరోగ్యం పై కూడా తీవ్ర దుష్ప్రభావం చూపుతుందని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని గర్భిణీ స్త్రీలు కల్తీ కల్లు బారిన పడకుండా గ్రామగ్రామాన అంగన్వాడి కార్యకర్తల ద్వారా అవగాహన కల్పించాలని సూచించారు. ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలలో సైతం మత్తు పదార్థాల గురించి ప్రజల్లో చైతన్యం పెంపొందించాలని సూచించారు. ప్రధాన రహదారుల పక్కన దాభాలలో విస్తృత తనిఖీలు నిర్వహించాలని ఫుడ్ సేఫ్టీ అధికారులను ఆదేశించారు. తద్వారా ఓపీఎం (నల్లమందు) వంటి వాటి వినియోగాన్ని గుర్తించి నియంత్రించవచ్చని సూచించారు. రెసిడెన్షియల్ స్కూళ్లు, కళాశాలల్లో విద్యార్థులకు రిసోర్స్ పర్సన్ల ద్వారా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, విద్యార్థులచే వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించేలా చూడాలన్నారు.మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలను రవాణా చేసే వారిని, వాటిని విక్రయిస్తున్న వారిని, వాటిని వినియోగిస్తున్న వారిని పక్కాగా గుర్తిస్తూ గట్టి నిఘా కొనసాగిస్తున్నామని పోలీస్ కమిషనర్ పి.సాయిచైతన్య తెలిపారు. ఇప్పటికే పలువురిని అరెస్టు చేశామని, ఇకపై మరింత కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. జిల్లాలో ఎక్కడైనా గంజాయి, క్లోరల్ హైడ్రేట్, డైజోఫామ్, అల్ప్రాజోలం వంటి మత్తు పదార్థాల రవాణా, విక్రయాలు జరుగుతున్నట్లు గమనిస్తే పోలీసులకు సమాచారం అందించాలని, టోల్ ఫ్రీ నెంబర్ 1908 కు కూడా ఫోన్ చేసి తెలియజేయవచ్చని సీ.పీ సూచించారు. మత్తును కలుగజేసే ఔషధాలు పక్కదారి పట్టకుండా, వాటి వినియోగం పై కూడా పర్యవేక్షణ జరపాలని జిల్లా ఔషధ నియంత్రణ విభాగం అధికారులకు సూచించారు. పాఠశాలలు, కళాశాలలకు 100 మీటర్ల దూరం లోపు సిగరెట్లు, గుట్కాలు వంటి విక్రయాలు జరుగకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ దిలీప్ కుమార్, ఆర్డీఓ రాజేంద్ర కుమార్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ మల్లారెడ్డి, డీఈఓ అశోక్, డిప్యూటీ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ దుర్గా ప్రమీల,.డీటీఓ ఉమా మహేశ్వరరావు, జిల్లా ఔషధ నియంత్రణ అధికారిణి శ్రీలత, డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ, డీడబ్ల్యూఓ పద్మ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనిధి రికవరీలో చర్యలు తీసుకోవాలి

### కోటి దాటిన మొండి బకాయిలు

### ప్రజావాణిలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం గారికి వినతిపత్రం అందజేయడం జరిగింది

### బి.మహేందర్ నాయుడు బీసీ పొలిటికల్ జేఏసీ మదనాపురం మండలఅధ్యక్షులు మాట్లాడుతూ.......



వనపర్తి జిల్లా మదనాపురం మార్చి 31 (ప్రజా ప్రతిభ)

మండలం పరిధిలోని17 గ్రామపంచాయతీలో గత పది సంవత్సరాలుగా శ్రీనిధి మొండి బకాయిలలో మండల మహిళా సమాఖ్య అధికారులు, బుక్ కీపర్లు వీరి చేతివాటన,నిర్లక్ష్యం వలన కొత్తవారికి రుణాలు అందకపోవడంతో అర్హులైన మహిళ అన్యాయం జరుగుతుంది. కావున అవినీతికి పాల్పడ్డారా? రికవరీ చేయడంలో నిర్లక్ష్యం చేస్తున్నారా అన్ని జిల్లా ఉన్నత అధికారులతో పూర్తిస్థాయిలో విచారణ జరిపించి మొండి బకాయిలను రికవరీ చేసి అవినీతి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము.పది పదిహేను రోజుల్లో ధాన్యం వరి కొనుగోలు సేకరణ జరుగుతుంది. కావున ఐకెపి మరియు పిఏసిఎస్ సెంటర్లు ఏర్పాటు అవుతాయి అన్ని గ్రామాల్లో ధాన్యం వరి కొనుగోలు కేంద్రాలలో అవినీతికి పాల్పడుతున్న మహిళా సంఘాలు బుక్కీ కిపర్లు రైస్ మిల్లర్ల నుంచి సివిల్ సప్లై వరకు కంప్యూటర్ ఆపరేటర్ వరకు చేతివాట. అవినీతికి పాల్పడుతున్నారు. 2010 నుండి 2025 వరకు మహిళా సంఘాలకు వచ్చే కమిషన్ డబ్బులు డిపాజిట్ చేయడం లేదు. కావున వచ్చిన డబ్బులను ప్రతి మహిళ సంఘానికి అందించడం లేదు. దీనిపై లోతైన విచారణ జరిపించి డబ్బులు అని రికవరీ చేసి అవినీతికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. వనపర్తి జిల్లాలో ప్రజల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకపోతుశీది బిసి పొలిటికల్ పొలిటికల్ జేఏసీ పనిచేస్తుందని ప్రజల సమస్యను అవినీతిపై అధికారుల తీరుపై పనిచేయడానికి గుర్తు చేశారు.

# ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ చేసిన సర్పంచ్



కోయిలకొండ మార్చ్ ప్రజా ప్రతిభ

కోయిలకొండ మండలం ఎల్లారెడ్డిపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు గ్రామ సర్పంచ్ సబవత్ అనసూయ బాల్ సింగ్ నాయక్ మంగళవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరిగిందన్నారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు త్వరితగతిన ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకోవాలన్నారు. గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఇండ్లు రాలేదని ఎవరు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలను ఆదుకోవడానికి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని గ్రామ సర్పంచ్ అనసూయ బాక్సింగ్ నాయక్ తెలిపారు. కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ యాదవ్, గ్రామ పెద్దలు వాలా నాయక్, పంచాయతీరాజ్ ఏఈ వెంకటేశ్వర్లు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ, వార్డు సభలను అట్టహాసంగా నిర్వహించాలి

### అమలవుతున్న సంక్షేమ పథకాలు, జూన్ 2 నుంచి అమలు చేయబోతున్న కొత్త పథకాల గురించి వివరించాలి

### జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క







నిజామాబాద్, బ్యూరో మార్చి 31 (ప్రజా ప్రతిభ)

ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఏప్రిల్ 2 నుంచి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న గ్రామ, వార్డు సభలను అట్టహాసంగా నిర్వహించాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సూచించారు. మంగళవారం సాయంత్రం ఆయన ప్రజాభవన్ నుంచి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమావేశంలో చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా తదితరులు పాల్గొన్నారు. గ్రామ, వార్డు సభలు నిర్వహించే క్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా ఒకే తరహాలో నిర్వహించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్లను డిప్యూటీ సీఎం ఆదేశించారు. ముఖ్యమంత్రి గారి సందేశం వినిపించి ఆ తర్వాత రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను చదివి వినిపించాలని సూచించారు. రైతు భరోసా లబ్ధిదారుల పేర్లు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల జాబితాను సాధ్యమైనంత వరకు గ్రామ సభలో చదివి వినిపించాలని ఆదేశించారు. ఇప్పటివరకు ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, జూన్ 2 నుంచి అందరికీ జీవిత బీమా అమలు చేయబోతున్న విషయాన్ని వివరించాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉదయం పూట అల్పాహారం అందించనున్న విషయాలను వివరించాలని దిశా నిర్దేశం చేశారు. అల్పాహారం కార్యక్రమంలో భాగంగా మూడు రోజుల పాటు గ్లాస్ పాలు, మూడు రోజుల పాటు రాగి జావా అందిస్తున్న విషయాన్ని వివరించాలన్నారు. ఇంటర్ కళాశాలల విద్యార్థులకు కొత్తగా మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తున్న విషయం అందరికీ అర్థమయ్యేలా తెలియజేయాలన్నారు. వీటిని వివరించే క్రమంలో సాంస్కృతిక శాఖ, పౌర సంబంధాల శాఖ సహాయ సహకారాలు తీసుకోవాలన్నారు. గ్రామ పంచాయతీలకు పెద్ద ఎత్తున నిధులు విడుదల చేస్తున్నామని, గ్రామాల వారీగా విడుదలైన నిధుల వివరాలను అందుబాటులో పెట్టుకుని గ్రామసభ రోజు ఆ గ్రామానికి ఎంత మేరకు నిధులు కేటాయించబడ్డాయి అనే వివరాలు ప్రకటించాలని అన్నారు. ప్రజా పాలన కార్యక్రమాన్ని విజయవంతం అవుతున్న తీరును ఎప్పటికప్పుడు చీఫ్ సెక్రటరీ, ప్రణాళికా శాఖ జిల్లా కలెక్టర్ ల నుంచి సమాచారం సేకరిస్తారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కేవలం సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకే పరిమితం కాకుండా మౌలిక సదుపాయాల అభివృద్ధి, సేవా రంగాన్ని అభివృద్ధి చేస్తూ ముందుకు పోతున్న విషయాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, గ్రామ వార్డు సభల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. ఉదయం 7.30 గంటల నుంచి 10.30 గంటల లోపు సభలు నిర్వహించేలా కార్యాచరణ రూపొందించి క్షేత్ర స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అధికారులను సమాయత్తం చేశామన్నారు. అన్ని వర్గాల ప్రజలను, ప్రజాప్రతినిధులను భాగస్వాములు చేస్తూ జిల్లాలో గ్రామ, వార్డు సభలను విజయవంతం చేస్తామని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు కిరణ్ కుమార్ దిలీప్ కుమార్, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, ఆర్డీఓ రాజేంద్ర కుమార్, డీపీఓ శ్రీనివాస్, సీపీఓ రతన్ తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తిలో త్రుటిలో తప్పిన ప్రమాదం

### రాజీవ్ చౌరస్తాలో రాజీవ్ గాంధీ విగ్రహంపై విరిగిపడ్డ సిగ్నల్ లైట్లు

### సమాచారం తెలుసుకున్న మార్కెట్ కమిటీ చైర్మన్

### హుటా హుటిన ఘటన స్థలం చేరుకున్న శ్రీనివాస్ గౌడ్

### రాజీవ్ గాంధీ విగ్రహం సురక్షితం

### సిగ్నల్ లైట్ల తొలగింపు





మహబూబునగర్ ప్రతినిధి/రవిశంకర్ మార్చి 31 (ప్రజా ప్రతిభ)

వనపర్తి జిల్లా కేంద్రంలో మంగళవారం ఉదయం ఆకస్మికంగా వీచిన గాలి దుంధారానికి రాజీవ్ చౌరస్తాలోని స్వర్గీయ మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ విగ్రహం పక్కనే ఏర్పాటుచేసిన ట్రాఫిక్ సిగ్నల్ లైట్లు ఒక్కసారిగా కుప్పకూలి మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ విగ్రహం పైన పడిన ఘటనపై స్పందిస్తూ వనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు శ్రీనివాస్ గౌడ్ తో పాటు వనపర్తి టౌన్ ఎస్సై హరిప్రసాద్ హుటాహుటిన అక్కడికి చేరుకొని రాజీవ్ గాంధీ విగ్రహానికి ఎలాంటి నష్టం జరగకుండా వెంటనే యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టి సిగ్నల్ లైట్లు అక్కడి నుంచి తొలగిస్తూ పట్టణ పోలీస్ స్టేషన్ కు తీసుకుపోయా. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ వనపర్తి రాజీవ్ చౌరస్తాలో మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ విగ్రహానికి ఎలాంటి నష్టం జరగకుండా పోలీసులతో పట్టు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆదేశాల మేరకు అక్కడికి చేరుకొని ఎవరికి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకున్నామని అన్నారు. ఆకస్మికంగా వచ్చిన గాలుల వల్ల రాజీవ్ చౌరస్తాలోని ట్రాఫిక్ సిగ్నల్ లైట్లు ఒక్కసారిగా రాజీవ్ గాంధీ విగ్రహం పై పడ్డా కూడా విగ్రహానికి ఎలాంటి నష్టం జరగకుండా చర్యలు చేపట్టడం జరిగిందని ఇందుకోసం సహకరించిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పోలీసులకు ప్రతి ఒక్కరికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నందిమల్ల యాదయ్య తో పాటు మున్సిపల్ చైర్మన్ మిడిదొడ్డి మాధవి ఎస్ ఎల్ ఎన్ రమేష్ 14వ వార్డ్ కౌన్సిలర్ శారద బ్రహ్మాచారి, కాంగ్రెస్ పార్టీ 23వ వార్డు నాయకుడు నాగరాజ్,

# న్యాయవాదుల రక్షణ చట్టం హర్షనీయం

### తెలంగాణలోని న్యాయవాదులకు పూర్తి రక్షణ

### ముఖ్యమంత్రి నిర్ణయం అభినందనీయం

### కొల్లాపూర్ మాజీ బార్ కౌన్సిల్ అధ్యక్షుడు పోతుల నాగరాజ్

మహబూబునగర్ ప్రతినిధి/రవిశంకర్ మార్చి 31 (ప్రజా ప్రతిభ)

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా న్యాయవాదులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు సమస్యలు వేధింపులు బెదిరింపులు, హత్యలు వెంటనే అరికట్టాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర న్యాయవాదుల సంఘం పిలుపుమేరకు ఉమ్మడి జిల్లాలోని అల్లంపూర్ నుండి తెలంగాణ సచివాలయం వరకు న్యాయవాదుల పాదయాత్రను డిమాండ్లను గుర్తిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి న్యాయవాదుల రక్షణ చట్టం 2026 తీసుకురావడం న్యాయవాదు లోకానికి గర్వకారణం అని నాగర్ కర్నూల్ జిల్లాలోని కొల్లాపూర్ బార్ అసోసియేషన్ న్యాయవాదుల సంఘం మాజీ అధ్యక్షుడు పోతుల నాగరాజ్ అభినందనలు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నిర్ణయం న్యాయవాద వృత్తికి ధర్మానికి ధర్మ చట్టానికి ఎంతో దోహదపడుతుందని అన్నారు. స్వల్ప కాలంలోనే న్యాయవాదుల డిమాండ్ ను పరిష్కరించిన ఏకైక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తప్ప మరొకరు లేరని ఆయన ఈ సందర్భంగా అన్నారు. న్యాయవాదుల న్యాయమైన డిమాండ్ల కోసం గత కొంతకాలం క్రితం న్యాయవాదులు చేసిన పోరాట ఫలితం దక్కిందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నిర్ణయానికి తెలంగాణ రాష్ట్ర కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం లోని మంత్రి జూపల్లి కృష్ణారావు తో పాటు రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వాకాటి శ్రీధర్ తో పాటు దేవరకద్ర ఎమ్మెల్యే మహబూబ్నగర్ ఎమ్మెల్యే నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే తో పాటు ప్రతి ఒక్కరికి కొల్లాపూర్ న్యాయవాదుల సంఘం నుంచి ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. న్యాయవాదులు వృత్తి ధర్మంగా న్యాయంగా పనిచేయాలని ఈ సందర్భంగా నాగరాజ్ పిలుపునిచ్చారు.



# అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తాం

## పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు..

## ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి

దేవరకద్ర ప్రతినిధి, మార్చి 30 ( ప్రజా ప్రతిభ )



కాంగ్రెస్ ప్రభుత్వం హయంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ అందిస్తూ పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్నారు. మంగళవారం మున్సిపాలిటీ కేంద్రంలోని తాహసిల్దార్ కార్యాలయం దగ్గర ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి చెక్కులు షాదీ ముబారక్ సీఎం ఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు ఒకటి ఒకటి నెరవేరుస్తూ వస్తుందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తున్న అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అందిస్తున్నటువంటి పథకాలను ప్రతి ఒక్క లబ్ధిదారు కూడా సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ నిరుపేద ప్రజల కోసం ఎల్లప్పుడూ అండగా ఉండి అన్ని విధాలుగా ఆడుకుంటున్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజలకు పథకాలు అందక నిరుపేద ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నటువంటి అభివృద్ధి పనులను చూసి ప్రజలు ఎంతో ఆశీర్వదిస్తున్నారన్నారు. విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలో ఉదయం అల్పారం వంటి పథకం కూడా ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం దేవరకద్ర కౌకుంట్ల మండలాలకు చెందిన లబ్ధిదాలకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ. అరవింద్ కుమార్ రెడ్డి. దేవరకద్ర, కౌకుంట్ల మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంజిల్ రెడ్డి రాఘవేందర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ కొండ దమయంతి గోవర్ధన్ రెడ్డి, వైస్ చైర్మన్ యుగంధర్ రెడ్డి, తాసిల్దార్ దీపిక,ఎంపీడీవో శ్రీనివాసరావు, మండల నాయకులు వివిధ గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి

## శేషజీవితం ప్రజాసేవకు అంకితం ఇవ్వాలి

## వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి

మహబూబునగర్ ప్రతినిధి/రవిశంకర్ మార్చి 31 (ప్రజా ప్రతిభ)



ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణ అనేది తప్పనిసరి అని పదవి విరమణ పొందిన ఉద్యోగులు వారి శేష జీవితాన్ని సంఘసేవవైపు మళ్లించాలని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.వనపర్తి ఎంపీడీవో గా విధులు నిర్వహిస్తూ పదవి విరమణ పొందిన రవీంద్ర బాబు పదవీ విరమణ కార్యక్రమానికి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన రవీంద్ర బాబు దంపతులను అలవాలతో సత్కరించి అభినందించారు.పదవి విరమణ పొందిన రవీంద్ర బాబు మంచి సేవా దృక్పథం కలిగిన వారిని పదవి విరమణ పొందిన తరువాత తనకు సేవ చేయాలనే ఉద్దేశం ఉంటే ఎమ్మెల్యేగా తన సహాయ సహకారాలు ఎప్పటికీ ఉంటాయని ఎమ్మెల్యే తెలిపారు.ఉద్యోగ సేవలో ఉత్తమంగా ఉన్నవారు సమాజ సేవలోను ఉన్నతంగా రాణిస్తారు అన్నారు.కార్యక్రమంలో అధికారులు ఉపాధ్యాయులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దేవరకద్ర మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి (ప్రజా ప్రతిభ )



దేవరకద్ర మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి సూచించారు. మంగళవారం దేవరకద్ర మున్సిపల్ కార్యాలయం లో నిర్వహించిన జనరల్ బాడీ సమావేశంలో స్థానిక మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లతో కలసి పాల్గొన్న ఎమ్మెల్యే. ఈ సందర్భంగా డ్రైనేజీ, స్ట్రీట్ లైట్స్, పారిశుద్ధ్య నిర్వహణ పనులు, సీసీ రోడ్లు, త్రాగునీరు, విద్యుత్, మౌలిక వసతులు తదితర అంశాలపై చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..ఇటీవల జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల్లో నూతనంగా ప్రజా ప్రతినిధులుగా ఎన్నికైన ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు. ఎన్నికల సమయంలో మీరు ప్రజలకు ఇచ్చిన హామీలు, ప్రజల ఇబ్బందులు తీర్చడానికి నిరంతరం కృషి చేయండి, నా వంతు పూర్తి సహకారం అందజేస్తా, అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలి. వేసవిని దృష్టిలో ఉంచుకుని, నీటి సమస్యలు తలెత్తకుండా, అధికారులు, ప్రజాప్రతినిధులు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి. నీటి సమస్యలను తీర్చడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది, ఎన్ని నిధులైన ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దమయంతి గోవర్ధన్ రెడ్డి, వైస్ చైర్మన్ యుగేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ నరేష్ బాబు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆర్టీసీకి పునర్జీవం

## మహిళా ఆర్థిక స్వావలంబనే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

## మహిళా భాగస్వామ్యంతో లాభాల బాటలో ఆర్టీసీ

## 2 సంవత్సరాల్లో ఆర్టీసీ బస్సుల్లో ఉచిత 290 కోట్ల మంది ప్రయాణం

## ఆర్టీసీకి సమకూరిన 10 వేల కోట్ల ఆదాయం

## ఆర్టీసీ లో ఉచిత ప్రయాణం ఎంతో ఉపయోగకరంగా ఉందనీ ఆనందం వ్యక్తం చేసిన మహిళలు

## నాడు ఆర్టీసీలో యూనియన్లను సంఘాలను అణిచివేతకు గురిచేసి ఉద్యోగులను ఇబ్బంది పెట్టింది బిఆర్ఎస్ ప్రభుత్వం

## నేడు ఆర్టీసీ ఉద్యోగులను కడుపులో పెట్టుకుని చూసుకుంటూ లాభాల బాటలో నడిపిస్తూ ఉద్యోగులు గల్లా ఎగరవేసుకుని బతికేలా చేస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం

వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి

మహబూబునగర్ ప్రతినిధి/రవిశంకర్ మార్చి 31 (ప్రజా ప్రతిభ)

మహిళా ఆర్థిక స్వావలంబననే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని, ఈ నేపద్యంలో ఆర్టీసీ లో మహిళలకు ఉచిత ప్రయాణం, మహిళా సమైక్య భాగస్వామ్యంతో ఆర్టీసీ బస్సులు కొనుగోలు చేపట్టి మహిళ ఆర్థిక అభివృద్ధికి ఎంతో ఉపయుక్తంగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.

99 రోజుల ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా వనపర్తి బస్టాండ్ లో చేపట్టిన లాభాల బాటలో ఆర్టీసీ కార్యక్రమంలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పాల్గొని మాట్లాడారు.కేవలం రెండు సంవత్సరాలలో 290 కోట్ల మంది మహిళలు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం చేశారని, ఇందుకు సంబంధించి పదివేల కోట్ల రూపాయల ఆదాయం ఆర్టీసీకి లభించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలనలో భాగంగా ఆర్టీసీకి పునర్జీవం వచ్చిందనినాడు బిఆర్ఎస్ పాలనలో దీనస్థితిలో ఉన్న ఆర్టీసీ నేడు వేలకోట్ల లాభాల బాటలో నడుస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.మహిళా సంఘాలకు ఆర్టీసీ అద్దె బస్సుల ద్వారా నెలకు 70000 ఆదాయం వస్తుందని తద్వారా మహిళలు ఆర్థిక స్వావలంబన పొందేందుకు ఆర్టీసీ ఎంతో ఉపయోగకరంగా మారిందని ఆయన తెలిపారు.రానున్న రోజుల్లో ప్రతి పల్లె ఆర్టీసీ బస్సు తిరిగేలా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు చేపట్టిందనిమహిళా సమైక్య ద్వారా కొనుగోలు చేసిన అద్దె బస్సులే ప్రతి మండలంలో ప్రతి గ్రామానికి తిరుగుతాయని తద్వారా గ్రామీణ ప్రజల రవాణా ఇక్కట్లు తొలగిపోవడమే కాకుండా మహిళా సంఘాలకు ఆర్థిక పరిపుష్టి చేకూరుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.సొంత ఇంట్లో చెల్లినే సరిగా చూసుకోలేని సన్నాసులు తెలంగాణ మహిళ మూర్తులను ఏ విధంగా గౌరవిస్తారు అని ఆయన ప్రశ్నించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే మహిళలు గౌరవించబడడంతో పాటు ఆర్థిక అభివృద్ధి సాధిస్తారు అన్నారు.వనపర్తి లో రోడ్డు వెడల్పు కార్యక్రమంలో భాగంగా మారుతి సు డిపో పక్కనగల మీరు వ్యాపారులను వెనక్కి జరిపించేలా ఆర్టిసి డిపో మేనేజర్ ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన సూచించారు.పట్టణ శివారులోని ఇరవై ఎకరాల్లో ఆర్టీసీ డిపోను నూతనంగా నిర్మించుకునేందుకు చర్యలు చేపట్టామని పట్టణంలోని నడిబొడ్డున ఉన్న ఈ డిపో స్థలంలో కమర్షియల్ వ్యాపార సంస్థలను ఏర్పాటు చేస్తే పట్టణానికి ఎంతో లాభంగా ఉంటుందని ఆయన అన్నారు.రూ. 200 ల కోట్లతో వనపర్తి ఆర్టీసీ బస్టాండ్ లో సిసి బెడ్ నిర్మాణానికి, అలాగే 1.20 కోట్లతో పెబ్బేరు బస్టాండ్ ఆవరణలో సీసీ బెడ్ నిర్మాణానికి నిధులు మంజూరై ఉన్నాయని వెంటనే పనులు చేపట్టే విధంగా చర్యలు చేపడతామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం దేశంలోనే తెలంగాణ ఆదర్శప్రాయంగా నిలుస్తుందని అందులో వనపర్తి మొదటి వరుసలో నిలిపేలా ప్రతి ఒక్కరం తోడ్పాటును అందించాలని ఎమ్మెల్యే కోరారు.అనంతరం ఆర్టిసిలో ప్రయాణం చేస్తూ తాము ఆర్థిక పరంగా కుటుంబానికి ఎంతగానో సహాయ సహకార అందిస్తున్నామని పలువురు మహిళలు కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ మధు గౌడ్, డిఆర్డిఓ ఉమాదేవి, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఇందిర, ఆర్టిసి డిఎం దేవేందర్ గౌడ్, పట్టణ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు దాతల విరాళాలు



నాగర్ కర్నూల్ ప్రతినిధి/శ్రీనివాస్/. మార్చి 31 (ప్రజా ప్రతిభ) :

వెల్దండ మండలంలోని బొల్లంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని చల్లపల్లి గ్రామంలో గల భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కొరకు తమ వంతుగా అదే గ్రామానికి చెందిన పకాడి జగదీశ్వర్(బొల్లంపల్లి రేషన్ డీలర్) రూ. 15 వేల రూపాయలు, వెల్దండ మండల మాదిగల ఐక్యవేదిక అధ్యక్షుడు దూళ్ళ సామెల్(గొల్లోనిపల్లి) రూ. 2 వేల రూపాయలు, మండల మాదిగల ఐక్యవేదిక మాజీ ప్రధాన కార్యదర్శి తలారి జంగయ్య(తలారి జంగయ్య) రూ. 1016/ రూపాయలను మంగళవారం మండల కేంద్రంలో అంబేద్కర్ కమిటీ సభ్యులు పకాడి. శశి కుమార్ కు అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు దాతలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. విగ్రహ ఆవిష్కరణకు దాతలు ముందుకు వచ్చి విరాళాలు అందజేయాలని కమిటీ సభ్యులు కోరారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పకాడి రామస్వామి, పడాల వెంకటేష్,పకాడి .అంజయ్య,పోలె అంజయ్య, పకాడి రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# నాగర్ కర్నూల్ జిల్లా నల్లమల్ల అటవీ ప్రాంతంలో జరిగే సలేశ్వరం జాతరకు పటిష్ట బందోబస్తు



నాగర్ కర్నూల్ ప్రతినిధి/శ్రీనివాస్/. మార్చి 31 (ప్రజా ప్రతిభ) :

జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ భద్రతా ఏర్పాట్లపై సమీక్షజాతరకు మొత్తం 326 మంది పోలీస్ సిబ్బంది నియామకంభక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కట్టుదిట్టమైన భద్రత చర్యలుఏప్రిల్ 01 నుండి 03 వరకు మాత్రమే భక్తులకు దర్శనానికి అనుమతి
నల్లమల్ల డీప్ ఫారెస్ట్ ప్రాంతంలో జాగ్రత్తలు పాటించాలని సూచనరాత్రి వేళల్లో కాకుండా పగటి సమయంలోనే దర్శనం చేసుకోవాలని విజ్ఞప్తిభక్తులు తప్పనిసరిగా వాటర్ బాటిళ్లు వెంట తీసుకెళ్లాలని సూచనఅడిషనల్ ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో ఏర్పాట్లుఅచ్చంపేట డిఎస్పీ శ్రీనివాసులు, సీఐ నాగరాజు పాల్గొన్నారుఅచ్చంపేట సబ్ డివిజన్‌కు చెందిన పోలీస్ అధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు

# డీఎంహెచ్ఓ ఆకస్మిక తనిఖీ

నాగర్ కర్నూల్ ప్రతినిధి/శ్రీనివాస్/. మార్చి 31 (ప్రజా ప్రతిభ) :



పెద్దకొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిశీలన నాగర్ కర్నూల్ జిల్లా వైద్యాధికారి డా. రవికుమార్ మంగళవారం సాయంత్రం ఆకస్మికంగా సందర్శన ఆసుపత్రిలోని అన్ని రికార్డుల పరిశీలన వైద్యులు, సిబ్బందికి తగు సూచనలు ఎండాకాలం జాగ్రత్తలపై హెచ్చరి కలు ఉదయం 10 నుంచి సాయంత్రం 4 వరకు బయటకు వెళ్లవద్దని సూచనబయటికి వెళ్లినపుడు తెల్ల దుస్తులు ధరించాలని సూచనకార్యక్రమంలో డా. నారాయణస్వామి పాల్గొన్నారుసిహెచ్ఏ శ్రీనివాసులు, స్టాఫ్ నర్స్ భాగ్యమ్మ హాజరుఫార్మసిస్ట్ సంపత్ కుమార్, ల్యాబ్ టెక్నీషియన్ శ్రీకాంత్ పాల్గొన్నారు సిబ్బంది అలివేలమ్మ తదితరులు పాల్గొన్నారు

# రంగారెడ్డి జిల్లా - ఆమనగల్‌లో దారుణ ఘటన



నాగర్ కర్నూల్ ప్రతినిధి/శ్రీనివాస్/. మార్చి 31 (ప్రజా ప్రతిభ) :

ఆమనగల్‌లో విషాదకర ఘటన చోటుచేసుకుందిమద్యం మత్తులో భర్త మృగంగా మారి కుటుంబంపై దాడిభార్యపై దాడి చేసి అక్కడికక్కడే హత్య కుమారుడు కూడా దాడిలో ప్రాణాలు కోల్పోయాడు కూతురిపై తీవ్రంగా దాడి -- పరిస్థితి విషమం గాయపడిన బాలికను ఆసుపత్రికి తరలింపు స్థానికంగా కలకలం రేపిన సంఘటన ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభం...

# గ్రామ అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి

## దివెల్దండ గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్.

నాగర్ కర్నూల్ ప్రతినిధి/శ్రీనివాస్/. మార్చి 31 (ప్రజా ప్రతిభ) :



గ్రామ అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని 7వ వార్డు ముదిరాజ్ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను భూమి పూజ చేసి ప్రారంభించారు. అంతకు ముందు గ్రామంలోని 9 వార్డులో కొత్త బోరు మోటారును బిగించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బస్నమోని శ్రీనివాస్, పంచాయితీ కార్యదర్శి గిరి గౌడ్, వార్డు సభ్యులు మారేపల్లి మంజుల శ్రీను, ముదికొండ కవిత రమేష్ , పిల్లి దేవేందర్, ఎస్ శేఖర్, మాసుల బాలరాజు, జంగిలి ఆనంద్, నాయకులు కొయ్యల పుల్లయ్య ,క్యాసరపు మల్లేష్,ఈదులపల్లి శ్రీనివాస్, బాదేపల్లి రామకృష్ణ,సాదమోని శ్రీనివాస్, అన్నెపు వెంకటయ్య, సురేష్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఇండిగో ఎయిర్‌లైన్స్ నూతన సీఈవోగా విల్లీ వాల్ష్..



**న్యూఢిల్లీ:** ఇండిగో ఎయిర్‌లైన్స్ నూతన సీఈవోగా విల్లీ వాల్ష్ నియామకమయ్యారు. ఈ విషయాన్ని ఇండిగో సంస్థ అధికారికంగా వెల్లడించింది. ఈ సంస్థ సీఈవోగా ఉన్న పీటర్ ఎల్బర్స్ ఇటీవల తన పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. దీంతో కొత్త సీఈవో కోసం చూసిన సంస్థ.. విల్లీ వాల్ష్‌ను నియమించుకుంది. విల్లీ వాల్ష్ గతంలో బ్రిటీష్ ఎయిర్‌వేస్, ఐఏజీ సంస్థలకు సీఈవోగా పని చేశారు. ప్రస్తుతం డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఇంటర్నేషనల్ ఎయిర్ ట్రాన్స్‌పోర్ట్ అసోసియేషన్ (ఐఏటీఏ)గా వ్యవహరిస్తున్నారు.

ఆయన నియామకంపై ఇండిగో ఛైర్మన్ విక్రమ్ సింగ్ మెహతా స్పందించారు. విల్లీ తమ సంస్థలో చేరడంపై హర్షం వ్యక్తం చేశారు. ఎయిర్‌లైన్స్ విభాగంలో ఎన్నో విజయాలు అందుకున్న విల్లీ వాల్ష్ తమ సంస్థకు నాయకత్వం వహించనుండటం ఆనందంగా ఉందన్నారు. అలాగే, ఇండిగోలో తన చేరికపై విల్లీ వాల్ష్ కూడా ప్రకటన చేశారు. ఇండిగో సంస్థను నడిపించబోతుండటంపై సంతోషం వ్యక్తం చేశారు. ఈ సంస్థకు గొప్ప పునాది, గుర్తింపు ఉందని, సంస్థ కోసం బాధ్యతతో పని చేస్తానని తెలిపారు. ఈ రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా సంస్థను నడిపించడానికి కృషి చేస్తానని వెల్లడించారు. ప్రస్తుతం ఐఏటీఏలో పని చేస్తున్న విల్లీ వాల్ష్ ఈ సంస్థలో తన పదవీకాలాన్ని ఈ ఏడాది జూలై 31 వరకు నిర్వహిస్తారు. ఆ తర్వాత ఆగస్టు 3 నుంచి ఆయన ఇండిగో సీఈవోగా బాధ్యతలు స్వీకరిస్తారు. ఇంతకుముందు సీఈవోగా పని చేసిన పీటర్ ఎల్బర్స్ ఇటీవలే రాజీనామా చేశారు. గత ఏడాది డిసెంబర్‌లో ఇండిగో విమానాలు చాలారోజులపాటు క్యాన్సిల్ అయిన సంగతి తెలిసిందే. దీంతో సంస్థపై చాలా విమర్శలు వచ్చాయి. ఈ నేపథ్యంలోనే ఆయన తన పదవికి రాజీనామా చేశారు. నిజానికి ఆయన పదవీ కాలం ఇంకా 18 నెలలు ఉంది.

## కేంద్ర ఉద్యోగులకు శుభవార్త..

**8వ వేతన సంఘం ఏర్పాటు..**

**జీతాలు భారీగా పెరిగే ఛాన్స్!**



**న్యూఢిల్లీ:** కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న 8వ కేంద్ర వేతన సంఘాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ కమిషన్ తన సిఫార్సులను సమర్పించేందుకు 18 నెలల గడువు విధించింది. దీంతో లక్షలాది మంది ఉద్యోగుల జీతభత్యాలు, పెన్షన్ల సవరణకు మార్గం సుగమమైంది. కొత్త వేతనాలు 2026 జనవరి 1 నుంచి అమల్లోకి వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి.

ఈ విషయాన్ని కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి పార్లమెంటులో అధికారికంగా ధ్రువీకరించారు. 2025 నవంబర్ 3న 8వ వేతన సంఘాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన ఒక లిఖితపూర్వక సమాధానంలో తెలిపారు. జీతాలు, అలవెన్సులు, పెన్షన్ నిర్మాణం వంటి పలు అంశాలపై ఈ కమిషన్ సమీక్షించి, 18 నెలల్లోగా ప్రభుత్వానికి తన నివేదికను సమర్పిస్తుందని వివరించారు. నివేదిక రావడానికి 2027 మధ్యకాలం పట్టే అవకాశం ఉన్నప్పటికీ, గత సంప్రదాయం ప్రకారం 2026 జనవరి 1 నుంచే బకాయిలతో సహా కొత్త జీతాలను వర్తింపజేయవచ్చని అధికారులు సూచిస్తున్నారు.

### ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్‌దే కీలక పాత్ర

ఈ వేతన సవరణలో 'ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్' అత్యంత కీలకం కానుంది. ఉద్యోగులందరి మూల వేతనాన్ని ఒకేసారి పెంచడానికి ఈ గుణకాన్నే ఉపయోగిస్తారు. 7వ వేతన సంఘం 2.57 ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్‌ను సిఫార్సు చేయగా, దానిని ప్రభుత్వం ఆమోదించింది. దీంతో అప్పుడు కనీస మూల వేతనం రూ. 7,000 నుంచి రూ. 18,000కు పెరిగింది. గరిష్ఠ వేతనం రూ. 2.5 లక్షలకు చేరింది.

ఒకవేళ 8వ వేతన సంఘం కూడా ఇదే 2.57 ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్‌ను కొనసాగిస్తే, ప్రస్తుతం రూ. 18,000గా ఉన్న కనీస మూల వేతనం సుమారు రూ. 46,000కు పెరిగే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. అయితే, ఉద్యోగుల ఆకాంక్షలు, ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి మధ్య సమతుల్యం సాధించాల్సి ఉంటుందని ఓ సీనియర్ అధికారి పేర్కొన్నారు.

ప్రభుత్వం సాధారణంగా ప్రతి 10 సంవత్సరాలకు ఒకసారి వేతన సంఘాన్ని ఏర్పాటు చేస్తుంది. 7వ వేతన సంఘం గడువు 2025 డిసెంబర్ 31తో ముగియడంతో ఈ కొత్త కమిషన్‌ను నియమించారు. మూల వేతనంతో పాటు ఇతర అలవెన్సులు, ప్రస్తుతం 3 శాతంగా ఉన్న వార్షిక ఇంక్రిమెంట్లు, పెన్షన్ విధానంపైనా ఈ కమిషన్ తన సిఫార్సులను అందించనుంది. కమిషన్ నివేదిక, ప్రభుత్వ ఆమోదం తర్వాతే జీతాలు ఎంతమేర పెరుగుతాయనే దానిపై పూర్తి స్పష్టత రానుంది.

## హర్మూజ్ జలసంధిలో టోల్ వసూలు..

**కీలక ప్రణాళికకు ఇరాన్ ఆమోదం**



**న్యూఢిల్లీ:** పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ, ఇరాన్ సంచలన నిర్ణయం తీసుకుంది. వ్యూహాత్మకంగా కీలకమైన హర్మూజ్ జలసంధిపై పూర్తి నియంత్రణ సాధించే దిశగా అడుగులు వేసింది. ఈ జలసంధి గుండా వెళ్లే నౌకలపై టోల్ విధించడంతో పాటు అమెరికా, ఇజ్రాయెల్ నౌకలను నిషేధించడం వంటి అంశాలతో కూడిన 'హర్మూజ్ జలసంధి నిర్వహణ ప్రణాళిక'కు ఇరాన్ పార్లమెంట్ సెక్యూరిటీ కమిటీ ఆమోదం తెలిపింది.

ఈ కొత్త ప్రణాళిక ప్రకారం హర్మూజ్ జలసంధిలో భద్రతా ఏర్పాట్లు, నౌకల భద్రత, పర్యావరణ పరిరక్షణ, ఆర్థికపరమైన అంశాలపై ఇరాన్ దృష్టి సారించనుంది. ముఖ్యంగా ఈ జలసంధి గుండా ప్రయాణించే నౌకల నుంచి ఇరాన్ కరెన్సీ 'రియాల్' రూపంలో టోల్ వసూలు చేయనున్నారు. అమెరికా, ఇజ్రాయెల్‌తో పాటు ఇరాన్‌పై ఏకపక్ష ఆంక్షలు విధిస్తున్న దేశాల నౌకలను కూడా ఈ జలసంధిలోకి అనుమతించబోమని ప్రణాళికలో స్పష్టంగా పేర్కొన్నారు. జలసంధిపై ఇరాన్ సార్వభౌమాధికారాన్ని, సాయుధ బలగాల పాత్రను బలోపేతం చేయడం, చట్టపరమైన ఫ్రేమ్‌వర్క్ రూపకల్పనలో ఒమన్‌తో సహకరించడం వంటివి కూడా ఈ ప్రణాళికలో భాగమని ఐఆర్ఐబీ నివేదిక తెలిపింది.

# కూపర్ కనోలీ సూపర్ షో..

**గుజరాత్‌పై పంజాబ్ థ్రిల్లింగ్ విక్టరీ**



**ఛండీఘర్:** ఐపీఎల్ 2026లో పంజాబ్ కింగ్స్ అదిరిపోయే బోణీ కొట్టింది. ఆఖరి ఓవర్ వరకు ఉత్కంఠభరితంగా సాగిన మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్‌పై 3 వికెట్ల తేడాతో థ్రిల్లింగ్ విజయాన్ని అందుకుంది. 163 పరుగుల లక్ష్య ఛేదనలో పంజాబ్ మిడిల్ ఆర్డర్ కుప్పకూలినా, యువ ఆటగాడు కూపర్ కనోలీ (44 బంతుల్లో 72 నాటౌట్; 5 ఫోర్లు, 5 సిక్సర్లు) అద్భుతమైన ఇన్నింగ్స్‌తో ఒంటిచేత్తో జట్టును గెలిపించాడు. కీలక సమయంలో జేవియర్ బార్ట్‌లెట్ (5 బంతుల్లో 11 నాటౌట్) మెరుపులు మెరిపించడంతో మరో 5 బంతులు మిగిలి ఉండగానే పంజాబ్ విజయాన్ని అందుకుంది.
టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న పంజాబ్ కింగ్స్, గుజరాత్ టైటాన్స్‌ను కట్టడి చేసింది. శుభ్‌మన్ గిల్ (39), జోస్ బట్లర్ (38) రాణించడంతో గుజరాత్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 162 పరుగులు చేసింది. పంజాబ్ బౌలర్లలో విజయ్‌కుమార్ వైశ్యాఖ్ 3 వికెట్లతో సత్తా చాటగా, యజువేంద్ర చాహల్ 2 వికెట్లు పడగొట్టాడు.
అనంతరం లక్ష్య ఛేదనకు దిగిన పంజాబ్‌కు ఓపెనర్ ప్రభ్‌సిమ్రన్ సింగ్ (24 బంతుల్లో 37; 4 సిక్సర్లు) మెరుపు ఆరంభాన్ని ఇచ్చాడు. అయితే అతను ఔటయ్యాక పంజాబ్ ఇన్నింగ్స్ ఒక్కసారిగా తడబడింది. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (18) మినహా మిగతా బ్యాటర్లు విఫలమయ్యారు. 118 పరుగులకే 6 వికెట్లు కోల్పోయి పంజాబ్ పీకల్లోతు కష్టాల్లో పడింది. ఈ దశలో క్రీజులో పాతుకుపోయిన కూపర్ కనోలీ, గుజరాత్ బౌలర్లపై ఎదురుదాడికి దిగాడు. ఒకవైపు వికెట్లు పడుతున్నా ఏమాత్రం ఒత్తిడికి గురికాకుండా సంయమనంతో ఆడుతూనే, వీలు చిక్కినప్పుడల్లా బౌండరీలు, సిక్సర్లు బాదుతూ స్కోరు బోర్డును ముందుకు నడిపించాడు.
ఆఖరి ఓవర్లలో మ్యాచ్ తీవ్ర ఉత్కంఠను రేపింది. చివర్లో మార్కో యాన్సెన్ (9) ఔటవ్వడంతో పంజాబ్ శిబిరంలో ఆందోళన మొదలైంది. అయితే కనోలీకి జత కలిసిన బార్ట్‌లెట్ ఒక సిక్సర్ బాది సమీకరణాన్ని సులభతరం చేశాడు. దీంతో పంజాబ్ 19.1 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించి ఈ సీజన్‌లో తమ తొలి విజయాన్ని ఘనంగా నమోదు చేసింది. గుజరాత్ బౌలర్లలో ప్రసిద్ధ్ కృష్ణ 3 వికెట్లు తీసినా ఫలితం లేకపోయింది. కనోలీ అసాధారణ పోరాట పటిమతో పంజాబ్‌కు చిరస్మరణీయ విజయాన్ని అందించాడు.

## టీ20 లీగ్‌లో బాల్ ట్యాంపరింగ్.. పాకిస్థాన్ క్రికెటర్‌పై నిషేధం..!



**ఇస్లామాబాద్:** స్వదేశంలో జరగుతున్న టీ20 లీగ్‌లో బాల్ ట్యాంపరింగ్‌కు పాల్పడిన పాకిస్థాన్ ఆటగాడు ఫఖర్ జమాన్‌పై నిషేధం పడింది. పాకిస్థాన్ సూపర్ లీగ్ నియమావళిని ఉల్లంఘించిన అతడు రెండు మ్యాచ్‌లకు దూరమయ్యాడు. ఈ విషయాన్ని మంగళవారం ఆ దేశ క్రికెట్ బోర్డు వెల్లడించింది. బంతి ఆకృతిని మార్చేందుకు ప్రయత్నించిన ఫఖర్ ఆర్టికల్ 2.14ను అతిక్రమించాడు. దాంతో, అతడిపై రెండు మ్యాచ్‌ల నిషేధం విధించింది పాక్ బోర్డు.

అసలేం జరిగిందంటే.. పాకిస్థాన్ ప్రీమియర్ లీగ్‌లో లాహోర్ క్వాలండర్స్ జట్టుకు ఫఖర్ జమాన్ ఆడుతున్నాడు. మార్చి 29న కరాచీ కింగ్స్‌తో మ్యాచ్ సమయంలో అతడు బాల్ ట్యాంపరింగ్‌కు పాల్పడ్డాడు. ఈ విషయాన్ని గుర్తించిన అంపైర్లు లాహోర్ జట్టుకు 5 పరుగుల జరిమానా విధించడంతో పాటు కొత్త బంతిని తీసుకున్నారు. ఫఖర్ తీరును తప్పుబట్టిన అంపైర్లు షాహిద్ సైకత్, ఫైజల్ ఖాన్ అఫ్రీది.. టీవీ అంపైర్ అసిఫ్ యాకూబ్, ఫోర్త్ అంపైర్ తారీక్ రషీద్‌లు క్రమశిక్షణ కమిటీకి ఫిర్యాదు చేశారు.

అయితే.. ఫఖర్ మాత్రం తాను ఏ తప్పు చేయలేదని బుకాయించాడు. దాంతో, అతడిపై క్రమశిక్షణ కమిటీ విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా అతడు బాల్ ట్యాంపరింగ్‌కు పాల్పడిన ఆధారాలు చూపించిన అంపైర్లు.. రెండు మ్యాచ్‌ల నిషేధం విధించారు. దాంతో, ఏప్రిల్ 3న ముల్తాన్ సుల్తాన్స్, ఏప్రిల్ 9న ఇస్లామాబాద్ యునైటెడ్ మ్యాచ్‌లకు ఈ స్టార్ బ్యాటర్ దూరం కానున్నాడు.

## బీజేపీలో చేరిన టెన్నిస్ లెజెండ్ లియాండర్ పేస్



**న్యూఢిల్లీ:** భారతీయ టెన్నిస్ క్రీడాకారుడు, లెజెండరీ ప్లేయర్ లియాండర్ పేస్ సోమవారం భారతీయ జనతా పార్టీలో చేరారు. ఆ పార్టీ సీనియర్ నేతలు, కేంద్ర మంత్రులు కిరణ్ రిజిజు సమక్షంలో లియాండర్ పార్టీలో చేరారు. పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పేస్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. కొన్ని రోజుల క్రితం బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్‌ను కోల్‌కతాలో పేస్ కలిశారు.దీంతో టెన్నిస్ స్టార్ బీజేపీలో చేరుతారన్న ఊహాగానాలు వినిపించాయి. 2021లో లియాండర్ పేస్ తృణమూల్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. 2022 గోవా ఎన్నికల్లో అతను ఆ పార్టీ తరపున ప్రచారం నిర్వహించాడు. కానీ పేస్ ఆ ఎన్నికల్లో ప్రత్యక్షంగా పోటీపడలేదు. బీజేపీలో చేరిన తర్వాత పేస్ మాట్లాడారు. తన జీవితంలోని 40 ఏళ్ల పాటు దేశానికి ఆడానని, అనేక టోర్నీల్లో దేశానికి ప్రాతినిధ్యం వహించానని, డేవిస్ కప్, ఒలింపిక్స్‌లో ఆడి తనకు, తన కుటుంబానికి, దేశానికి గౌరవాన్ని తీసుకువచ్చినట్లు చెప్పారు. ఇప్పుడు కొత్త ఫీల్డ్‌లోకి ఎంటర్ అవుతున్నానని, తన సోదరులు తనకు బాధ్యతను అప్పగించారని, ఈ దేశానికి, యువతకు సేవ చేయాలని ఉందన్నారు. ప్రజాసేవ బాధ్యతలు అప్పగించిన ప్రధాని మోదీ, మంత్రి అమిత్ షా, నతిన్ నబిన్‌లకు ఆయన థ్యాంక్స్ చెప్పారు.

# ఈడెన్ గార్డెన్స్‌లో టెస్టులకు బ్రేక్..

**గంగూలీ రియాక్షన్ ఇదే..!**



**కోల్‌కతా:** భారత్‌లో టెస్టు మ్యాచ్‌లకు కొన్ని మైదానాలు కేరాఫ్. ప్రతి సిరీస్‌లో కచ్చితంగా ఆయా స్టేడియాల్లో మ్యాచ్‌లు ఉండేలా భారత క్రికెట్ నియంత్రణ మండలి షెడ్యూల్ ప్రకటిస్తుంది. ఈ లెక్కన కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో మ్యాచ్ ఉండి తీరుతుంది. అయితే.. ఈసారి 2026-27 షెడ్యూల్‌లో ఈడెన్‌ను కాదని మిగతా వేదికలకు మ్యాచ్‌లు కేటాయించింది బీసీసీఐ. దాంతో, ఈ విషయంపై రగడ మొదలైంది. అయితే.. ఈ అంశంపై బెంగాల్ క్రికెట్ సంఘం అధ్యక్షుడు సౌరభ్ గంగూలీ మాత్రం సానుకూలంగా స్పందించాడు.

టెస్టు క్రికెట్‌ను మరిన్ని మైదానాలకు విస్తరించాలని బీసీసీఐ భావిస్తోంది. ఈ క్రమంలోనే 2026-27 సీజన్‌లో భారత జట్టు ఐదు టెస్టులు ఆడనుంది. ఆశ్చర్యంగా వాంఖడే స్టేడియం(ముంబై), ఈడెన్ గార్డెన్స్(కోల్‌కతా)లు మాత్రం వేదికలుగా ఎంపికవ్వలేదు. దాంతో, ఘన చరిత్ర కలిగిన ఈ రెండు మైదానాల్లో మ్యాచ్‌లు ఆడించకపోవడంపై విమర్శలు వెల్లువెత్తాయి. అయితే.. టెస్టు మ్యాచ్‌లను మిగతా వేదికల్లో జరపడం శుభపరిణామం అని క్యాబ్ అధ్యక్షుడు సౌరభ్ గంగూలీ అన్నాడు.

'ఈడెన్ గార్డెన్స్‌లో పెద్ద టెస్ట్ మ్యాచ్‌లు జరగడం గొప్పగా అనిపిస్తుంది. మాజీ ఆటగాడిగా, బెంగాల్ క్రికెట్ సంఘం అధ్యక్షుడిగా ఈ మైదానంలో మ్యాచ్‌లు నిర్వహించడానికి ప్రయత్నిస్తా. అయితే.. దక్షిణాఫ్రికాతో టెస్టు మ్యాచ్, ఆపై టీ20 ప్రపంచకప్, ఇప్పుడు ఐపీఎల్ మ్యాచ్‌లు ఈడెన్ గార్డెన్స్‌లో జరుగుతున్నాయి. ఈడెన్‌లో ఎక్కువ మ్యాచ్‌లు ఆడించాలని నేను అనుకుంటాను. కానీ, అదే సమయంలో ఇతర మైదానాల్లో కూడా మ్యాచ్‌లు జరగాలిగా' అని గంగూలీ పేర్కొన్నాడు. వచ్చే ఏడాది ఆరంభంలో బోర్డర్ -- గవాస్కర్ ట్రోఫీలో భారత్, ఆస్ట్రేలియా ఐదు టెస్టులు ఆడనున్నాయి. జనవరి 21 నుంచి మొదలయ్యే ఈ సిరీస్ మ్యాచ్‌లను నాగ్‌పూర్, చెన్నై, గువాహటి, రాంచీ, అహ్మదాబాద్‌లో నిర్వహించనున్నారు.




# కథనార్‌తో మళ్లీ బలమైన పాత్రలో అనుష్క

## ట్రైలర్ విడుదల చేసిన చిత్రబృందం

**టాకీస్:** టాలీవుడ్ స్టార్ హీరోయిన్ అనుష్క శెట్టి 'బాహుబలి' తర్వాత సినిమాల ఎంపికలో జాగ్రత్తగా ముందుకు సాగుతున్న సంగతి తెలిసిందే. అడపాదడపా సినిమాలు చేస్తూ వస్తున్న ఆమె ఇటీవల 'ఘాటీ' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చినా ఆశించిన విజయాన్ని అందుకోలేకపోయింది. అయితే ఇప్పుడు భారీ అంచనాల మధ్య మలయాళంలో తెరకెక్కుతున్న పీరియాడిక్ మూవీ 'కథనార్'తో మరోసారి ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది.శ్రీ గోకులం మూవీస్ బ్యానర్‌పై గోకులం గోపాలన్ నిర్మాణంలో, దర్శకుడు రోజిన్ థామస్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో అనుష్కతో పాటు జయసూర్య, ప్రభుదేవ , సనూప్ సన్, వినీత్, శాండీ మాస్టర్, హరీష్ ఉత్తమన్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. మలయాళంలో రూపొందుతున్న ఈ సినిమాను పాన్ ఇండియా స్థాయిలో తెలుగు, తమిళం, కన్నడ, హిందీ భాషల్లో విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. తాజాగా విడుదలైన 'కథనార్' ట్రైలర్ ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. విజువల్స్, సెట్టింగ్స్, పీరియాడిక్ బ్యాక్‌డ్రాప్ సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. ట్రైలర్‌లో అనుష్క కనిపించిన తీరు, ఆమె పాత్రలో ఉన్న గంభీరత, మిస్టరీ ఎలిమెంట్స్ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. ప్రత్యేకంగా చెప్పాలంటే, ఈ సినిమాలో ఫాంటసీ, హారర్, థ్రిల్లర్ అంశాలను మేళవించి రూపొందించినట్లు ట్రైలర్ ద్వారా స్పష్టమవుతోంది. హాలీవుడ్ స్థాయి విజువల్ ఎఫెక్ట్స్‌తో ఈ సినిమాను రూపొందిస్తున్నట్లు మేకర్స్ చెబుతున్నారు. దీంతో ఈ ప్రాజెక్ట్‌పై అంచనాలు మరింత పెరిగాయి. 'కథనార్'తో అనుష్క మళ్లీ బలంగా కంబ్యాక్ ఇవ్వాలని అభిమానులు కోరుకుంటున్నారు.

# 2న రామాయణ టీజర్ విడుదల



బాలీవుడ్ స్టార్ హీరో రణబీర్ కపూర్ ప్రధాన పాత్రలో ప్రముఖ దర్శకుడు నితీష్ తివారీ తెరకెక్కిస్తున్న పౌరాణిక చిత్రం 'రామాయణ'. దాదాపు రూ.3000 కోట్ల బ్జడెట్‌తో రాబోతున్న ఈ చిత్రం దీపావళి కానుకగా ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా.. తాజాగా ఈ సినిమా టీజర్‌కు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ క్లియరెన్స్ ఇచ్చింది. ఈ చిత్రం నుంచి 'రామ' పేరుతో రాబోతున్న ఈ టీజర్ విడుదలకు ముందు సెన్సార్ బోర్డు నుంచి గ్రీన్ సిగ్నల్ రావడంతో ఏప్రిల్ 2న టీజర్ విడుదల చేయడానికి మార్గం సుగమమైంది. దీనితో పాటు ఈ టీజర్ నిడివికి సంబంధించిన వివరాలు కూడా వెల్లడయ్యాయి. ప్రస్తుతం అందుతున్న సమాచారం ప్రకారం, 'రామ' టీజర్ రన్‌టైమ్ 2 నిమిషాల 38 సెకన్లుగా ఉంది. ఈ టీజర్‌కు సెన్సార్ బోర్డు యూనివర్సల్ రేటింగ్ ఇచ్చింది, దీంతో ఈ టీజర్‌ను అన్ని వయసుల వారు థియేటర్‌లలో వీక్షించవచ్చు. ఇప్పటివరకు చిత్రబృందం కేవలం టైటిల్ వీడియోతో పాటు 3 నిమిషాల 3 సెకన్ల నిడివి గల 'రామాయణ: ది ఇంట్రడక్షన్' అనే క్లిప్‌ను మాత్రమే పంచుకుంది. భారీ వీఎఫ్ఎక్స్ హంగులతో కూడిన ఆ వీడియోలో శ్రీరాముడిగా రణబీర్ కపూర్, రావణుడిగా కన్నడ స్టార్ యష్ లుక్‌లకు సంబంధించిన ఫస్ట్ లుక్‌లను చూపించారు.అయితే ఇప్పుడు రాబోతున్న టీజర్ ఎలా ఉండబోతుందని అందరూ ఆసక్తికరంగా ఎదురుచూస్తున్నారు. ఇక ఈ దృశ్యకావ్యం 2026 నవంబర్‌లో దీపావళి కానుకగా ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.

# యూట్యూబ్‌లో ధురంధర్-2

## ఫిర్యాదుతో తొలగించిన నిర్వాహకులు

**టాకీస్:** బాలీవుడ్ నటుడు రణవీర్ సింగ్ ప్రధాన పాత్రలో, ఆదిత్య ధర్ దర్శకత్వంలో తెరకెక్కిన భారీ యాక్షన్ స్పై థ్రిల్లర్ చిత్రం 'ధురంధర్ 2' పైరసీ ఉచ్చులో చిక్కుకుంది. బాక్సాఫీస్ వద్ద రికార్డు వసూళ్లతో



దూసుకుపోతున్న ఈ చిత్రం.. యూట్యూబ్‌లో లీక్ కావడం కలకలం రేపుతుంది. ప్రస్తుతం థియేటర్లలో విజయవంతంగా నడుస్తున్న ఈ సినిమా పూర్తి నిడివి గల పైరేటెడ్ వెర్షన్‌ను కొందరు గుర్తుతెలియని వ్యక్తులు యూట్యూబ్‌లో అక్రమంగా అప్‌లోడ్ చేశారు. దీంతో మొబైల్ ద్వారా రికార్డ్ చేసిన దాదాపు 4 గంటల నిడివి గల ఈ వీడియోను అప్పటికే వేలాది మంది నెటిజన్లు వీక్షించారు. అయితే ఈ పైరసీ అప్‌లోడ్‌ను గమనించిన అభిమానులు వెంటనే సోషల్ మీడియా వేదికగా దర్శకుడు ఆదిత్య ధర్‌ను ట్యాగ్ చేస్తూ అలర్ట్ చేశారు. ఇక అభిమానుల నుంచి వచ్చిన సమాచారంతో చిత్రబృందం తక్షణమే రంగంలోకి దిగి, యూట్యూబ్ యాజమాన్యానికి ఫిర్యాదు చేయగా.. ఆ పైరేటెడ్ లింక్‌ను విజయవంతంగా డిలీట్ చేసింది యూట్యూబ్. మరోవైపు ఈ పైరసీ అడ్డంకులు వలన సినిమా బాక్సాఫీస్ వద్ద మాత్రం జోరు తగ్గలేదు. కేవలం రెండు వారాల్లోనే ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా రూ. 1400 కోట్ల మైలురాయికి చేరువలో ఉంది. ఇప్పటికే నార్త్ అమెరికాలో అత్యధిక వసూళ్లు సాధించిన భారతీయ చిత్రంగా నిలిచి 'బాహుబలి 2' రికార్డులను సైతం అధిగమించింది.

# ఓటీటీలోకి రాధిక తాయ్ కిళవి మూవీ


**టాకీస్:** సీనియర్ నటి రాధికా శరత్‌కుమార్ ప్రధాన పాత్రలో నటించి, సంచలన విజయం సాధించిన తమిళ చిత్రం 'తాయ్ కిళవి'. ఈ చిత్రం తాజాగా డిజిటల్ ప్రియులను అలరించేందుకు సిద్ధమైంది. కేవలం రూ.9 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ చిన్న సినిమా బాక్సాఫీస్ వద్ద ఏకంగా రూ.75



కోట్లకు పైగా వసూళ్లను రాబట్టి బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. ఇప్పుడు ఈ సినిమా ఓటీటీ స్ట్రీమింగ్ డేట్ ఖరారైంది. ఏప్రిల్ 10 నుంచి ఈ చిత్రం 'జియో హాట్‌స్టార్' తో పాటు సింప్లీ సౌత్ అనే ఓటీటీలో ఒకేసారి స్ట్రీమింగ్ కాబోతున్నాయి. తమిళంతో పాటు తెలుగులోనూ ఈ చిత్రం డిజిటల్ ప్రేక్షకులకు అందుబాటులోకి రాబోతుంది. శివకుమార్ మురుగేశన్ దర్శకత్వం వహించిన ఈ కామెడీ డ్రామాను ప్రముఖ తమిళ హీరో శివకార్తికేయన్ తన సొంత నిర్మాణ సంస్థ 'శివకార్తికేయన్ ప్రొడక్షన్స్' పతాకంపై నిర్మించారు. 63 ఏళ్ల వయసులో రాధిక దాదాపు 5 గంటల పాటు ప్రోస్థటిక్ మేకప్ వేసుకుని మరీ పవునుత్తాయి అనే వృద్ధురాలి పాత్రలో అద్భుతమైన నటనను కనబరిచారు. ఈ సినిమా కథవిషయానికి వస్తే.. పల్లెటూరి నేపథ్యంలో సాగే ఈ కథలో పవునుత్తాయి (రాధికా శరత్‌కుమార్) ఒక కఠినమైన వడ్డీ వ్యాపారి. అయితే ఊహించని విధంగా ఆమె పక్షవాతానికి గురై మంచాన పడుతుంది. ఆమె వద్ద 160 తులాల బంగారం ఉందనే వార్త తెలుసుకున్న ఆమె ముగ్గురు కొడుకులు వేర్వేరు ప్రాంతాల నుంచి హుటాహుటిన ఊరికి చేరుకుంటారు.

# విమర్శలను పట్టించుకోవడం మానేశా

## నిర్మాత కొణిదెల నిహారిక



**టాకీస్:** తాను ఏం చేసినా కొందరు విమర్శిస్తూనే ఉన్నారని, అందుకే అలాంటివారిని పట్టించుకోవడం మానేసినట్లు నిర్మాత నిహారిక చెప్పారు. ఆమె సొంత బ్యానర్‌పై వస్తోన్న చిత్రం 'రాకాస' సంగీత్ శోభన్, నయన్ సారిక ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సినిమాకు మానస శర్మ దర్శకురాలు. ఈ మూవీ ఏప్రిల్ 3న విడుదల కానుంది. ఈ సందర్భంగా టీమ్ ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించింది. అందులో నిహారిక మాట్లాడుతూ.. నిర్మాతగా కెరీర్ ప్రారంభించగానే ఎన్నో విమర్శలు ఎదురయ్యాయని అన్నారు. కమిటీ కుర్రోళ్లుతో 11 మంది కొత్త వాళ్లను పరిచయం చేశాను. అప్పుడు చాలామంది కామెంట్స్ చేశారు. ఎందుకు చేస్తున్నావు ఇదంతా.. తెలిసిన వాళ్లతో సినిమాలు చేయచ్చు కదా అన్నారు. ఇప్పుడు 'రాకాస' చేస్తుంటే 'కమిటీ కుర్రోళ్లు' లాంటి కథలు చేయచ్చు కదా.. ఇలాంటి వీఎఫ్ఎక్స్‌లు ఎందుకు అన్నారు. చిన్నచిన్న వాళ్లతో సినిమాలు చేయచ్చు కదా అని మరికొందరు అన్నారు. నేనేం చేసినా మాటలు అనేవాళ్లు అంటూనే ఉన్నారు. అందుకే నేను చేయాలనుకున్నది చేస్తూనే ఉంటాను. నిర్మాతగా ప్రతి సినిమా నుంచి నేర్చుకుంటూనే ఉన్నాను. కొణిదెల కుటుంబం నాకు ఎంత ముఖ్యమో నా బ్యానర్ పింక్ ఎలిఫెంట్ ఫ్యామిలీ కూడా అంతే ముఖ్యం అని నిహారిక అన్నారు.




# వరుస సినిమాలో ప్రభాస్ బిజీ

**టాకీస్:** ప్రస్తుతం స్టార్ హీరోలు ఏడాదికి ఒక సినిమాని రిలీజ్ చేయడానికే భారీగా శ్రమిస్తున్న సమయంలో, పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ మాత్రం తన పని తీరుతో ఏకకాలంలో మూడు భారీ ప్రాజెక్టులను నిర్వహిస్తూ చిత్రపరిశ్రమలో చర్చనీయాంశంగా మారారు. ప్రస్తుతం ప్రభాస్ 'స్పిరిట్', 'ఫౌజీ', 'కల్కి 2' వంటి మూడు భారీ బ్జడెట్ చిత్రాల్లో నటిస్తున్నారు. ఈ మూడు సినిమాలు భిన్నమైన కథాంశాలు, వేర్వేరు పాత్రలతో తెరకెక్కుతున్నాయి. అలాంటి పరిస్థితుల్లో ఒకేసారి షూటింగ్‌లలో పాల్గొనడం పెద్ద సవాలే. రెండు మూడు నెలలుగా 'ఫౌజీ', 'స్పిరిట్' షూటింగ్‌లలో నిరంతరం పాల్గొంటున్న ప్రభాస్, ఇప్పుడు 'కల్కి 2' షూటింగ్‌కు కూడా రెడీ అవుతున్నారు. ఇప్పటివరకు ఆయన లేకుండా తీసిన సన్నివేశాలను పూర్తి చేసిన దర్శకుడు నాగ్ అశ్విన్, ఇక నుంచి ప్రభాస్‌తో కూడిన షూటింగ్‌ను ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నారు. మూడు సినిమాలు ఒకేసారి చేయడం వల్ల ప్రభాస్ షెడ్యూల్ మరింత బిజీగా మారనుంది. రాత్రింబవళ్లు షూటింగ్‌లతో గడపాల్సి వస్తోంది. ప్రతి సినిమాలో వేర్వేరు లుక్స్, బాడీ లాంగ్వేజ్ అవసరం కావడంతో పాత్రల మధ్య తేడాను కచ్చితంగా చూపించాల్సిన బాధ్యత కూడా ఉంది. ప్రభాస్ పనితీరు ఆయన ప్రొఫెషనల్ కమిట్‌మెంట్‌ను స్పష్టంగా చూపిస్తోంది. గతంలో కూడా 'సలార్', 'కల్కి 2898', 'ఆదిపురుష్' వంటి సినిమాలను ఒకేసారి బ్యాలెన్స్ చేసిన అనుభవం ఆయనకు ఉంది. అయితే ఇప్పుడు పరిస్థితులు మరింత కఠినంగా ఉండటంతో ఆయనపై ఒత్తిడి కూడా పెరిగింది. ప్రస్తుతం పాన్ ఇండియా స్థాయిలో ఉన్న చాలా మంది స్టార్ హీరోలు ఒకేసారి ఒక్క ప్రాజెక్ట్‌పైనే దృష్టి సారిస్తుంటే, ప్రభాస్ మాత్రం తన పని వేగంతో అందరికీ స్ఫూర్తిగా నిలుస్తున్నారు.

Printed published and own by him Dr. kongarapu Ganapathi, Phone number: 9494451230, D.No 1/164 Balanki street, paalakonda-532440.
Officeaddress D-NO: 8-33-13, Near Kalabarathi opp com office, pithapuram colony, Maddilapalem visakhapatnam-530003. RNI:APTEL 2013/54721.
Editor in Chief: Danuri Srinivas - 9441500341